వారపత్రిక
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

16-9-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 229 పేజీలు: 10+4 వెల: 6.50

చేతబడి అనుమానంతో ఐదుగురి దారుణ హత్య 2
6 వందేభారత్ రైళ్లను ప్రారంభించిన ప్రధాని 5

# 3,4 నెలల్లో బిసి కులగణన



## రాహుల్ ప్రధాని అయితేనే ఫైనల్స్‌లో గెలిచినట్లు..

### స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలను గెలిపిస్తా..

### మహేష్ గౌడ్ సౌమ్యుడే.. ఆయన వెనుక నేనున్నా

### రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానన్న హరీష్ ఎక్కడున్నాడు?: ముఖ్యమంత్రి రేవంత్

ఆదివారం హైదరాబాద్‌లో పిసిసి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మహేష్ కుమార్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న సిఎం రేవంత్, డి.సిఎం భట్టి. చిత్రంలో మంత్రులు పొంగులేటి, ఉత్తమ్, దామోదర తదితరులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్15:** ఇప్పటివరకు జరిగిన ఎన్నికలు,విజయాలు సెమీఫైనల్స్ మాత్రమే అని, రాహుల్‌గాంధీని ప్రధానిని చేసినప్పుడే మనం ఫైనల్స్‌లో గెలిచినట్లు, 2029 ఫైనల్స్‌లో మనం ఘన విజయం సాధించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు. తెలంగాణకాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలుస్వీకరించిన మహేశ్‌కుమార్‌గౌడ్‌కు సిఎం రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా గాంధీభవన్‌లో నిర్వహించినసభలో ఆయన మాట్లాడారు. ఢిల్లీలో ఎర్రకోటపై మువ్వన్నెల జెండా ఎగరేసి రాహుల్‌ను ప్రధాని చేసినప్పుడే ఫైనల్స్ గెలిచినట్లు తెలిపారు. వచ్చేపార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో 15 పార్లమెంట్ స్థానాలు గెలిస్తేనే మనం ఫైనల్స్ గెలిచినట్లు అని, ఇప్పటి వరకు ఎవరూ >>2

# విద్యుత్ సంస్థలకు అప్పుల షాక్



## రూ.45 వేల కోట్లకు చేరిన రుణాలు

### కష్ట కాలంలో తెలంగాణ డిస్కంలు

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ సంస్థలకు అప్పులు షాక్ ఇస్తున్నాయి. ప్రభుత్వాలు విద్యుత్ సంస్థలను తమకు అనుకూలంగా వినియోగించుకోవడంతో వాటికి మరింత భారం పెరిగి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయి. ఫలితంగా ఏటా అప్పలతో పాటు, నష్టాలు కూడా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థల అప్పులు ఈ ఏడాది మార్చి నెలాఖరుతో ముగిసిన 2023-24 ఆర్థిక సంవత్సరానికి 45 వేల కోట్ల రూపాయలకు చేరాయి. దక్షిణ తెలంగాణ, ఉత్తర తెలంగాణ విద్యుత్ సంస్థలకు దీర్ఘకాలిక రుణాలు (ఎల్‌టి) 23,900 కోట్ల రూపాయలు కాగా, స్వ్పకాలిక రుణాలు (ఎస్‌టి) 21,350 కోట్ల రూపాయలుగా ఉన్నాయి. ఇదే సమయంలో నష్టాలు ఒక్క ఏడాదిలోనే 6,300 కోట్ల రూపాయలు పెరిగి మార్చి నెలాఖరు నాటికి 57,500 కోట్ల రూపాయలకు పెరిగాయి. ఈ స్వల్పకాలిక రుణాలకు గాను నెలకు వడ్డీ కింద రూ.1,000 కోట్ల అదనపు భారం పడుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా నెల నెలా కరెంటు బిల్లులుపై రూ.2,800 కోట్ల ఆదాయం వస్తోంది. ఇది కాకుండా ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా వివిధ వర్గాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాయి. ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ నెలా సుమారు రూ.1,000 కోట్లను మాత్రమే డిస్కంలకు విడుదల చేస్తోంది. ఇవన్నీ కలిపితే మొత్తం నెల వారీ ఆదాయం రూ.3,800 కోట్లగా ఉంది. వ్యయానికి సంబంధించి విద్యుత్ కొనుగోలు చేస్తున్నందుకు డిస్కంలు ప్రతీ నెలా దాదాపు రూ.3,305 కోట్లు చెల్లిస్తున్నాయి.

# గాంధీ భవన్‌లో 'పవర్ సెంటర్లు' లేవు

### పిసిసి అధ్యక్షుడినైనా పార్టీ కార్యకర్తగా ఉంటా

### హైడ్రా చరిత్రాత్మకం: మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 15,ప్రభాతవార్త:** గాంధీభవన్ దేవాలయం వంటిది ఇక్కడ పవర్ సెంటర్‌లు లేవు ఒకటే పవర్ సెంటర్ అదీ రాహుల్‌గాంధీ మాత్రమే టిపిసిసి అధ్యక్షుడినైనా నేను కార్యకర్తగానే ఉంటాను అని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు. ఆదివారం టిపిసిసి అధ్యక్షుడిగా పదవి బాధ్యతలుస్వీకరించిన అనంతరం ఇందిరభవన్‌ఆవరణలో ఏర్పాటు >>2

# తీరని 'ధరణి' కష్టాలు



## ఇంకా రూపుదిద్దుకోని కొత్త చట్టం

### పెండింగ్‌లో వేల దరఖాస్తులు

### క్రోడీకరణ తరువాతే అందుబాటులోకి?

**హైదరాబాద్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** ధరణి కష్టాలు రైతులను ఇప్పట్లో వదిలేలా కనిపించడం లేదు. భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం తీసుకురానున్న కొత్త ఆర్‌వోఆర్ 2024 చట్టం ఇంకా ప్రాథమిక దశలోనే ఉంది. ఈ చట్టం అమలులోకి రావడానికి ఇంకా ఎంత సమయం పడుతుందో స్పష్టత లేకపోవడంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు. ఎన్నో అవకతవకలు... అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన ధరణితో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ఎన్నెన్నో. తమ కుమార్తె వివాహానికి భూమి విక్రయిద్దామంటే రెవెన్యూ రికార్డులలో యాజమాన్య హక్కులు లేని రైతులు కొందరైతే, తరతరాలుగా భూమిపై యాజమాన్య హక్కులు కలిగి ఉన్నప్పటికీ సదరు భూమి వివరాలు గల్లంతై ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్న రైతులు మరికొందరు.
ఇలా చెప్పుకుంటే పోతే ధరణి పోర్టల్‌ను గత ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చినప్పటి నుంచి దాని బారిన పడని రైతులు తెలంగాణలో లేరంటే అతిశయోక్తి కాదు. ఇలాంటి అన్ని రకాల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా కొత్త చట్టాన్ని తీసుకు రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. అయితే, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై దొమ్మిది నెలలు దాటినప్పటికీ ఎక్కడ వేసిన గొంగళి అన్న చందంగా ఉండటంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు. ధరణిలో పేరుకుపోయిన వేలాది సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా కమిటీని నియమించింది. ఇందులో సీనియర్ సిసిఎల్‌ఏ నవీన్ మిత్తల్, కాంగ్రెస్ నేత కోదండరెడ్డి, భూ సమస్యలు పరిష్కారంపై విశేష అనుభవం ఉన్న సునీల్ కుమార్‌తో ఇంచార్జి కమిషనర్ నవీన్ మిత్తల్‌తో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. అయితే, ఈ కమిటీ క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేసి ధరణితో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి శాశ్వత పరిష్కారాలపై ప్రభుత్వానికి తాత్కాలిక నివేదికను అందజేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కొత్త రెవెన్యూ చట్టం 2024 ముసాయిదాను గత అసెంబ్లీ సమావేశాలలో ప్రవేశపెట్టింది. ఈ ముసాయిదాను హైదరాబాద్‌లోని భూ పరిపాలన ప్రధాన కార్యాలయంలో పబ్లిక్ డొమైన్‌లో ఉంచగా భూ దస్త్రాలు, యాజమాన్య హక్కులు (ఆర్వోఆర్ 2024) చట్టానికి సంబంధించి క్షేత్రస్థాయిలో ఎక్కువగా ఫిర్యాదులు అందాయి. ప్రధానంగా త`హసీల్దార్ స్థాయిలోనే అధికారాలు ఉండాలని ఎక్కువ మంది నుంచి విజ్ఞాపనలు వచ్చాయి.. ముసాయిదాకు సంబంధించి పబ్లిక్ డొమైన్‌లో వచ్చిన అభ్యర్థనలన్నింటినీ పరిశీలించి కొత్త చట్టంలో చేర్చాల్సిన వాటి జాబితాను రూపొందించాలని ధరణి కమిటి సభ్యులంతా ఏకాభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. కాగా, ఆర్వోఆర్ 2024 ముసాయిదాపై ప్రజల నుంచి పెద్ద ఎత్తున సూచనలు అందాయి. ప్రధానంగా తహసీల్దార్ స్థాయిలోనూ భూ సమస్యలను పరిష్కరించే వెసులుబాటు కల్పించాలన్న విజ్ఞప్తులు ఎక్కువగా రాగా, ప్రతీ సమస్యకు జిల్లా కేంద్రం, రాజధాని హైదరాబాద్ వరకు వెళ్లాల్సి రావడం వ్యయ ప్రయాసగా మారుతోందంటూ పలు జిల్లాల నుంచి అభ్యర్థలను వచ్చినట్లు సమాచారం. ధరణి రాకముందు మండల స్థాయిలోనే ఏ సమస్యకైనా మండల స్థాయిలోనే పరిష్కారం లభించేది. అదే విధంగా ఇప్పుడూ వీలు కల్పించాలనీ, గతంలో రద్దయిన తహసీల్దార్, ఆర్డీవో, జిల్లా కలెక్టర్, సిసిఎల్‌ఏ స్థాయిలో రెవెన్యూ కోర్టులను పునరుద్ధరించాలని వివిధ దశల్లో ల్యాండ్ ట్రైబ్యునళ్లను ఏర్పాటు చేయాలని పలువురు కోరారు.
ఏదైనా సమస్యపై దరఖాస్తు చేస్తే నిర్ణీత సమయంలో అది పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలనీ, దీనికి సిటిజన్ చార్టర్‌ను రూపొందించాలని కోరారు. రద్దయిన వీఆర్వో, వీఆర్ఏలతో ఇతర శాఖల్లో చేరి నష్టపోయిన కొందరు తమను తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నూతన చట్టంలో లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలు తీసుకునేలా గుర్తింపు ఇవ్వాలని పలువురు పబ్లిక్ డొమైన్ ద్వారా కోరినట్లు తెలిసింది.
కాగా ప్రభుత్వం అసెంబ్లీలో వెల్లడించిన వివరాల ప్రకారం గత మార్చి నాటికి 2, 26, 740 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, 1, 22, 774 కొత్త దరఖాస్తులు వచ్చాయన్నారు. మొత్తంగా ఉన్న 3,49,514 దరఖాస్తుల్లో నేటి వరకు 1,79,143 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందన్నారు. తాజాగా ఈ ప్రతిపాదిత చట్టానికి సంబంధించిన ముసాయిదాపై అభిప్రాయ సేకరణ సైతం పూర్తయిన నేపథ్యంలో ప్రభుత్వం ఇకనైనా త్వరగా కొత్త ఆర్‌వోఆర్ చట్టాన్ని అమలులోకి తీసుకొచ్చి తాము ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

# నేను దాక్కోలేదు..



### రుణమాఫీపై చర్చకు సిద్ధమా?

### నీ సొంతూరులో పూర్తిగా జరిగిందా?

### మాజీ మంత్రి హరీష్ వ్యాఖ్యలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్ 15:** 'నా ఎత్తు గురించి మాట్లాడటం పక్కన బెట్టి..ప్రజల సమస్యలు పరిష్కరించడంపై సిఎం రేవంత్‌రెడ్డి దృష్టి పెట్టాలి, ఎంత గగ్గోలు పెట్టినా రేవంత్‌రెడ్డి నా అంత ఎత్తుకు ఎదగలేరు. అసలు నా ఎత్తు గురించి రేవంత్‌కు ఎందుకు అంత బాధ' అని బిఆర్ఎస్ కీలక నేత,మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. ఆదివారం సాయంత్రం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. సిఎం సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లిలో ముందు రుణమాఫీ పూర్తిగా అయ్యిందో లేదో కనుక్కోవాలని హితవు పలికారు. దీనిపై చర్చించేందుకు తాను సిద్ధమని రేవంత్‌రెడ్డి కూడా సిద్ధమా? అని హరీశ్‌రావు సవాల్ చేశారు. అన్ని పంటలకు బోనస్ చెప్పి, అంతా బోగస్ చేశారని, అన్ని విధాలుగా రైతులను మోసం చేశారని విమర్శించారు. తమను ఇష్టానుసారంగా తిడుతున్నారని... రేవంత్‌ను సన్నాసి అని తాను అనలేనా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సిఎం అబద్దాల వరద పారిస్తున్నారని విమర్శించారు. చెప్పిన విషయాన్నే పదే పదే >>2



# 2 రెండ్రోజుల్లో రాజీనామా

### ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ సంచలన ప్రకటన

# రేపు యథావిధిగా నిమజ్జనోత్సవం



### ఈ వేడుకలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు

### ట్యాంక్‌బండ్ వద్ద భారీ ఏర్పాట్లు: ఉత్సవ సమితి

### అన్నివర్గాల ప్రజలు సహకరించాలి: సిపి ఆనంద్

**హైదరాబాద్ (గోషామహల్), సెప్టెంబర్15 ప్రభాతవార్త:** ప్రతియేటా మాదిరిగానే ఈ యేడు కూడా సామూహిక గణేష్ నిమజ్జనం అనంత చతుర్ధశి రోజునే నిమజ్జనం చేయాలని నిర్ణయించినట్లు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నిర్వహించారు. ఈ మేరకు ఆదివారంరాత్రి ఎగ్జిబిషన్ సొసైటి ఆవరణలో ఏర్పాటు చేసిన నగర పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్‌తోరాచకొండ కమీషన్ సుధీర్‌బాబు, సైబర్‌బాద్ జాయింట్ కమీషనర్ జోయల్‌డేవిడ్,జిహెచ్ఎంసి జోనల్ >>2

# ఎపిలో ముగ్గురు ఐపిఎస్‌ల సస్పెన్షన్ 3



### నటి జత్వానీ కేసు: మరికొందరిపై వేటు పడే అవకాశం

### అధిక వర్షాలు, ఎండలతో..

# తెగుళ్ల ఉధృతి



### పంటలపై పురుగుల దాడి, దెబ్బతింటున్న వరి, పత్తి

### దిగుబడిపై తీవ్ర ప్రభావం, ఆందోళనలో రైతాంగం

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణలోని ప్రస్తుత వానాకాలం సాగు సీజనులో వివిధ పంటలకు తెగుళ్ల సోకి రైతులను నిండా ముంచుతున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలతో పాటు, మళ్లీ గత కొన్ని రోజులుగా ఉష్ణోగ్రతలు పెరిగి ఎండలు కాయడంతో దాని ప్రభావం పంటలపై తీవ్రంగా చూపుతోంది. వాతావరణంలో చోటు చేసుకున్న ఈ మార్పుల కారణంగా వివిధ పంటలపై పురుగులు దాడి చేస్తున్నాయి. పంట పొలాలు తెగుళ్ల బారిని పడడంతో ఎన్ని మందులు వాటినా ఫలితం కనిపించక భారీగా పంట దెబ్బతింది. దీంతో లక్షలాది రూపాయలు ఖర్చు చేసినా ప్రయోజనం లేకపోగా రైతులు మరింత అప్పుల పాలు కావాల్సి వచ్చింది. ప్రధానంగా వరి, పత్తి, మిర్చి, వేరుశెనగ, కంది, శెనగ, మొక్కజొన్న, మినుము, పెసర తదితర పంటలతోపాటు, కూరగాయల తోటలపై పురుగుల దాడి ఉధృతంగా ఉందని రైతాంగం ఆందోళన చెందుతోంది. పర్యవసానంగా పూత, కాత దెబ్బతిని దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలోని ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, వరంగల్, ఖమ్మం, సిరిసిల్లా, నల్లగొండ, జగిత్యాల, మహబూబాబాద్ తదితర జిల్లాల్లో వరి చేలపై తెల్లని మచ్చలు ఏర్పడుతున్నాయి. చివరికి ఇవి పసుపు రంగులోకి మారి ఎండిపోతున్నాయి. తెగులు అధికంగా ఉన్న మరికొన్ని చోట్ల ఆకు మొత్తం బూడిద రంగులోకి మారి ఎండిపోతున్నట్లు రైతులు వాపోతున్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని దాదాపు అధిక జిల్లాలోలన పత్తి పంటపై ఎర్ర బొమ్మిడి తెగులు దాడి చేస్తున్నాయి. ఇందువల్ల పూత, కాయలు రాలిపోతున్నాయని రైతాంగం కన్నీటి పర్యాంతవుతోంది. రాష్ట్రంలోని గద్వాల జిల్లాలో శెనగ తోటలపై ఎండు తెగులు, పచ్చపురుగు వ్యాపించాయి. అలాగే వనపర్తి, గద్వాల తదితర జిల్లాల్లో వేరుశెనగ పంటకు ఆకుమచ్చ తెగులు, ఇతర ప్రాంతాల్లో పొగాకు లద్దె పురుగు ఎక్కువగా ఉన్నాయి. వరంగల్, నిర్మల్, ఖమ్మం, కరీంనగర్, హన్మకొండ వంటి జిల్లాల్లో మొక్కజొన్న పైరు కత్తెర పురుగుకు గురైంది. ఇది కంకులు, ఆకులను పూర్తిగా తినివేస్తుండడంతో రైతులకు మింగుడు పడడం లేదు. మంచిర్యాల, ఖమ్మం, వికారాబాద్, ఆదిలాబాద్ వంటి జిల్లాల్లో కంది పంటపై శనపగపచ్చ పురుగు, మరుకా మచ్చల పురుగు, కాయ ఈగ వంటి తెగుళ్ల వ్యాపించాయి. వీటి వల్ల మొక్కలో మొగ్గ, పూత, పిందెల మీద గుడ్లు పెడుతుండగా, వీటి నుండి వచ్చిన లార్వా వాటిని తినడంతో పంట మొత్తం నష్టం అవుతున్నట్లున రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోని ఖమ్మం, కొత్తగూడెం తదితర జిల్లాల్లో మిరప సాగు చేసిన రైతుల పరిస్థితి దయనీయంగా తయారైంది. రాష్ట్రంలోని ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, గద్వాల, భూపాలపల్లి, కొత్తగూడెం, తదిర జిల్లాల్లో మిర్చి పంటను సాగు చేశారు. అయితే పలు ప్రాంతాల్లోన ఎండు తెగులు కూడా సోకింది. ఫలితంగా వేరు కుళ్లడం, కొమ్మలు ఎండిపోవడంతో మిర్చి తోటలు దెబ్బతిన్నాయి. అంతలోనే గతంలో ఎన్నడూ లేని విధంగా తామర పురుగు పంటపై దాడి చేసింది. అదేవిధంగా కూరగాయల తోటలకు తెగుళ్ల బెడద అధికంగా ఉంది. చిక్కుడు కాయల్లో పురుగులు చేరి గింజలను తినేస్తున్నాయి. వంగ, టమోటాలపై తెగుళ్ల వ్యాపించి మచ్చలు పడుతున్నాయని అంటున్నారు. వంగ తోటల్లో కొమ్మ, కాయతొలుచు పురుగుల ఉధృతి ఎక్కువగా ఉంది. ఇక బత్తాయి తోటలపై నల్లిపురుగు సోకి పూతర కాత రాలుతున్నాయని దీంతో ఈ సారి దిగుబడి తగ్గి నష్టాలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు.

నేడు రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించనున్న ముఖ్యమంత్రి రేవంత్ 2

# ఘోర ప్రమాదం

### బైక్‌ను ఢీ కొన్న బస్సు

### ఇద్దరు మృతి, బాలుడికి తీవ్ర గాయాలు

**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లాలోని రూరల్ గ్రామం పొలాస స్టేజి వద్ద ప్రైవేట్ టూరిస్ట్ ద్విచక్ర వాహన ఢీకొన్న సంఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందగా బాలుడు తీవ్రగాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన బైండ్ల లచ్చన్న(52) గణేష్ నిమజ్జనం శోభయాత్ర కోసం తన మనవడు మల్లికార్జున్(13),మనవరాలు శ్రీనిధి(10)ని నిమర్జనం కోసం ధర్మపురిలోని తన కూతురు ఇంటికి వెళ్లి ద్విచక్ర వాహనంపై అల్లీపూర్ తిరుగు ప్రయాణంలో జగిత్యాల రూరల్ గ్రామీణ మండలం అయినా,పొలాస స్టేజ్‌కు రాగానే జగిత్యాల వైపు నుండి ధర్మపురికి వస్తున్నా ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన బస్సు ఎదురుగా వస్తున్నా ఆర్టీసి బస్సును ఓవర్ టేక్ చేసే క్రమంలో ఎదురుగా వస్తున్నా లచ్చన్న వాహనంతో పాటు మరో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో బైండ్ల లచ్చన,శ్రీనిధి,అక్కడికక్కడే మృతి చెందగా మల్లికార్జున్ తీవ్రంగా గాయపడగా అంబులెన్స్ సరైన టైమ్‌కు రాకపోగా స్థానికులు ద్విచక్ర వాహనంపై జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లే క్రమంలో కొంత దూరం వెళ్లాక అంబులెన్స్ ఎదురవ్వగ అందులో ఎక్కించుకోని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మరో వాహనంపై ఉన్న పొలాస గ్రామానికి చెందిన నర్సయ్య రాజన్నలకు కూడా గాయాలవ్వగా హుటాహుటిన చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు.ప్రమాద తీవ్రతకు మృతదేహాలను గుర్తుపట్టలేనంతగా నుజ్జు నుజ్జు అయ్యాయి.ఘటన స్థలానికి చేరుకున్న సిఐ కృష్ణారెడ్డి ఎస్సై సధాకర్ చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.మృతి దేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మృతి చెందగా బాలుడు పరిస్థితి అత్యంత విషమంగా ఉండడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.




ఆదివారం న్యూఢిల్లీలో పార్టీ సమావేశంలో మాట్లాడుతున్న సిఎం కేజ్రీవాల్. చిత్రంలో పంజాబ్ సిఎం భగవంత్‌మాన్, సిసోడియా తదితరులు

# రెండ్రోజుల్లో రాజీనామా

## ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ సంచలన ప్రకటన

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** ఢిల్లీ రాజకీయాల్లో సంచలన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఆప్ అధినేత ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌మరో రెండురోజుల్లో సీఎం పదవికి రాజీనామాచేస్తానని ప్రకటించారు. ఎన్నికలు జరిగేంతవరకూ వేరొకరు సీఎంగా బాధ్యతలుచేపడతారని ప్రజాకోర్టులో గెలిచిన తర్వాతే మళ్లీ సీఎం పీఠంపైకి వస్తానని ఆయన ప్రతిజ్ఞచేసారు. కేజ్రీవాల్ ఈనిర్ణయం తీసుకోవడం వెనక కారణమేంటి. ఢిల్లీరాజకీయాలపై దీని ప్రభావం ఉంటుందా కేజ్రీవాల్ ఏవ్యూహంతో ఈ నిర్ణయాన్ని ప్రకటించరనేది ఆప్‌కేడర్‌కే అంతుబట్టడంలేదు. ఆప్ కార్యాలయంలో ఆదివారం పార్టీ నాయకులు కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. దేవుడిచ్చిన ధైర్యం తోనే శత్రువులతో పోరాడతామన్నారు. ఆప్ నాయకులు సత్యేందర్‌జైన్ అమానతుల్లాఖాన్‌లు ఇంకా జైలులోనే ఉన్నారని త్వరలోనే వారు బయటకు వస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆప్‌లో చీలికలు తెచ్చి ఢిల్లీలో అధికారంలోకి రావాలని బిజెపి కుట్రలుచేసిందని, మా పార్టీని ముక్కలుచేయాలని నన్ను జైలుకు పంపించారని, ఎన్నివిధాలుగా వేసినా పార్టీని విచ్ఛిన్నం చేయలేకపోయిందని అన్నారు. నన్ను జైలులో పెట్టి ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా రాజ్యాంగాన్ని రక్షించాలనే ఇనాళ్లు రాజీనామా చేయలేదని జైలునుంచి ప్రభుత్వాన్ని ఎందుకు నడపకూడదని సుప్రీంకోర్టేప్రశ్నించిందన్నారు. ప్రభుత్వాన్ని నడపవచ్చని వెల్లడించిందన్నారు. ప్రభుత్వాన్ని నడపవచ్చని తెలిపిందని కేజ్రీవాల్ గుర్తుచేసారు. ఫిబ్రవరిలో జరిగే ఢిల్లీ ఎన్నికలను నవంబరులో మహారాష్ట్ర తోపాటే నిర్వహించాలని కేజ్రీవాల్ డిమాండ్‌చేసారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అడుగుతున్నారు. తాను నిజాయితీని నమ్మితే ప్రజలు ఓటువేయాలనికోరారు. వారే అంతిమ న్యాయనిర్ణేతలని అన్నారు. బిజెపియేతర సీఎంలను గద్దెదించేదుకు కొత్త గేమ్స్ ఆడుతున్నారని, కర్ణాటకలో సిద్దరామయ్య, కేరళలో పినరయి విజయన్, బెంగాల్‌లో మమతా బెనర్జీలపై కేసులునమోదుచేసారని, ఈ సీఎంలందరికీ నేను ఒక్కటే చెపుతున్నా, రాజీనామాచేయవద్దని కేసులతోపోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

**ముందస్తు వ్యూహంలో భాగమే...**

పార్టీని ఢిల్లీ ప్రభుత్వాన్ని చీల్చాలనే ఉద్దేశంతోనే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఆప్ నేతలను వివిధకేసుల్లో ఇరికించి అక్రమంగా జైలులో పెట్టిందన్న వాదనను ఆపార్టీ బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని తద్వారా ఓటుబ్యాంకు పెంచుకోవడంతోపాటుమళ్లీ అధికారంలోకి రావచ్చని అంచనా వేస్తోంది దీనివల్ల బిజెపి వ్యతిరేకఓట్లు కూడా తమకు రాబట్టుకోవచ్చని ఆప్ వ్యూహంగా ఉంది. ఫిబ్రవరిలో ఎన్నికలు వస్తే జైల్లో పెడుతున్న వ్యవహారం పెద్ద ప్రభావంచూపించదని గ్రహించే కేజ్రీవాల్ రాజీనామాచేసి ముందస్తు ఎన్నికలను తెరపైకి తెస్తున్నట్లు వివిధ పార్టీల నాయకులే చెపుతున్నారు. ఇదే ఫలిస్తే ఆప్ మరోసారి అధికారంలోకి వచ్చే ఛాన్స్ ఉంది. కేజ్రీవాల్ నిర్ణయంపై ఆప్‌లో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. అలాగే డిప్యూటీసిఎం మనీష్ సిసోడియా కూడా ప్రజాకోర్టులో విజయం సాధించేంతవరకూ సెక్రటేరియట్ మెట్లు ఎక్కబోనని అన్నారు. తాత్కాలిక ప్రభుత్వ సారథులుగా కేజ్రీవాల్ సిసోడియాలు వైదొలగినట్లే. అలాగే మరొకరికి పదవి అప్పగించే క్రమంలో పార్టీలో అంతర్గత విభేదాలు ముప్పుకూడా ఉంది. ఏమాత్రం అంచనాలు తప్పినా మొదటికే మోసం జరుగుతుంది.

# రేపు యధావిధిగా నిమజ్జనోత్సవం

>> రఘుప్రసాద్, రవికిరణ్, వెంకన్నలతో పాటు వివిధ విభాగాల అధికారుల సమావేశంలో ఉత్సవ సమితి అధ్యక్షులు జి. రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజవర్దన్‌రెడ్డి, కార్యదర్శి రవినూతల శశిధర్, కరోడిమల్, మాజీకార్పొరేటర్ మెట్టు వైకుంఠం, శ్రీరామ్ వ్యాస్, గోవింద్‌రాఠి, మహేందర్‌లు కలిసి మాట్లాడుతూ 17 వ తేదిన ట్యాంక్‌బండ్‌లోనే వినాయక నిమజ్జనం కొనసాగుతుందన్నారు. ప్రభుత్వ అన్ని విభాగాల అధికారులు, ఉత్సవ సమితి సమన్వయంతో ముందుకు వెళ్తుతుందన్నారు. నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ ప్రశాంత వాతావ రణంలో నిమజ్జనం కొనసాగుతుందన్నారు. 25వేల మంది పోలీసు బందో బస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సామూహిక వినాయక నిమజ్జనోత్సవం పోలీసులకు మహాయజ్ఞం లాంటిదని అందుకు ప్రశాంతంగా నిర్వహించేందుకుగాను అన్ని వర్గాల వారు భాగస్వాములు కావాలన్నారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి రాజవర్దన్‌రెడ్డి మాట్లాడుతూ మండపాల నిర్వాహకులపై పోలీసుల వేధింపులు నిలిపివేయాలని రెండు రోజుల గడువులో రోడ్ల మరమ్మత్తులు, వీధిదీపాలు ఏర్పాటు చేయాలని ఆయా విభాగాల అధికారులను కోరారు. కార్యదర్శి రవినూతల శశిధర్ మాట్లాడుతూ ఈనెల 17వ తేది జరిగే సామూహిక వినాయక నిమజ్జనోత్సవం జరుగుతుందన్నారు. సెప్టెంబర్ 17వతేదిన తెలంగాణ విమోచన దినోత్సవం నిజాం బాసిన సంకెళ్లను తొలగించిన రోజు అన్నారు. సామూహిక నిమజ్జనానికి ముఖ్యఅతిథిగా మధ్యప్రదేశ్ ఉజ్జయినికి చెందిన దీపాంకర్ స్వామి విచ్చేయనున్నట్లు చెప్పారు. దేశ భక్తి, దైవభక్తితో ముందుకు వెళ్లాలన్నారు. ఈకార్యక్రమంలో సొసైటి ప్రతినిధులు వంశీతిలక్, సుఖేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించనున్న సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్15:** రాష్ట్ర సచివాలయం ముందు దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం ఆవిష్కరించనున్నారు. సాయంత్రం 4 గంటలకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. సచివాలయానికి ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడాన్ని బిఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తోన్న సంగతి తెలిసిందే.

ఆ స్థలంలో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణకు రాజీవ్‌గాంధీకి ఏం సంబంధం ఉందని విగ్రహం పెడుతున్నారని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చాక రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని తొలగించి, తెలంగాణ తల్లి విగ్రహం పెడతామన్నారు. సకల మర్యాదలతో రాజీవ్‌విగ్రహం అక్కడి నుంచి తరలిస్తామని తెలిపారు.

## నేను దాక్కోలేదు..

>> చెబుతూ ప్రజలను కన్‌ఫ్యూజ్ చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తానని అన్నారు. మాట తప్పిన సన్నాసులు ఈ ప్రభుత్వ పెద్దలు కాదా? అని హరీష్‌రావు ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఏం చేసినా, ఏం మాట్లాడినా తాను ఇంతకాలం ఓపిక పట్టామని, కానీ ఓపికకు కూడా ఓ హద్దు ఉంటుందని అన్నారు. రుణమాఫీపై సిఎం ఒక మాట మాట్లాడితే... మంత్రులు తలో మాట మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. అనేక మందికి ఇంకా రుణమాఫీ కావాల్సి ఉందని, కానీ సిఎం మాత్రం ఇప్పటికే రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేసినట్లు చెప్పుకుంటారని ఎద్దేవా చేశారు. సిఎం పదవిలో ఉన్నప్పుడు హుందాగా వ్యవహరించాలని హితవు పలికారు. తనను ఎక్కడ దాక్కునావ్ అని అడుగుతున్నారు... నేను నీ (సిఎం రేవంత్) గుండెల్లోనే నిద్ర పోతున్నాననిహరీశ్‌రావు కీలక వ్యాఖ్యలు చేశారు. అదృష్టం కొద్దీ గెలిచిన రేవంత్‌రెడ్డి ఐదేళ్లు మాత్రమే పదవిలో ఉంటారని, రాష్ట్రంలో రెండోసారి గెలిచే సీన్ కాంగ్రెస్‌కు లేదని పేర్కొన్నారు. ఐదేళ్లకు మంచి కాంగ్రెస్ పార్టీ ఏ రాష్ట్రంలోనూ అధికారంలో లేదని, చత్తీస్‌గఢ్, రాజస్థానలో ఐదేళ్లకే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దింపేశారని గుర్తు చేశారు.

# 3,4 నెలల్లో బిసి కులగణన

>> విశ్రమించొద్దన్నారు. రాష్ట్రంలో పదేళ్లు కాంగ్రెస్‌దే అధికారమన్నారు. 1994 నుంచి రాష్ట్రంలో ప్రతి పార్టీ రెండు సార్లు గెలిచిందని, కాంగ్రెస్ కూడా కచ్చితంగా వరుసగా రెండుసార్లు అధికారంలోకి వస్తుందన్నారు. నిన్న మొన్న కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు చేసే ప్రయత్నం చేస్తున్నారని బిఆర్ఎస్ తీరును తప్పుపట్టారు. 'కొంత మంది సన్నాసులు మన వాళ్ల ఇంటికి వస్తాం అన్నారు. కానీ మనవాళ్లే వారి ఇంటికి వెళ్లారు. ఇంటికి రమ్మన్నవాడు ఇప్పుడు మా మీద దాడి చేశారు అంటున్నారు. మా కార్యకర్తలు ఎవరికి జోలికి పోరు. ఎవరైనా మా మంచి తనాన్ని చేతకాని తనంగా తీసుకుంటే వీపు చింతపండే. మా ప్రెసిటెండ్ మహేశ్‌కుమార్ సౌమ్యుడు కావొచ్చు, కానీ నేను ఆయన వెనక నేనున్నా. మా కార్యకర్తలత జోలికి రావద్దు, కార్యకర్తల జోలికి వస్తే చూస్తూ ఊరుకోం తాట తీస్తాం' అని సిఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. రాబోయే మూడు, నాలుగు నెలల్లో బీసీ కులగణన చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జెపిటీసీ ఎన్నికల్లో కార్యకర్తలను గెలిపించాల్సిన బాధ్యత మా నాయకులపై ఉందన్నారు. మీ ఎన్నికలకు మా ఎన్నికల కంటే ఎక్కువ కష్టపడుతామన్నారు. పార్టీ అధిష్ఠానం ఎంతో నమ్మకంతో మహేశ్‌కుమార్‌కు కీలక బాధ్యతలు అప్పగించిందన్నారు. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని సోనియమ్మ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసి మాట నిలబెట్టుకున్నారన్నారు. 2021, జూన్27న నన్ను టిపిసిసి అధ్యక్షుడిగా నియించారని, జూలై 7, 2021న తాను బాధ్యతలు చేపట్టానని, పిసిసి అధ్యక్షుడిగా తాను 38 నెలల పాటు ప్రజల తరపున పోరాడినట్లు చెప్పారు. ఇంద్రవెల్లి నుంచి సమరశంఖం పూరించి తెలంగాణ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చామని గుర్తు చేశారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని వరంగల్ డిక్లరేషన్‌లో రాహుల్‌గాంధీ ప్రకటించారు. కాంగ్రెస్ మాట ఇస్తే... తప్ప జరిగి తీరుతుందని నిరూపించామన్నారు. అధికారంలోకి వచ్చిన 6 నెలల్లో రూ.2లక్షల రుణమాఫీ చేసి చూపించామని, రూ.18వేల కోట్లు 23లక్షల రైతుల ఖాతాల్లో వేసి వ్యవసాయం పండుగ అని నిరూపించామన్నారు. పంద్రాగస్టులోగా రూ.2లక్షల రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని హరీశ్‌రావు సవాల్ విసిరారని, రాజీనామా చేస్తానన్న చెప్పిన ఆ సన్మాసీ ఇప్పుడు ఎక్కడ దాక్కున్నాడు?, రుణమాఫీ చేసిన జాబితా పంపిస్తా చూసుకోనని అని సవాల్ విసిరారు.

సోనియమ్మ ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, ఇది కాంగ్రెస్ పార్టీ నిబద్ధత అని పేర్కొన్నారు. మార్పు కావాలంటే కాంగ్రెస్ రావాలనే నినాదంతో ఒకవైపు నేను, మరోవైపు భట్టి విక్రమార్క పల్లెపల్లెనా పాదయాత్ర చేశామన్నారు. ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మొదటి రెండు గ్యారంటీలను అమలు చేశామన్నారు. ఇప్పటి వరకు 85 కోట్ల మంది ఆడబిడ్డలు ఆర్టీసిలో ఉచితంగా ప్రయాణం చేశారన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీని 10లక్షలకు పెంచి పేదలకు వైద్యం అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తూ పేదల ఇండ్లలో వెలుగులు నింపుతున్నామన్నారు. రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందించి ఆడబిడ్డలను ఆదుకుంటున్నామని, రాబోయే పంట నుంచి సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పారు. కెసిఆర్, కెటిఆర్ ఉద్యోగాలు ఊడగొడితే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని పాదయాత్రలో చెప్పామని, వాళ్ల ఉద్యోగాలు ఊడగొట్టిన మూడు నెలల్లోనే 30వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. మరిన్ని ఉద్యోగాలు భర్తీ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. 2028లో ఒలింపిక్స్‌లో దేశం తరపున బంగారు పతకాలు సాధించే బాధ్యత తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా మార్చే దిశగా ప్రయత్నం చేస్తున్నామన్నారు. ముచ్చెర్లలో ఫోర్త్ సిటీ... ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తామన్నారు. ప్రభుత్వం, పార్టీ కార్యక్రమాలను జోడెద్దుల్లా ముందుకు తీసుకెళ్లాలన్నారు. అదర్శ రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలంటే పూర్తి సమయాన్ని కేటాయించే పార్టీ అధ్యక్షుడు ఉండాలని అధిష్ఠానాన్ని కోరామని, ఈనేపథ్యంలోనే మహేశ్‌కుమార్‌గౌడ్‌ను పిసిసి అధ్యక్షుడుగా నియామకం అయ్యారన్నారు.



ఆదివారం హైదరాబాద్‌లో పిసిసి అధ్యక్షుడిగా మహేష్‌గౌడ్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వేదికపై కాంగ్రెస్ జెండాను ప్రదర్శిస్తున్న సిఎం రేవంత్, డి. సిఎం భట్టి, ఇతర మంత్రులు

# గాంధీ భవన్‌లో 'పవర్ సెంటర్లు' లేవు

>> చేసిన బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నెలకొకసారి గాంధీభవన్‌కు రావాలని కోరారు. నాకు భేషజాలు లేవు గాంధీభవన్‌లో నేను రోజు ఆరుగంటలు ఉంటాను రెండు ఇరానీచాయ్‌లు తాగుతాను అని ఆయన తెలిపారు. అదే విధంగా బుధవారం ఒకరు శుక్రవారం ఒక మంత్రి గాంధీభవన్‌లో కార్యకర్తలకు అందుబాటులో ఉండేందుకు రావాలని మహేష్‌కుమార్ నిబంధపెట్టారు. ప్రజాస్వామిక విలువలు పాటించే నాయకుడిగానే నా నాయకత్వం ఉంటుందని మహేష్ కార్యకర్తలకు భరోసా నింపారు. కాంగ్రెస్‌లో ప్రజాస్వామిక స్వేచ్ఛ ఎక్కువ అని ఎంత గా సైద్ధాంతిక విభేధాలు ఉన్నప్పటికి కీలకసమయంలో నాయకులు కార్యకర్తలు ఒక్కటై లక్ష్యసాధనకు పూనుకొంటామని ఆయన అన్నారు. ఇద్దరు విభిన్నమైన వ్యక్తులతో కలిసి పనిచేశాను ఒకరు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మరొకరు రేవంత్‌రెడ్డి తోకలిసి పనిచేశాను. ఆ అనుభవంతోనే వర్కింగ్ ప్రసిడెంట్‌గా అసెంబ్లీ ఎన్నికల్లో సీనియర్ నాయకులను అందరిని కోఆర్డినేట్ చేశానని ఆయన చెప్పుకున్నారు. విభేధాలు పక్కకుపెట్టి అందరూ తిరగడంతో మేము అధికారంలోకి వచ్చాము. ఇప్పుడు అందరం కలిసి పనిచేస్తున్నాం ఇప్పుడు అందరని సమన్వయపరిచే అవకాశం లేకుండా పోయిందని గౌడ్ అన్నారు. గాంధీభవన్‌తో నాకు 40 ఏళ్ళ అనుభవం ఉందని గాంధీభవన్‌లో నేను తాకని ప్రదేశం లేదని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. కమ్యూనిస్టు పార్టీలకు ఉన్న ఆస్తులు ఎవరికీ లేవని మనం కూడా జిల్లాలలో పార్టీ కార్యలయాలు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా పార్టీ కార్యాలయాలకు స్థలం కేటాయించాలని నూతన అధ్యక్షుడు ప్రభుత్వంను కోరారు. హైడ్రా అనేది ఒక చారిత్రక నిర్ణయం హైదరాబాద్ అనేది దక్కన్‌పీఠభూమిలో రాక్స్, లేక్స్‌తో కూడిన సుందరమైన ప్రదేశమని ప్రణాళిక రహితంగా ప్రకృతి విధ్వంసం కాకుండా కాపడటానికి ఇది దోహదపడుతుందని మహేష్‌కుమార్ అభిప్రాయపడ్డారు. పేదలు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ వంటివి తెలియక కొనుగోలు చేసి ఇళ్ళు కట్టుకుంటే వారికి ప్రత్యామ్నాయ నివాసస్థలం ప్రభుత్వం చూపాలని ఆయన సలహా ఇచ్చారు. హైడ్రాను హైదరాబాద్‌కు మాత్రమే పరిమితం చేయకుండా జిల్లా విస్తరించాలని బిఎంకెగౌడ్ కోరారు. నేను పిసిసి అధ్యక్షుడిని అవుతానని అనుకోలేదని పదవులు ఆశించి నేను పనిచేయలేదని కానీ అవకాశలు ఆలస్యంగానైనా వచ్చాయని ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. రాజకీయాల్లో ఎంత కష్టపడి పనిచేసినా ఒక శాతం అదృష్టం ఉండాలి నాకు ఎమ్మెల్సీ పదవి పిసిసి పదవి వచ్చిందని ఆయన అన్నారు. సోనియా ఇచ్చిన తెలంగాణను కెసిఆర్ కుటుంబం కోసం వాడుకొందని ఆవేదన చెందారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగాను 9నెలలలోనే 18వేల కోట్లు రుణమాఫి చేశాము అని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకికి తీసుకువెళ్ళి వారి మనసును గెలుచుకోవాలని ఆయన కోరారు. బిఆర్ఎస్ నాయకులు సోషల్‌మీడియాను సోషల్‌సెన్స్‌లేకుండా వాడుతున్నారు అని ఆయన అన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 16-09-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
త్రయోదశి మ.3.10
ధనిష్ఠ సా.4.32
వర్జ్యం : రా.10.56-12.22
దు.మ.12.35-1.24 (2) మ.3.02-3.51
శుభసమయం : ఉ.9.00-10.40
(2) సా.5.30-6.30
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ఆరోగ్యంపట్ల మెలుకువ అవసరం. బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు.

**వృషభం :** కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు. వస్త్రలాభం.

**మిథునం:** ఊహించని విధంగా ఆహ్వానాలు పొందుతారు. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**కర్కాటకం :** తండ్రి నుండి కీలక సమాచారం అందుకొంటారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**సింహం:** కుటుంబ సమస్యలు తీరిమానసిక ప్రశాంతత లభిస్తుంది. సంఘంలో గౌరవంపొందుతారు.

**కన్య :** జీవితభాగస్వామ్య సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు. ధనలాభం.

**తుల :** పూర్వపు మిత్రుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. స్థలాల కొనుగోలు.

**వృశ్చికం:** సంఘసేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. మీలోని ప్రతిభా పాటవాలకు గుర్తింపు లభిస్తుంది.

**ధనుస్సు:** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి అనుకోని ఆహ్వానాలు అందుతాయి.

**మకరం:** రచన, వ్యాసంగాల పట్ల అధిక ఆసక్తి చూపుతారు. పండితులు, ప్రముఖులను కలుస్తారు.

**కుంభం:** గృహ నిర్మాణ ఆలోచనలు ఫలిస్తాయి. వృత్తి-వ్యాపారాలలో అనుకూలంగా వుంటుంది.

**మీనం :** పారిశ్రామిక, రాజకీయ, కళారంగాలలోని వారికి సన్మానాల యోగం ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## చేతబడి అనుమానంతో ఐదుగురి దారుణ హత్య
### వారిలో ముగ్గురు మహిళలు
### ఛత్తీస్‌గఢ్‌లో అమానుష చర్య

**చింతూరు సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** సభ్యసమాజం తలదించుకునే అత్యంత పాశావిక ఘటన ఎపి సరిహద్దుల్లోని ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో ఆదివారం చోటుచేసుకుంది. సుకుమా జిల్లా కుంట పోలీసు స్టేషన్ పరిధిలోని ఇట్కాల్ గ్రామములో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ గ్రామానికి చెందిన మోసం లచ్చ ఆగ్రామములో చిన్న చిన్న భూత వైద్యాలు చేస్తూ జీవిస్తున్నాడు. అతని కుటుంబం ఆ గ్రామములోనే నివాసముంటుంది. గ్రామములో ఇటీవల చిన్నారులు అనారోగ్యంతో మృతిచెందటం, కొందరు ఆర్థికంగా నష్టపోవటం వంటి ఘటనలు చోటుచేసుకున్నట్టు సమాచారం. ఈ నేపద్యంలో ఈ ఘటనలు అన్ని జరగటానికి లచ్చ కుటుంబం మంత్రాలే కారణమన్న నేపంతో గుమిగూడిన గ్రామస్తులు ఆ కుటుంబంపై కర్రలు, రాడ్‌లతో ఏకపక్షంగా దాడిచేసి చితకొట్టి హతమార్చారు. గ్రామస్తుల దాడిలో మోసం కన్న (60), బుచ్చ34, మోసం బిరి 43, అర్జో32, కరక లచ్చి43ల ప్రాణాలు కోల్పోయారు. అనంతరం గ్రామస్తులంతా కలిసి మంత్రాలు చేస్తున్నారు అన్న అనుమానంతోనే ఆ కుటుంబం మొత్తాన్ని హతమార్చినట్టు పోలీసుల ఎదుట లొంగిపోయారు. విషయం తెల్సుకున్న వెంటనే ఉన్నతాధికారులు రంగంలోకి దర్యప్తు చేస్తున్నారు. ఈ ఘటలోఇప్పటికే సవలం రాజేష్, సవలం హిడ్మా, కరక సత్యం, కుంజా ముఖేష్, పొడియం ఇంకాలను పోలీసులు అరెస్టు చేశారు.

## ప్రపంచ నోబెల్ శాంతి శిఖరాగ్ర సమావేశం..
### డి.సిఎం భట్టికి ఆహ్వానం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్15:** తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు అరుదైన గౌరవం లభించింది. నోబెల్ శాంతి శిఖరాగ్ర సమావేశానికి ఆహ్వానం అందింది. ఈనెల 18 నుంచి 21వ తేదీ వరకు, మెక్సికో దేశంలో న్యూవోలియోన్‌లోని మోంటిగ్రో నగరంలో జరగనున్న 19వ ప్రపంచ నోబెల్ శాంతి శిఖరాగ్ర సమావేశానికి హాజరు కావాల్సిందిగా భట్టి విక్రమార్కకు నిర్వాహకుల నుంచి ఆహ్వానం అందింది. ప్రగతి కోసం శాంతి అనే ప్రధాన అజెండాతో ఈ సమావేశాలు జరగనున్నాయి. నోబెల్ గ్రహీతలు, ప్రపంచ శాంతి న్యాయవాదుల సామూహిక విజ్ఞానాన్ని ఉపయోగించుకోవడమే లక్ష్యంగా ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఆహ్వాన పత్రంలో పేర్కొన్నారు. ఒత్తిడితో కూడిన ప్రపంచ సమస్యల పరిష్కారానికి కార్యాచరణ, వ్యూహాలను ఈ శిఖరాగ్ర సమావేశంలో రూపొందిస్తామని ఆహ్వాన పత్రికలో నిర్వాహకులు తెలిపారు.

## THE GOVERNMENT OF BODOLAND
Results of 15/09/2024
M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:11**
1st Prize Rs.100000/- 706741
2nd Prize Rs.7000/- 76800
3rd Prize Rs.3500/-
13756 16656 17884 18873 33102
52168 64297 85184 85965 99365
4th Prize Rs.200/-
0757 3069 4403 5160 5178
5696 7545 8069 8985 9788
5th Prize Rs.100/-
0399 0423 1118 1490 2596
2721 2749 2969 4108 7951
6th Prize Rs.50/-
0011 1256 3490 5355 7137 8644
0024 1314 3618 5652 7140 8921
0042 1329 3666 5938 7148 9167
0048 1351 3766 5959 7293 9190
0113 1395 3794 5966 7460 9215
0227 1531 3814 6092 7483 9230
0240 1566 4121 6191 7520 9428
0272 1593 4154 6242 7595 9460
0406 1638 4303 6523 7609 9526
0488 1825 4459 6524 7655 9686
0527 1976 4488 6681 7937 9735
0538 2254 4605 6798 8074 9763
0573 2546 4646 6862 8172 9793
0617 2752 4821 6904 8192 9869
0839 2929 4853 7086 8243 9933
1237 3407 4968 7100 8263
1254 3456 5188 7108 8443

**SINGAM SERIES Dr No:11**
1st Prize Rs.100000/- 313285
2nd Prize Rs.7000/- 09664
3rd Prize Rs.3500/-
00409 23966 35513 54805 58559
67269 68872 80845 84182 94246
4th Prize Rs.200/-
0170 0671 1317 1590 4141
6100 6153 8385 8855 9140
5th Prize Rs.100/-
0825 2926 3947 4970 5317
5399 6817 7353 7843 9278
6th Prize Rs.50/-
0027 1727 2855 4654 6705 8350
0032 1735 3234 4867 6794 8359
0222 1835 3236 4899 7088 8403
0581 1892 3242 4912 7126 8804
0617 2076 3434 4918 7161 8831
0720 2130 3494 4980 7167 8977
0767 2198 3566 5004 7212 9045
1060 2228 3665 5184 7247 9063
1072 2235 3828 5206 7372 9122
1092 2375 4007 5222 7706 9357
1096 2380 4139 5369 7766 9428
1156 2411 4153 5588 7822 9544
1333 2470 4265 5965 7957 9719
1341 2473 4303 6303 7978 9870
1436 2606 4400 6323 8176 9948
1470 2689 4435 6370 8193
1644 2852 4618 6670 8236

**KUIL SERIES Dr No:11**
1st Prize Rs.100000/- 050045
2nd Prize Rs.7000/- 05839
3rd Prize Rs.3500/-
09154 17769 19350 19990 27421
29587 45113 66060 78399 89432
4th Prize Rs.200/-
1214 3408 3633 3648 4437
6344 6730 8325 9330 9430
5th Prize Rs.100/-
1739 4211 5860 6401 6656
6773 7156 7999 8586 9337
6th Prize Rs.50/-
0064 1449 3010 5437 7070 8659
0140 1665 3135 5443 7148 8690
0208 1669 3198 5865 7255 8732
0313 1732 3310 5946 7290 8922
0336 1880 3371 5959 7473 8945
0437 2112 3448 6000 7610 8954
0641 2151 3754 6040 7700 9112
0717 2179 3909 6240 7768 9113
0726 2293 4048 6342 7845 9198
0783 2404 4323 6349 8178 9264
0922 2410 4449 6694 8293 9655
0931 2411 4514 6780 8335 9745
1090 2455 4562 6847 8348 9900
1151 2665 4637 6888 8439 9970
1238 2838 4924 6913 8489 9994
1278 2848 4978 6987 8494
1331 2855 5432 6999 8654

**ROSA SERIES Dr No:11**
1st Prize Rs.100000/- 194704
2nd Prize Rs.7000/- 56162
3rd Prize Rs.3500/-
10816 13942 18202 19948 47890
61568 66367 74050 81409 88390
4th Prize Rs.200/-
2594 2607 2813 4293 4885
5086 5133 5550 5574 9476
5th Prize Rs.100/-
0067 1060 2119 2177 2430
3882 5269 6565 7998 9643
6th Prize Rs.50/-
0265 1818 3279 5879 7920 8977
0276 1819 3312 6010 7960 9076
0346 2261 3472 6328 8122 9166
0498 2326 3610 6446 8221 9211
0722 2353 3779 6450 8295 9218
0744 2365 3941 6494 8385 9330
0780 2447 4054 6524 8430 9434
1043 2486 4406 6584 8451 9435
1136 2502 4543 6798 8501 9465
1187 2503 4750 6913 8613 9496
1314 2619 4859 7112 8631 9635
1399 2806 4870 7397 8641 9707
1431 2870 5076 7457 8654 9724
1569 3009 5666 7531 8663 9758
1593 3171 5767 7716 8774 9781
1692 3212 5783 7771 8847
1709 3277 5867 7776 8886

**DEAR SERIES Dr No:11**
1st Prize Rs.100000/- 665418
2nd Prize Rs.7000/- 52217
3rd Prize Rs.3500/-
05879 41559 42468 50436 55740
61211 69624 78874 81375 97486
4th Prize Rs.200/-
0196 0731 2098 2935 4520
7020 7901 9472 9690 9726
5th Prize Rs.100/-
0110 3151 4478 4948 5805
5945 8304 8561 8670 9606
6th Prize Rs.50/-
0027 2139 4197 5896 8074 9067
0052 2271 4207 6218 8187 9088
0155 2295 4353 6224 8433 9319
0334 2399 4372 6260 8463 9451
0494 2478 4452 6425 8466 9536
0665 2681 4455 6427 8484 9662
0698 2879 4532 6438 8493 9673
1007 2915 4786 6718 8508 9692
1045 3013 4808 6850 8576 9735
1185 3245 5055 7204 8638 9835
1367 3355 5065 7261 8747 9862
1478 3356 5148 7333 8750 9884
1753 3361 5221 7359 8782 9939
1793 3671 5315 7443 8846 9958
1840 3760 5338 7492 8920 9973
2111 3801 5411 7653 8941
2131 3899 5717 7762 9028

**THANGAM SERIES Dr No:11**
1st Prize Rs.100000/- 432223
2nd Prize Rs.7000/- 11802
3rd Prize Rs.3500/-
20629 20968 22479 47276 51498
68252 79281 84712 97067 98911
4th Prize Rs.200/-
1404 1598 2333 2619 3223
3284 3323 3647 7411 9994
5th Prize Rs.100/-
1731 2078 2689 4219 4733
6399 6646 8814 8901 9434
6th Prize Rs.50/-
0103 1726 3486 5577 7040 8634
0254 1764 3501 5629 7237 8655
0286 2000 3842 5664 7261 8735
0294 2022 3858 5699 7532 8839
0361 2028 3870 5713 7576 8877
0408 2118 3972 6065 7613 8970
0475 2319 4035 6077 7625 9110
0580 2320 4130 6084 7755 9138
0788 2510 4234 6098 7763 9512
0829 2624 4284 6164 7781 9617
0880 2824 4550 6473 7810 9648
0933 2830 4590 6548 7974 9793
1009 2878 4657 6597 8022 9798
1045 3187 4911 6617 8152 9937
1210 3257 5077 6733 8339 9942
1465 3261 5127 6969 8423
1589 3395 5330 7016 8628

## THE GOVERNMENT OF BODOLAND
Results of 15/09/2024
M.R.P. ₹.2/-

**ABBLE SERIES Dr No:11**
1st Prize Rs.100000/- 957609
2nd Prize Rs.7000/- 85160
3rd Prize Rs.3500/-
02359 03142 08194 50092 55794
74960 93738 95068 95473 99560
4th Prize Rs.200/-
0269 1725 2191 3161 3918
4468 4927 6435 7236 8739
5th Prize Rs.100/-
2259 3929 4043 4803 5309
5779 6158 6739 6860 7700
6th Prize Rs.50/-
0012 2687 3832 5810 7403 8639
0095 2715 3954 5868 7410 8686
0193 2764 4189 6055 7450 8718
0244 2993 4196 6238 7454 8789
0301 3006 4359 6283 7493 8883
0770 3031 4442 6333 7528 9017
1117 3038 4498 6391 7531 9027
1155 3088 4561 6406 7715 9294
1412 3151 4757 6607 7718 9505
1672 3215 4852 6653 7742 9510
1734 3275 5181 6802 7914 9534
1874 3290 5233 6809 7930 9595
1881 3302 5255 6832 8286 9654
1891 3365 5613 6908 8294 9881
2214 3403 5739 7124 8421 9969
2339 3722 5756 7232 8498
2548 3795 5780 7296 8505

**NALLANERAM SERIES Dr No:11**
1st Prize Rs.100000/- 375104
2nd Prize Rs.7000/- 20702
3rd Prize Rs.3500/-
01954 06781 08676 22103 34664
45173 77595 80972 86352 99128
4th Prize Rs.200/-
0654 2062 2768 2854 3263
3699 3811 7270 9674 9736
5th Prize Rs.100/-
0847 0942 1737 2313 5984
6214 7668 8799 9432 9742
6th Prize Rs.50/-
0015 1727 3481 4962 6814 8630
0137 1966 3738 5001 6833 8764
0153 2021 3840 5026 7174 8866
0266 2070 3905 5063 7417 8998
0323 2082 3973 5475 7461 9086
0353 2180 4125 5519 7516 9132
0556 2314 4178 5537 7547 9218
0601 2317 4210 5899 7593 9263
0686 2530 4363 5910 7602 9328
0726 2655 4474 6185 7640 9388
0880 2685 4569 6295 7737 9519
0958 2741 4589 6330 7833 9568
1003 2767 4604 6393 7862 9656
1041 2801 4625 6394 7919 9845
1152 2813 4668 6405 8007 9936
1202 3209 4793 6443 8241
1263 3434 4879 6800 8554

**KUMARAN SERIES Dr No:11**
1st Prize Rs.100000/- 373832
2nd Prize Rs.7000/- 24386
3rd Prize Rs.3500/-
02434 13903 39989 40139 43234
65682 71149 73962 85718 97318
4th Prize Rs.200/-
0924 1206 1691 2454 4713
5941 6086 6676 7045 9625
5th Prize Rs.100/-
0134 0237 1188 2599 3352
3374 3916 7128 7963 9345
6th Prize Rs.50/-
0014 1681 2883 5116 6773 8553
0070 1768 3141 5239 6976 8594
0122 2041 3174 5479 6996 8832
0172 2068 3280 5485 7039 8836
0525 2169 3365 5505 7077 8995
0530 2190 3457 5541 7175 9001
0561 2363 3520 5756 7421 9054
0618 2438 3652 5836 7514 9230
0820 2473 3742 5992 7791 9369
1094 2506 4058 6019 7856 9423
1127 2562 4163 6070 7952 9715
1241 2621 4284 6165 8125 9834
1324 2651 4563 6264 8153 9976
1331 2661 4680 6265 8274 9981
1332 2711 4957 6319 8413 9999
1466 2732 5039 6505 8450
1665 2775 5091 6733 8467

**VISHNU SERIES Dr No:11**
1st Prize Rs.100000/- 985591
2nd Prize Rs.7000/- 64194
3rd Prize Rs.3500/-
01976 02452 09363 21907 27638
38020 47060 51967 68375 83296
4th Prize Rs.200/-
0413 0828 1949 2214 2967
3976 4036 4571 7046 9262
5th Prize Rs.100/-
0248 0504 0803 2437 2764
3402 4182 7525 7862 9557
6th Prize Rs.50/-
0221 2158 4187 6074 7383 8591
0363 2238 4335 6205 7456 8818
0547 2273 4488 6294 7492 8867
0625 2466 4654 6298 7534 8872
0682 2526 4958 6365 7738 8995
0771 2550 5035 6387 7752 9354
0812 2741 5087 6583 7871 9470
1116 2991 5172 6647 7964 9521
1127 3018 5252 6667 7996 9718
1171 3061 5299 6727 8032 9745
1259 3175 5583 6812 8089 9769
1298 3406 5596 6884 8267 9780
1410 3497 5672 7016 8330 9798
1679 3644 5859 7042 8450 9823
1806 3668 6000 7256 8457 9885
1977 3697 6059 7329 8524
2007 3698 6061 7359 8573

**SWARNALAXMI SERIES Dr No:11**
1st Prize Rs.100000/- 527998
2nd Prize Rs.7000/- 49313
3rd Prize Rs.3500/-
16816 27522 38859 49745 51312
51655 62608 73776 84969 95857
4th Prize Rs.200/-
0876 1194 1441 1835 2719
3685 5558 6813 7100 7218
5th Prize Rs.100/-
0196 0407 3566 4096 4114
7932 8432 8973 9295 9536
6th Prize Rs.50/-
0151 1220 4001 5233 6900 8579
0424 1246 4136 5495 7069 8670
0429 1284 4192 5569 7217 8819
0475 1319 4239 5712 7241 8832
0591 1326 4287 5989 7333 8835
0635 1338 4392 6020 7599 8840
0762 1745 4406 6083 7679 9010
0808 2006 4431 6094 7824 9061
0871 2376 4514 6204 7880 9104
0874 2541 4742 6355 8035 9134
0991 2699 4846 6419 8123 9139
0997 2749 4910 6520 8208 9363
1046 2901 4992 6656 8274 9634
1057 3371 5001 6729 8391 9674
1089 3413 5029 6854 8502 9913
1117 3545 5091 6868 8506
1178 3709 5194 6876 8567

**LION SERIES Dr No:11**
1st Prize Rs.100000/- 237355
2nd Prize Rs.7000/- 83166
3rd Prize Rs.3500/-
15603 26362 26797 37824 48487
48884 59151 59801 61252 72208
4th Prize Rs.200/-
2125 3426 3502 4366 4714
7021 7223 9089 9330 9520
5th Prize Rs.100/-
0183 0584 2084 2209 3005
3300 5837 6782 7550 8544
6th Prize Rs.50/-
0096 1263 3432 4677 6764 8644
0245 1398 3531 4741 6821 8736
0287 1571 3548 4756 7112 8826
0299 1586 3552 4826 7504 9032
0439 1853 3587 4857 7659 9107
0562 2149 3621 4933 7679 9341
0618 2196 3696 5000 7877 9499
0741 2571 3698 5056 7934 9511
0764 2598 3874 5223 8037 9528
0883 2647 4044 5384 8080 9685
0954 2699 4177 5387 8092 9688
0993 2727 4199 5471 8120 9757
1012 2735 4277 5506 8171 9758
1042 2959 4394 6181 8212 9783
1069 2962 4545 6355 8516 9840
1087 3250 4568 6388 8599
1254 3301 4620 6415 8620



## ట్యాంక్‌బండ్ నుంచే నిమజ్జనాలు!

### పట్టుబట్టిన భాగ్యనగర్ ఉత్సవ సమితి నేతలు

### దిగివచ్చిన ప్రభుత్వం, వినాయక్‌సాగర్‌లో నిమజ్జనాలకు అనుమతి

### 12 క్రేన్లు, పోలీసు బలగాల బందోబస్తుతో ఏర్పాట్లు పూర్తి

**ముషీరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** ప్రతి సంవత్సరం లాగానే ఈ యేడది కూడా ట్యాంక్‌బండ్‌పై నిమజ్జనాలకు అనుమతి లేదంటూ ప్రభుత్వం ప్రకటించి నప్పటికీ ఎట్టి పరిస్థితుల్లో వినాయక్‌సాగర్‌లోనే నిమజ్జనాలు జరిపి తీరుతా మంటూ భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి నేతలు పట్టుబట్టటంతో చివరకు ప్రభు త్వం దిగివచ్చింది. ఆదివారం ఉదయం ట్యాంక్‌బండ్‌పై వినాయక్‌సాగర్‌లోనే నిమజ్జనాలు జరగాలంటూ భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి నేతలు అక్కడ నిమజ్జ నాలు వేసేటటు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను, బారికేడ్లను తొలగించి, గణేశ విగ్రహాల నిమజ్జనం ప్రారంభించారు. పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికీ వారు ప్రజల విశ్వాసాలపై నిషేధం విధించే హక్కు ప్రభుత్వానికి లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ట్యాంక్‌బండ్‌పై అనేక సంవత్సరాలుగా వినాయక నిమజ్జనాలు జరుగుతూ ఉంటే తెలంగాణ ప్రభుత్వం, పోలీసులు కొత్త రూల్స్ తీసుకువచ్చి గణేశ ఉత్సవ సమితి భక్తుల మనోభావాలను దెబ్బ తీస్తున్నారని ఆరో పించారు. 2022, 23 సంవత్సరాల్లోనూ ఇదేవిధంగా అన్నారు కానీ చివరకు ట్యాంక్‌బండ్‌లోనే నిమజ్జనాలు జరిగాయని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా ప్రభుత్వం తక్షణమే స్పందించి, ట్యాంక్‌బండ్‌పై గణేశ నిమజ్జన ఏర్పాట్లు మధ్యాహ్నంలోగా చేయాలని, లేనిపక్షం నగరంలో ఉన్న అన్ని వినాయక మండపాల నిర్వాహకులతో కలసి రేపు నగరవ్యాప్తంగా ఆందోళన చేసి, నగరాన్ని స్తంభింపచేస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి నాయకులు శశిధర్, ఆలె భాస్కర్, ఏ.వినయ్‌కుమార్, బుచ్చిరెడ్డి, శ్రీనివాస్, మహేందర్, శ్రీరావ్యాస్, తదితరులు పాల్గొన్నారు.

**నిమజ్జనాలకు అనుమతి**

ఉత్సవ సమితి నేతల పట్టుబట్టటంతో దిగివచ్చిన ప్రభుత్వం ఎట్టకేలకు ట్యాంక్ బండ్‌పై నిమజ్జనాలకు అనుమతి ఇచ్చింది. మధ్యాహ్నం నుండి నిమజ్జనాలకు ఏర్పాట్లు మొదలు పెట్టారు. 12 క్రేన్‌లను, పోలీస్ బందోబస్తు నడుమ నిమజ్జనాలు భక్తులు గణేశ నిమజ్జనాలు జరుపుకునేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

# ఖైరతాబాద్ గణేశ దర్శనానికి భక్తుల వరద

### చివరి రోజు ఆదివారం రావడంతో

### అసంఖ్యాకంగా రాక

### రాత్రి పొద్దుపోయేదాకా క్యూలైన్లు

### నేడు దర్శనం బంద్



**హైదరాబాద్ (పంజగుట్ట), సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** ఖైరతాబాద్ మహా గణపతి దర్శనానికి చివరిరోజైన ఆదివారం భక్తులు సునామీలా తరలివచ్చారు, ఖైరతాబాద్, లక్డీకపూల్ పరిసర ప్రాంతాలలో ఎక్కడ చూసినా జన సందోహమే. చిన్నారులు, వృద్ధులు అనే తేడా లేకుండా తండోపతండాలుగా దేవ దేవుడి దర్శనానికి ఉరుకులు, పరుగులతో వచ్చి తమ ఇష్టదైవాన్ని కనులారా వీక్షించి భక్తి పారవశ్యంతో మునిగిపోయారు. ఖైరతాబాద్‌కు నలు వైపుల నుండి లక్షల సంఖ్యలో తరలిరావడంతో నిర్వాహకులు, అధికారులు, పోలీసులు అతికష్టంమీద అందరికీ దర్శన భాగ్యం కల్పించారు. మరోవైపు ఖైరతాబాద్ గణేష్ సన్నిధిలో శ్రీనివాస కళ్యాణం వైభోపేతంగా జరిగింది.

బడా గణేశ్ దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఖైరతాబాద్ పరిసర ప్రాంతాలలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఖైరతాబాద్, లక్డీకపూల్ మెట్రో స్టేషన్‌లు భక్తులతో కిటకిటలాడి పోయాయి. ఖైరతాబాద్ రైల్వే ట్రాక్, ఐమాక్స్, లక్డీకపూల్ మార్గాల్లో గణేషుని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. ఉదయం నుంచి క్యూలైన్‌లలో 30 నిమిషాల నుంచి సమయం పట్టగా సాయంత్రం గంటకు పైగానే క్యూలైన్‌లలో భక్తులు వేచి ఉండవలసి వచ్చింది. ఒకవైపు తండోపతండాలుగా జనం మరోవైపు వీఐపీల తాకిడితో నిర్వాహకులు, పోలీసులు రాత్రి వరకు వివరీతంగా శ్రమించాల్సి వచ్చింది. లక్షల మంది భక్తులు వచ్చినా ఎలాంటి అవాంతరాలు లేకుండా నగర వాసులకు దర్శనభాగ్యం కల్పించినందుకు సంతోషంగా ఉందని నిర్వాహకులు ప్రకటించారు. ఇదే విధంగా నిమజ్జన కార్యక్రమం కూడా ఒక యజ్ఞంలా భావించి విజయవంతంగా పూర్తి చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నేడు దర్శనం లేదని భక్తులు ఎవరూ ఇక్కడకు రావద్దని నిర్వాహకులు కోరారు.

**గణేశ్‌ను దర్శించుకోవడం**

**పూర్వజన్మ సుకృతం : మాజీమంత్రి హరీశ్‌రావు**

భిన్నత్వంలో ఏకత్వం మన భారత జాతి సంస్కృతి అని అవసరమైనపుడు అంద రం ఒక్కటవుతామని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆదివారం ఖైరతాబాద్ మహా గణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ఖైరతాబాద్ గణేశ్ మహారాజ్‌ను దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు.

## ప్రజాపాలన వేడుకల్లో భాగస్వామిని కాలేను

### తెలంగాణ విమోచన దినోత్సవంగా గుర్తిస్తారని బలంగా విశ్వసిస్తున్నా

### సిఎం రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సెప్టెంబరు 17వ ప్రతిపాదిత ప్రజాపాలన దినోత్స వానికి ఆహ్వానించినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి దన్యవాదాలను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దన్యవాదాలు తెలిపారు. అయితే వాస్తవ, ఘనమైన తెలంగాణ చరిత్రను ప్రజల స్మృతిపథం నుంచి తుడిచివేసేందుకు జరుగుతున్న ప్రయ త్నంలో తాను భాగస్వామిని కాలేకపోతున్నాయని అన్నారు. ఈమేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. నిజాం నవాబు, ప్రైవేటు సైన్యమైన రజాకార్ల కిరాతక పాలన నుంచి హైదరాబాద్ సంస్థానం స్వాతంత్ర్యం పొందేందుకు ఏళ్ల తరబడి పోరాడిన విధానం, రజాకార్ల హింసకు వేలాది మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి ఈ గడ్డపై పుట్టిన బిడ్డగా మీకు తెలుసునన్నారు. వారందరి వీరోచిత పోరాటం, నిస్వార్థ త్యాగం, హృదయ విదారక పరిస్థితులను ఎదుర్కొనడం, బలిదానం కావడం ఇదే మన తెలంగాణ చరిత్ర అన్నారు. అందుకే సెప్టెంబరు 17నాడు ఆ వీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రస్తుత తరానికి మన పెద్దల ధైర్య సహాసాలను తెలియజేసి జాతీయ భావన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విమోచన చరిత్రను వారికి అందజేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఇంతటి పవిత్రమైన, స్ఫూర్తిదాయకమైన రోజును, వేలాది మంది త్యాగాల ఫలితమైన విమోచన దినోత్స వానికి పేరు మార్చి చరిత్రలో ఏమీ జరగలేదనట్లుగా, పరిపాలన నియంతరాజు నుంచి ప్రజాస్వామ్యానికి మారడం మాత్రమే జరిగిందన్నట్లుగా చెప్పడం, ప్రజల దృష్టిని మరల్చడేమనని అర్థమవుతుం దన్నారు. దీంతో పాటు తుష్టీకరణ రాజకీయాలను ప్రోత్స హించినట్లు అవుతుందన్నారు. దీనికి భిన్నంగా ప్రధానమంత్రి నరేంద్రమోడి గత కొన్ని సంవత్స రాలుగా సెప్టెంబరు 17న రోజుల తెలంగాణ వీరుల త్యాగాలను స్మరించుకునేలా, వారికి ఘనంగా నివాళులు అర్పించేలా, తెలంగాణ విమోచన దినోత్స వాన్ని ఘనంగా అధికారికంగా నిర్వహిస్తున్నామన్నారు. అందుకే వాస్తవ, ఘనమైన తెలంగాణ చరిత్రను ప్రజల స్మృతిపథం నుంచి తుడిచివేసేందుకు జరుగుతున్న ప్రయత్నంలో తాను భాగస్వామ్యం కావడం లేదని పేర్కొన్నారు. సెప్టెంబరు 17వ తేది అత్యంత ప్రాధాన్యత కలిగిన రోజులగా మీరు గుర్తించి కార్యక్రమాన్ని నిర్వహించాలనుకోవడం సంతోషకరం, సమీప భవిష్యత్తులో వాస్తవాలను అర్థం చేసుకుని, ఈ చారిత్రాత్మకమైన రోజును తెలంగాణ విమోచన దినోత్స వంగా గుర్తిస్తారని తాను బలంగా విశ్వసిస్తున్నానని కిషన్‌రెడ్డి సిఎంకి రాసిన లేఖలో పేర్కొన్నారు.

## ఆ లడ్డూ రూ. 29 లక్షలు

### మాదాపూర్ గణేశ వేడుకల వేలంలో సరికొత్త రికార్డు



వేలంలో సొంతం చేసుకున్న గణనాథుడి లడ్డూతో గణేశ్ దంపతులు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** మాదాపూర్ మైహోం భుజా గణనాథుడి లడ్డూ ఈ సంవత్సరం రికార్డు ధర పలికింది. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మైహోం భుజాలో ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డూను మైహోం భుజాకే చెందిన కొండపల్లి గణేశ్ 29లక్షల రూపాయలకు సొంతం చేసుకున్నారు. మైహోం భుజాలో ప్రతి సంవత్సరం లడ్డూ వేలం పాట రికార్డులు స ృష్టిస్తుంది. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసంవత్సరం సైతం మాదాపూర్ మైహోం భుజాలో వినాయక నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన గణనాథుడి లడ్డూ వేలం పాట పోటాపోటీగా సాగింది. చివరికి గణేశ్ రియల్ ఎస్టేట్ యజమాని కొండపల్లి గణేశ్, సరిత దంపతులు 29 లక్షల రూపాయలకు లడ్డూను సొంతం చేసుకున్నారు. ఇప్పటి వరకు నగరంలోని బొజ్జ గణపయ్య లడ్డూ వేలం పాటల్లో అత్యంత ఖరీదైన వేలంపాటగా మైహోం భుజా లడ్డూ చరిత్ర స ృష్టించింది. గత సంవత్సరం బాలాపూర్ గణనాథుడి లడ్డూ రికార్డును సైతం దాటింది. బాలాపూర్ గణనాథుడి లడ్డూ గత సంవత్సరం 27లక్షల ధర పలుకగా, మైహోం భుజా లడ్డూ ఈ రికార్డును బ్రేక్ చేసింది.

## ముఖ్యమంత్రి ఇంటి సమీపంలో అనుమానాస్పద బ్యాగ్ కలకలం

### అప్రమత్తమైన చీఫ్ సెక్యూరిటీ వింగ్ అధికారులు

### భద్రత మరింత కట్టుదిట్టం చేయాలని ఆదేశం

**హైదరాబాద్ (పంజగుట్ట), సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్‌లోని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఇంటి సమీపంలో ఓ అనుమానాస్పదంగా గుర్తుతెలియని వ్యక్తులు బ్యాగ్‌ను వదిలివెళ్లడం కలకలం రేపింది. సీఎం ఇంటి సమీపంలో ఆదివారం ఉదయం ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు బ్యాగ్‌ను వదిలి వెళ్లడాన్ని పోలీసులు కనుగొన్నారు. వెంటనే విషయాన్ని సీఎం సెక్యూరిటీ వింగ్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడంతో వారు బ్యాగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో సీఎం ఇంటివద్ద మరింత పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. అనుమానాస్పద బ్యాగ్ విషయాన్ని స్థానిక పోలీసులు పరిశీలిస్తున్నారు.

## ఎపిలో ముగ్గురు ఐపిఎస్‌ల సస్పెన్షన్

### నటి జత్వానీ కేసులో సంచలన చర్య

### మరికొందరిపై కూడా వేటుపడే అవకాశం

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** ముంబయి సినీ నటి కాదంబరి జత్వానీ కేసు కీలక మలుపు తిరిగింది. ఈ కేసులో జత్వానీని వేధింపులకు గురి చేయడమే కాక,అన్యాయంగా ఇరికించారనే ఆరోపణలపై ముగ్గురు ఐపిఎస్ అధికారులైన ఐపిఎస్ అధికారులు విశాల్‌గున్ని,విజయవాడ మాజీ సిపి క్రాంతి రాణా టాటా,ఇంటలిజెన్స్ మాజీ ఛీఫ్ పిఎస్‌ఆర్ ఆంజనే యులులను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వ 'పెద్ద'ల ఒత్తిడితో తనపై తప్పుడు కేసు నమోదు చేసి తనను,తన తల్లిదండ్రులను అరెస్ట్ చేసి మానసికంగా వేధించారని,వారిపై చర్యలు తీసుకోమని ముంబయి నటి జత్వానీ ప్రస్తుత విజయవాడ సిపికి ఫిర్యాదు చేసింది. దీనిపై ముగ్గురు ఐపిఎస్ అధికారుల ప్రమేయం ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ణారణ కావడంతో పై ముగ్గురిని సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో ఇప్పటికే గతంలో విజయవాడలో ఎసిపిగా పనిచేసిన హనుమంతరావు,సిఐ ఎం.సత్యన్నారాయణలు కూడ శనివారం సస్పెండ్‌కు గురైన విషయం విదితమే. వైసిపి హయాంలో ముంబయికి చెందిన ఒక పారిశ్రామికవేత్తతో కాదంబరి జత్వానికి మధ్య జరిగిన వివాదం పంచాయితీ ఏపీ లోని వైసిపి కీలక నేత వద్దకు వచ్చింది. ఆ కీలకనేతకు సదరు పారిశ్రామికవేత్తతో ఉన్న సాన్నిహిత్యం కారణంగా అతనిని కాపాండేందుకు గాను పోలీస్‌బాస్‌లను ఉపయోగించారు. పోలీసు అధికారులు జత్వానిపై అక్రమంగా తప్పుడు కేసు పెట్టి,ఆమెను తల్లిదండ్రులతో పాటు జైలులో పెట్టారు. అనంతరం ఆమెను బెదిరించి సదరు పారిశ్రామికవేత్తపై ముంబయిలో పెట్టిన లైంగికదాడి కేసు ఉపసంహారణ కోసం కాగితాలపై సంతకాలు పెట్టించుకొని సెటిల్ చేశారు. తదనంతర పరిణామంలో వైసిపి ఎపిలో అధికారం కోల్పోయి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో జత్వానీ కూటమి ప్రభుత్వానికి గతంలో జరిగిన సంఘటనలపై ఫిర్యాదు చేసింది. ఆ ఫిర్యాదు ఆధారంగా ఇక ఆట మొదలైంది. ఫిర్యాదు మేరకు వైసిపి కీలక నేత కుక్కల విద్యాసాగర్ తదితరులపై ఇప్పటికే ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో కుట్ర,మోసం తదితర సెక్షన్ల క్రింద ఇప్పటికే కేసు నమోదైంది. ఈ కేసు దర్యాప్తు నిమిత్తం ఎసిపి స్రవంతిరాయ్‌ని నియమించారు. ఆమె జత్వానీ,ఆమె తల్లిదండ్రుల నుండి ఇప్పటికే స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసుకున్నారు.ఇప్పటికే ఈ ఘటనలో ఎసిపి హనుమంతరావుతో పాటు సిఐ ముత్యాల సత్యన్నారాయణను సస్పెండ్ చేస్తూ డిజిపి శనివారం ఆదేశాలు జారీ చేశారు. ఇంకా ఈ కేసులో ఎంతమంది వైసిపి భక్తులైన అప్పటి పోలీసు అధికారులపై చర్యలు తీసుకోనున్నారో అనే విషయంపై పోలీసు వర్గాల్లో ఆందోళన మొదలైందని సమాచారం. ఇంకా ఈ కేసు దర్యాప్తులో తెర వెనుక ఉన్న రాజకీయ నాయకుల పాత్రపై ఇప్పటికే దర్యాప్తు అధికారులు ఒక కొలిక్కి వచ్చినట్లు తెలియవచ్చింది. మరో రెండు మూడు రోజుల్లో జత్వానీ కేసులో మరికొన్ని సంచలనాలు నమోదయ్యే అవకాశం ఉందని సమాచారం.

**సస్పెండ్ చేసిన అధికారులపై చర్యలు?**

ఇప్పటి వరకు ఈ కేసులో 5గురు పోలీసు అధికారులు సస్పెండయ్యారు. వీరిని అరెస్ట్ చేసి ఈ కేసు దర్యాప్తులో వారి నుండి ఇంకా విలువైన సమాచారం రాబట్టాలనే విషయమై ఈ కేసును దర్యాప్తు చేస్తున్న దర్యాప్తు అధికారులు న్యాయశాస్త్ర కోవిదుల సలహాలను తీసుకుంటున్నట్లు సమాచారం. మరో రెండు రోజుల్లో ఈ కేసులో మరిన్ని చిక్కుముడులు వీడే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## నిమజ్జనం వరకు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి

### పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో నగర కొత్వాల్ దిశానిర్దేశం



**హైదరాబాద్ (పంజగుట్ట,) సెప్టెంబరు 15 ప్రభాతవార్త:** నగరంలలో బందోబస్తు, ట్రాఫిక్ క్రమ బద్ధీకరణ, నిఘా వ్యవస్థను పటిష్టం చేయడం, అసాంఘిక శక్తుల కదలికలను కనిపెట్టడం తదితర అనేక సవాళ్ళను ఎదుర్కొని గణేష్ నిమజ్జనం విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నగర పోలీసు కమీషనర్ సివి ఆనంద్ వివరించారు.ఆదివారం నగరంలోని అన్ని జోనల్ డీసీపీలు, ఎస్‌హెచ్‌వోలు, పెట్రోలింగ్, బ్లూకోర్ట్స్ సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బందోబస్తు ప్రణాళికను సిద్ధం చేసుకునేటపుడు పాటిం చాల్సిన కాలక అంశాలను నొక్కి చెప్పారు. ఆదివారం రాత్రి నుంచే భద్రతా చర్యలు,నిఘా సేకరణ వంటి విషయంలో మరింత జాగురూకతతో వ్యవహరించాలన్నారు.బ్లూకోర్ట్స్, పెట్రోలింగ్ బృందాలు లేన్‌లు, బైలైన్‌లు, మిక్సిడ్ కమ్యూనిటీ ప్రాంతాలలో పెట్రోలింగ్‌ను పెంచాలని ఆదేశించారు.గత సంవత్సరం లోపాలను ప్రస్తావిస్తూ బషీర్‌భాగ్, ఎంజే మార్కెట్ వంటి క్లిష్టమైన జంక్షన్‌లు, క్రాస్ ఓవర్ పాయింట్‌ల వద్ద పటిష్టమైన ట్రాఫిక్ ఎనిర్వహణ ఆవశ్యకతను ఆయన అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.వివిధ జంక్షన్‌ల నుంచి క్రిటికల్ జంక్షన్‌ల వద్దకు వచ్చే వాహనాలను దామాషా ప్రకారం నిర్వహించాలని ఆయన సూచించారు.

ఆలస్యం చేయకుండా విగ్రహాలు తరలించేలా నిర్వాహకులను ప్రోత్స హిం చాలని, అవసరమైన అన్ని బందోబస్తులు అందించాలని డీసీపీలను ఆదేశించారు.బలగాల వసతి, బాహ్యాశక్తుల బ్రీఫింగ్,కమ్యూనికేషన్ వ్యవస్థలు, విధ్వంసక నిరోధక తనిఖీలు, సోషల్ మీడియా పర్యవేక్షణ,షీటీమ్స్ ,కెమరా మౌంటెడ్ వాహనాల విస్తరణ అలాగే అదనపు ప్లాటూన్‌ల వ్యూహాత్మక విస్తరణకు సంబంధించి కీలకంగా వ్యవహరించాలని ఆయన కోరారు.

అదేవిధంగా 19 వ తేదీన జరిగే మిలాద్ ఉన్ నబీ ఊరేగింపు ఏర్పాట్లు, ఇతర కార్యాచరణ అంశాలపై కూడా ప్రత్యేకంగా దృష్టిపెట్టాలన్నారు. సమావేశంలో అదనపు కమీషనర్ విక్రమ్ సింగ్‌మాన్, నగర ట్రాఫిక్ అదనపు కమిషనర్ విశ్వప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో కలకలం రేపిన డిజి స్థాయి అధికారుల సస్పెన్షన్

### నిన్న అంజనీకుమార్.. నేడు పిఎస్‌ఆర్ ఆంజనేయులు

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపిలో సీనియర్ ఐపిఎస్ అధికారిగా పనిచేసి డిజి హోదాలో వుండి ప్రస్తుతం ఎపి కేడర్‌లో కొనసాగుతున్న పిఎస్ ఆర్ ఆంజనేయులుపై ఎపి సర్కారు సస్పెన్షన్ వేటు వేయడం సంచలనం రేపింది. ఎపిలో డిజి హోదాలో వున్న ఓ సీనియర్ ఐపిఎస్ అధికారిపై వేటు వేయడం ఇదే తొలిసారి కాగా అంతకు ముందు తెలంగాణలో ఎన్నికల ఫలితాల వేళ డిజిపిగా వున్న అంజనీ కుమార్ కాంగ్రెస్ పార్టీ నూతన సర్కారు ఏర్పాటు చేయనుందని తెలిసిన అనంతరం పిసిసి అధ్యక్షుడుగా రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు చెప్పడం తెలిసిందే. ఎన్నికల కోడ్ అమల్లో వున్న సమయంలో డిజిపిగా వున్న అంజనీ కుమార్ ఇలా చేయడం నిబంధనలను ఉల్లంఘించడమేనని భావించిన ఎన్నికల సంఘం ఆయనను వున్న పళంగా సస్పెండ్ చేసి మరో అధికారి రవి గుప్తాను డిజిపిగా నియమి ంచింది. దీని తరువాత వారం రోజుల అనంతరం అంజనీ కుమార్‌పై వున్న సస్పెన్షన్‌ను ఎన్నికల సంఘం తొలగించాక కొత్త సర్కారు ఆయనను రోడ్ సేఫ్టీ డిజిగా ని యమించింది. కాగా తాజా విషయానికి వస్తే ఆదివారం నాడు ఎపి సర్కారు వెయిటింగ్‌లో వున్న ఎపి నిఘా విభాగం మాజీ డిజి పిఎస్‌ఆర్ ఆంజనేయులును సస్పెం డ్ చేసింది. ముంబాయికి చెందిన నటి నత్వాని విషయంలో నిబంధనలు పాటించకుండా అడ్డగోలుగా వ్యవహరించినందుకు పిఎస్‌ఆర్ ఆంజనేయులు సహా నాటి విజ యవాడ కమిషనర్ కాంతి రాణా తాతా, డిఐజి విశాల్ గున్నిలపైనా ఎపి సర్కారు వేటు వేసింది. వీరిద్దరిపై వేటు వేయడం ఎలా వున్నా డిజి స్థాయిలో వున్న ఐపిఎ స్ అధికారిపై వేటు పడడం ఎపిలో ఇదే తొలిసారి. పిఎస్‌ఆర్ ఆంజనేయులు 1992 బ్యాచ్ కాగా అంజనీ కుమార్ 1990 బ్యాచ్ ఐపిఎస్ అధికారి. ఉమ్మడి ఎపిలో వీ రిద్దరు అటు తెలంగాణ, ఇటు ఎపిలో పలుచోట్ల పనిచేశారు.

## సిఎం ఆదేశాలతో ట్రాన్స్‌జెండర్ల వివరాలు సేకరిస్తున్న పోలీసులు

### ట్రై కమిషనరేట్లలో వెయ్యిమంది ట్రాన్స్‌జెండర్లు

## ట్రాఫిక్ వలంటీర్లుగా నియామకం

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** జంట నగరాలు, శివార్లలో ట్రాఫిక్ విభాగంలో వాలింటర్లుగా పనిచేసేందుకు ట్రాన్స్ జెండర్లను ఎంపిక చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశించ డంతో దీనికి సంబంధించిన కసరత్తులను పోలీసు అధికారులు చేబట్టారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పరిధుల్లో ట్రాఫిక్ వాలింటర్లుగా ప నిచేసేందుకు ఆసక్తి వున్న ట్రాన్స్‌జెండర్ల వివరాలను సేకరించే పనిలో పోలీసు అధికారులు నిమగ్నమయ్యారు. వాస్తవానికి సర్కారు గణాం కాల ప్రకారం రాష్ట్రంలో మూడు వేల మంది వరకు ట్రాన్స్‌జెండర్లు వున్నారు. ఇందులో వెయ్యి మంది వరకు జంట నగరాలు, శివార్లలో వున్నారని అంచనా. ట్రాన్స్‌జెండర్ల సమస్యలపై గత ంలో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పోలీసు అధికారులు ఓ సమావేశం నిర్వహించారు. సజ్జన్నార్ కమిషనర్‌గా వున్న సమయంలో సైబరాబాద్ కమిషనరేట్ కారా ్యలయంలో ఈ సమావేశం జరిగింది. ట్రాన్స్‌జెండర్ల సమస్యలను అడిగి తెలుసుకుని, అందులో చట్టపరంగా పరిష్కరించే వాటిపై అప్పట్లో పోలీసులు దృష్టి సారించా రు. రాష్ట్ర పోలీసు విభాగాల్లో ట్రాన్స్‌జెండర్ల సమస్యలపై జరిగిన మొదటి చివరి అధికారిక సమావేశం కూడా ఇదే కావడం గమనార్హం. కొనిచోట్ల పోలీసు స్టేషన్ల పరి ధుల్లో కొందరు ఇన్‌స్పెక్టర్లు ట్రాన్స్‌జెండర్ల మధ్య తలెత్తిన గొడవలను పరిష్కరించిన ఘటనలు గతంలో జరిగాయి. ట్రాన్స్‌జెండర్లు పరస్పరం గొడవలకు దిగిన సందరా ్భలలో ఒకరిపై మరొకరు పోలీసు స్టేషన్లలో కేసులు పెట్టుకున్నపుడు వీటిని ఆయా స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు పరిష్కరించిన ఉదంతాలూ వున్నాయి. అయితే ట్రాన్స్‌జెండర్ల స మస్యలపై పోలీసు శాఖ రాష్ట్ర స్థాయిలో సమావేశాలు నిర్వహించిన దాఖలాలు మాత్రం లేవు. అయితే ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ వాలింటర్లుగా నియమించాలని సాక్షాత్ సిఎం ఆదేశించడంతో పోలీసు అధికారులు తొలిసారిగా ఆయా ప్రాంతాల పోలీసుల సహకారంతో వీరి వివరాలను సేకరించసాగారు. కొన్నిచోట్ల ట్రాన్స్‌జెండర్ల యూని యన్లు వున్నట్లు చెబుతుండడంతో వాటి గురించి కూడా పోలీసులు ఆరా తీయసాగారు. వీరి వివరాలు సేకరించిన తరువాత అందులో ట్రాఫిక్ వాలింటర్లుగా పనిచేసేం దుకు ఆసక్తి కలిగిన వారిని ఎంపిక చేయాలని పోలీసు అధికారులు భావిస్తున్నారు. అనంతరం వీరికి పది లేదా 15 రోజుల పాటు గోషామహల్‌లోని ట్రాఫిక్ శిక్షణా కళాశాలలో ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి శిక్షణ ఇచ్చి ఆ తరువాత ఆయా ప్రాంతాలలోని ట్రాఫిక్ పోలీసులు, హోంగార్డులతో పాటు విధులు నిర్వహించేలా పోలీసు అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. దీంతో పాటు వీరికి ఇచ్చే యూనీఫాం గురించి కూడా నిపుణులతో అధికారులు చర్చిస్తున్నారు. ఇదంతా జరిగేందుకు వారం పది రోజుల సమయం తీసుకునే అవకాశాలున్నాయి. ఆ తరువాత ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ వాలింటర్లుగా నియమించే అంశం ఓ కొలిక్కి వచ్చే వీలుంది.


వందే భారత్ ఎక్స్‌ప్రెస్
వేగవంతమైన రైలు అనుసంధానం దిశగా మరో ముందడుగు

రైలు నెం. 20101/20102
నాగ్‌పూర్ – సికింద్రాబాద్ – నాగ్‌పూర్
వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు

నాగ్‌పూర్ - సికింద్రాబాద్ - నాగ్‌పూర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ షెడ్యూల్

| రైలు నెం. 20101 నాగ్‌పూర్ - సికింద్రాబాద్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ | ↓ | స్టేషన్లు | ↑ | రైలు నెం. 20102 సికింద్రాబాద్ - నాగ్‌పూర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ |
|---|---|---|---|---|
| 05.00 | Dep. | నాగ్‌పూర్ | Arr. | 20.20 |
| 05.43 / 05.45 | A / D | సేవాగ్రామ్ | A / D | 19.03 /19.05 |
| 07.03 / 07.05 | A / D | చంద్రపూర్ | A / D | 17.33 /17.35 |
| 07.20 / 07.25 | A / D | బల్హర్షా | A / D | 17.25 /17.30 |
| 09.08 / 09.10 | A / D | రామగుండం | A / D | 15.23 /15.25 |
| 10.04 / 10.06 | A / D | కాజీపేట | A / D | 14.28 /14.30 |
| 12.15 | Arr. | సికింద్రాబాద్ | Dep. | 13.00 |

నాగ్‌పూర్ మరియు సికింద్రాబాద్ మధ్య రోజువారీ సేవలు 19.09.2024 నుండి
కోచ్‌ల కూర్పు: 2 ఎగ్జిక్యూటివ్ క్లాస్ & 18 ఛైర్ కార్
వారానికి 6 రోజులు నడుస్తుంది (మంగళవారం మినహా)

ప్రయోజనాలు
- మహారాష్ట్ర మరియు తెలంగాణ రాష్ట్రాల మధ్య నడిచే తొలి వందే భారత్ ఎక్స్‌ప్రెస్
- వాణిజ్య వ్యాపార వర్గాలు, ఐ టి నిపుణులు, విద్యార్థులు మరియు రోజువారి ప్రయాణికులకు అత్యంత ఉపయోగకరం
- మహారాష్ట్ర, తెలంగాణ ప్రజల మధ్య సంబంధ బాంధవ్యాలు బలోపేతం
- నాగ్‌పూర్ మరియు సికింద్రాబాద్ మధ్య పెరిగిన ప్రయాణ అవకాశాలు



A1182PUB0918
దక్షిణ మధ్య రైల్వే

వార్త

అందరికి ఆశయాలుంటాయి.
కాని కొందరు మాత్రమే ఆలోచిస్తారు.
చాలా కొందరు మాత్రమే ఆచరిస్తారు.

-బిషప్ బక్కిలీ

# అంతులేని మానవ హననానికి అంతం లేదా?

**యుద్ధాల నుండి ఒరిగేదేమిటి? అనేది ఒక ప్రాముఖ్యమైన ప్రశ్న. మానవ హననం, ఆర్థిక నష్టం, భవిష్యత్తు పట్ల పెరుగుతున్న భయంతో మిగిలిన ప్రతిఫలం శూన్యమే. యుద్ధం ఎప్పటికీ శాశ్వత పరిష్కారం కాదు. మానవతా విలువలు, శాంతి, సహనం మాత్రమే నిజమైన పరిష్కారం. మహాత్మాగాంధీ ఒక మహత్తరమైన మాట అన్నారు. 'యుద్ధంలో విజయం అన్నది ఒక భ్రమ, మానవ నష్టాలే నిజమైన పరాజయం' ఈ యుద్ధాలు ప్రపంచ శాంతి, సహవాసానికి విఘాతం కలిగిస్తున్నాయి. అది ఎంత త్వరగా అర్థం చేసుకుంటేఅంత మంచిది. భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ నేతృత్వంలో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నివారణకు జరుగుతున్న భారత ప్రయత్నాలు ప్రస్తుతం కీలక దశలో ఉన్నాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం పట్ల మధ్యవర్తిత్వం కోసం భారత్‌పై అంతర్జాతీయంగా గణనీయమైన ఒత్తిడి ఉందని తెలుస్తోంది.**

డా.చిట్యాల రవీందర్

ఉక్రెయిన్, యూరోపియన్ యూనియన్, నాటోతో అనుబంధం కలిగించే ప్రయత్నాలు చేసింది. రష్యా ఈ అనుబంధాన్ని తన భద్రతకు గణనీయమైన ముప్పుగా భావించింది. ముఖ్యంగా నాటో విస్తరణ వల్ల రష్యా దాడి పెరిగింది. 2014లో రష్యా క్రిమియాను ఆక్రమించుకోవడం ఉక్రెయిన్‌తో ఉన్న గట్టి విభేదాలకు దారితీసింది. క్రిమియాపై రష్యా నిరంతరం ఆధిపత్యం చూపిస్తుండడంతో ఉక్రెయిన్‌కు శాంతి లేకుండా ఉంది. రష్యా తన ప్రాదేశిక సమగ్రతకు ముప్పుకంటే, శ్రేణిలో ఉన్న ఇతర స్లావిక్ దేశాలు తమ నియంత్రణలో ఉండాలని భావిస్తోంది. రష్యా ఉక్రెయిన్‌ను ఎప్పటి నుంచో తన ప్రభావంలో ఉండాల్సిన దేశంగా భావిస్తుండగా, ఉక్రెయిన్ స్వతంత్ర, పశ్చిమ దేశాలతో అనుబంధం పెంచుకోవాలని ప్రయత్నిస్తూనే ఉంది. ఇక ఇజ్రాయిల్-గాజా మధ్య యుద్ధపు కారణాలు పరిశీలిస్తే, 1948లో ఇజ్రాయిల్ ఏర్పడినప్పటి నుండి, ఇజ్రాయిల్, పాలస్తీనీ ప్రజలు భౌగోళికంగా వివాదాల్లో ఉన్నారు. ఇజ్రాయిల్ ఆక్రమిత ప్రాంతాలు, ప్రత్యేకంగా గాజా, పశ్చిమ తీరం, ఇవి విబేధాలకు ప్రధాన కారణం. గాజాలోనిహమాస్ పాలస్తీనా ప్రతినిధిగా ఇజ్రాయిల్‌పై రాకెట్ల దాడులు చేయడం, దీని ప్రతిస్పందనగా ఇజ్రాయిల్ కౌంటర్ చర్యలు తీసుకోవడం యుద్ధానికి కారణమయ్యాయి. ఇజ్రాయిల్ తన భద్రతను పటిష్టం చేసుకోవాలనేది తన ఉద్దేశ్యం. జెరుసలేం నగరంపై ఇజ్రాయిల్, పాలస్తీనా ప్రజలకు ఉన్న హక్కు వివాదం ఈ ఘర్షణకు మరొక ప్రధాన కారణం. పాలస్తీనాకు తాము జెరుసలేం భాగం కావాలని గట్టి నమ్మకం. ఇజ్రాయిల్, పాలస్తీనా ఘర్షణలో మతం ప్రధాన పాత్ర పోషిస్తోంది. పాలస్తీనా ప్రజలు తమ భూమిమీద హక్కుల కోసం పోరాడుతుండగా, ఇజ్రాయిల్ తమ స్వాతంత్ర్య, భద్రతను కాపాడుకోవాలని చూస్తోంది. ఈ రెండు ఘర్షణ భౌగోళిక, రాజకీయ విభేదాలు ప్రధాన కారణాలు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయిల్-గాజా ఘర్షణలు మానవ హననంతోపాటు ప్రపంచానికి తీరని నష్టాలను కలిగిస్తున్నాయి. ఈ యుద్ధాల్లో జాతీయ సమాజం,సంపద, భవిష్యత్తు సమృద్ధి అంతా నాశనమవుతున్నాయి. ముఖ్యం గా మానవ హక్కులు, శాంతి, సాంకేతిక అభివృద్ధి వంటి అంశాలు



కూడా తీవ్రంగా ప్రభావితం అవుతున్నాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఇప్పటి వరకు ఉభయ పక్షాల్లో దాదాపు ఆరు లక్షల మందికిపైగా మృతులుగానో, గాయాలపాలో అయ్యారు. 2024లో రోజుకు సగటున ఒక వెయ్యికిపైగా మానవ నష్టాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నష్టాలు కేవలం యుద్ధ వైమానిక చర్యల వల్ల కాకుండా, ఉక్రెయిన్ ప్రాంతంలో జరిగిన విరోధి చర్యల కారణంగా కూడా తీవ్రం అయ్యాయి. ఇజ్రాయిల్-గాజా ఘర్షణలు కూడా పెద్దఎత్తున ప్రాణనష్టాలను కలిగిస్తున్నాయి. ఇరువురి మధ్య ఉన్న వివాదం దశాబ్దాల నుంచి కొనసాగుతోంది. ఈ ఘర్షణలకు ప్రధాన కారణం సామాజిక, భౌగోళిక, రాజకీయ విభేదాలు. ఇజ్రాయిల్ తన భద్రతా ప్రయోజనాల కోసం చర్యలు తీసుకుంటుండగా, పశ్చిమ ప్రాంతాల్లోని ప్రజల పట్ల వ్యవహరించే విధానం నిరంతరం ఆందోళన కలిగిస్తోంది. యుద్ధాల నుండి ఒరిగేదేమిటి? అనేది ఒక ప్రాముఖ్యమైన ప్రశ్న. మానవ హననం, ఆర్థిక నష్టం, భవిష్యత్తు పట్ల పెరుగుతున్న భయంతో మిగిలిన ప్రతిఫలం శూన్యమే. యుద్ధం ఎప్పటికీ శాశ్వత పరిష్కారం కాదు. మానవతా విలువలు,శాంతి, సహనం మాత్రమే నిజమైన పరిష్కారం. మహాత్మాగాంధీ ఒక మహత్తరమైన మాట అన్నారు. 'యుద్ధంలో విజయం అన్నది ఒక భ్రమ, మానవ నష్టాలే నిజమైన పరాజయం' ఈ యుద్ధాలు ప్రపంచ శాంతి, సహవాసానికి విఘాతం కలిగిస్తున్నాయి. అది ఎంత త్వరగా అర్థం చేసుకుంటేఅంత మంచిది. భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ నేతృత్వంలో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నివారణకు జరుగుతున్న భారత ప్రయత్నాలు ప్రస్తుతం కీలక దశలో ఉన్నాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం పట్ల మధ్యవర్తిత్వం కోసం భారత్‌పై అంతర్జాతీయంగా గణనీయమైన ఒత్తిడి ఉందని తెలుస్తోంది. భారత ప్రధాని మోడీ రష్యా, ఉక్రెయిన్‌లతో ఇప్పటికే వివిధ స్థాయిల్లో చర్చలు జరిపారు. ఇరు దేశాల మధ్య ప్రధానమంత్రి శాంతి పరిష్కారంకోసం భారత్ సక్రియ పాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ కూడా భారత భాగస్వామ్యం ఈ శాంతి ప్రయత్నాల్లో కీలకమని తెలిపారు.అయితే ఈ ప్రయత్నాలు ఎంతవరకు ఫలిస్తాయో ప్రస్తుతం అనిశ్చితంగా ఉంది. రష్యా ఉక్రెయిన్ దళాలు ఇప్పటికీ ఘర్షణల్లో కొనసాగుతుండటంతో ఈ చర్చలు సానుకూల ఫలితాల దిశగా సాగుతాయా అనేది సమయం తేల్చాలి. దోవల్ రష్యా చైనా ప్రతినిధులతో కూడా చర్చలు జరిపే అవకాశం ఉండటంతో ఈయుద్ధం పరిష్కారానికి భారత్ మరింత ముందుకి రావొచ్చని నిపుణులు భావిస్తున్నారు. ●

# కొత్తప్రభుత్వానికి పెనుసవాళ్లు!

బ్రిటన్‌లో సుదీర్ఘ విరామం తర్వాత పాలనా పగ్గాలు చేపట్టిన లేబర్‌పార్టీకి ఇప్పుడు దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేయాల్సినప్రధాన కర్తవ్యం సవాల్‌గా మారిందనే చెప్పుకోవాలి. ఆర్థికవృద్ధి మళ్లీ స్తంభించిందని, జిడిపి గణాంకాలు నెలనెలాతగ్గుతూ వస్తుండటం లేదా అటు వృద్ధి కనిపించకుండా అదే స్థిరత్వంతో కొనసాగడం కూడా ప్రభుత్వానికి కష్టమేనని లేబర్ పార్టీ భావిస్తోంది. రెండునెలల క్రితం నుంచే ఈ ఆర్థికవృద్ధి మందగిస్తున్నదని బ్రిటిష్ పాలకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 14ఏళ్ల కన్సర్వేటివ్‌ల పాలనకు ముగింపు చెపుతూ పాలనాపగ్గాలు చేపట్టిన కీర్‌స్టార్మర్ లేబర్ పార్టీ పాలనలో అడుగడుగునా సవాళ్లే ఎదురవుతున్నాయి. ఆర్థికవ్యవస్థ పునాదులను మరింత పటిష్టం చేసేందుకు కొన్ని దీర్ఘకాలిక ప్రణాళికలు కూడా అవసరమేనని చెప్పకతప్పదు. ఖజానా ఛాన్సలర్ లెక్కలను పరిశీలిస్తే కన్సర్వేటివ్స్ ప్రభుత్వం నుంచి 22 బిలియన్ పౌండ్ల ఆర్థికభారం ఉన్నట్లు గుర్తించారు. ఆర్థిక వ్యవస్థను క్రమబద్ధీకరించేందుకు అక్టోబరు చివరి రోజుల్లో కొంత పన్నులు పెంచక తప్పదని, అదికూడా సంపన్నులపైన మాత్రమేనన్న సంకేతాలు ఇచ్చారు. లక్షలాదిమంది పెన్షనర్లకు ఇంధన ప్రయోజనాలకు స్వస్తి చెప్పేప్రణాళికను కూడా తెరపైకి తెచ్చింది. ఇప్పుడు బ్రిటన్ ఆర్థికవ్యవస్థను పటిష్టపరచడంలో బహుళజాతి సంస్థ అమెజాన్ ముందుకు వచ్చింది. యుకెలో డేటా సెంటర్లు నిర్వహించడం, పర్యవేక్షణ, కొనసాగింపు వంటి వాటితో దేశ జిడిపికి 14 బిలియన్ పౌండ్లవాటాను అందించగలమని చెపుతోంది.అంతేకాకుండా బ్రిటన్‌లో నిరుద్యోగ సమస్యను కట్టడి చేసేందుకు ఏటా 14 వేలమందికి ఉపాధికల్పన కూడా జరుగుతుందని భరోసాఇస్తోంది. అయితే రానున్న నెలలోబడ్జెట్ ప్రవేశపెట్టాల్సి ఉన్నందున అత్యంత తెలివితేటలు, ఆర్థిక చాణక్యుడైన ప్రముఖులు ఇప్పుడు బ్రిటన్ ప్రభుత్వానికి అవసరం. వాస్తవానికి 2023 మధ్యస్తంలోనే బ్రిటన్ ఆర్థిక మాంద్యంవైపు అడుగులు వేసింది.అయితే తర్వాత క్రమేపీ కోలుకుని ఈ ఏడాది తొలిత్రైమాసికం నాటికి కొంతమేర వృద్ధిని నమోదుచేసింది. ముఖ్యంగా బ్రిటన్‌లో ఉత్పత్తిరంగ వృద్ధి పూర్తి నిరాశాజనకంగా ఉంది. ఆర్థిక వృద్ధికి ఏదేశంలో అయినా ఇదే మూలం అని ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. ఐఎంఎఫ్ వంటి సంస్థలే జిడిపి వృద్ధి ప్రస్తుత ఆర్థికసంవత్సరానికి 0.7శాతం మాత్రమే ఉంటుందని అంచనా వేసాయంటే కొత్త ప్రభుత్వానికి ఆర్థికరంగాన్ని చక్కదిద్దాల్సిన అవసరం ఎంతో ఉందని చెప్పకతప్పదు. వాస్తవానికి ఎప్పుడైతే బ్రిటన్ బ్రెగ్జిట్ బాట పట్టిందో అప్పటినుంచే అవస్థలు మొదలయ్యాయి. కరోనా కాలంలో మరికొంత పెరిగింది.ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆర్థిక మాంద్యం, సంక్షోభం బ్రిటన్‌ను కూడా తాకాయి. దీనికితోడు వరుసవెంబడి ప్రధానులు మారడం కూడా కొంత రాజకీయ అనిశ్చితికి కూడా దారితీసింది. సుమారు ఐదుగురు ప్రధానమంత్రులు మారిన తర్వాత బ్రిటన్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కీర్ స్టార్మర్ ఆధ్వర్యంలోని లేబర్‌పార్టీ అధికార పగ్గాలు చేపట్టింది.జాతీయ ఆదాయ వృద్ధిపరంగా గత ఏడాది ఎలాంటి వృద్ధినమోదు కాకపోవడంతో మాంద్యం పరిస్థితులనే చవిచూసింది. ప్రస్తుత ఆర్థికవ్యవస్థ మరింత పటిష్టం కావాలంటే ఉత్పత్తి రంగం, నిర్మాణరంగం, హోల్‌సేల్ వాణిజ్యం వంటివి కోలుకోవాల్సి ఉంటుంది. ఇక హోటళ్లు, వాహనరంగంలోను, యంత్రసామగ్రిపరంగా కూడా వృద్ధినమోదుకావాలి. వీటికితోడు బ్రిటన్‌లో అద్దెలుపెరగడం కూడా వృద్ధి తిరోగమనానికి కొంత కారణం అవుతోంది. అలాగే యుకెలో ద్రవ్యోల్బణం కూడా పెరుగుతూ వస్తోంది. ఈ ఏడాది తొలినాళ్లలో నాలుగుశాతంగా నమోదయింది. ఇంగ్లండ్ సెంట్రల్ బ్యాంకు టార్గెట్ రెండుశాతానికి చేరుకోవాలంటే మరింత కసరత్తులు చేయాల్సి ఉంటుంది.ఒకదశలో 11.1 శాతం కూడా చేరిన ద్రవ్యోల్బణం క్రమేపీ తగ్గించగలిగారంటే గత ప్రధాని రిషిసునక్ కార్యాచరణేనని చెప్పాలి. ఆహారద్రవ్యోల్బణం ఈ ఏడాది తొలినాళ్లలో ఉన్న 19.2 శాతం నుంచి క్రమేపీ ఏడుశాతానికి దిగివచ్చింది.ఇప్పుడు అన్నింటికంటే జీతాల సమస్య ఎక్కువగా ఉంది. నిత్యావసరాల ధరలకంటే జీతాలు భారీగా పెరిగాయి. బోనస్‌లు మినహాయించిన వేతానాల వృద్ధి ఆర్థికసంవత్సరం చివరి త్రైమాసికంలో 6.2శాతానికి పెరిగింది. జీతాలు ఇతర చెల్లింపులు వంటివి పక్కనపెడితే ప్రభుత్వ వ్యయం తగ్గించుకోవాల్సిన పరిస్థితులు అలుముకుంటున్నాయి. బ్రెగ్జిట్ అనంతరం ప్రత్యేక ఆర్థిక వ్యవస్థ, ప్రత్యేకవిధివిధానాలు రూపకల్పన చేసుకోవాల్సివస్తోంది. పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం రావాలి. ఇప్పుడిప్పుడే పాలనాపరంగా మార్పులు వచ్చాయి. కొత్తప్రభుత్వం తన సుదీర్ఘ లక్ష్యాలను సాధించేందుకు స్పష్టమైన ప్రణాళికలతో ముందుకువస్తే తప్ప బ్రిటన్‌ప్రజలు ఎంతమాత్రం విశ్వసించరని నిస్సందేహంగా చెప్పగలం. జిడిపి వృద్ధివరుసగా రెండు త్రైమాసికాలపాటు క్షీణిస్తూపోతే ఆర్థికమాంద్యంలోకి వెళుతున్నట్లేనని బ్రిటన్ ఆర్థికవేత్తలు పరిగణిస్తారు. ఈప్రభావం వాణిజ్య, పారిశ్రామిక రంగానికి చేటుతెస్తుందనే చెప్పాలి. ఆర్థిక స్తంభనలు పెరుగుతాయి, ఉద్యోగాల్లో కోత కూడా పెరుగుతుందని ఇట్టే ఊహించగలం. కొవిడ్ మహమ్మారితో బ్రిటన్ 300 ఏళ్లనాటి ఆర్థికసంక్షోభ పరిస్థితులను చవిచూసింది. దీనితో కొన్ని వందల బిలియన్ల పౌండ్లను రుణ సమీకరణ చేసుకుని ఆర్థికవ్యవస్థకు కొంత జవసత్వాలు తెచ్చింది. పరిస్థితులు మారాలంటే కొన్ని సరళీకృత ఆర్థికసంస్కరణలు తప్పవని బ్రిటన్ ఆర్థికవేత్తలు చేస్తున్న సూచనలు లేబర్ పాలకులు గుర్తించకపోతే బ్రిటన్ ఆర్థిక వ్యవస్థ మరింతగా బీటలు వారుతుందనడంలో ఎలాంటి అనుమానంలేదు.

ఉన్న స్థితి నుంచి ఉన్నతస్థితికి ఎదగడానికి ఎన్ని మార్గాలున్నాయో అన్నీ వినియోగించుకోవడమే వివేకం.



మహాత్మాగాంధీ

జీవితాన్ని ఇచ్చిన తల్లిదండ్రులకు, జ్ఞానవంతునిగా చేసిన ఉపాధ్యాయులకు మించిన గౌరవించతగినవారు లేరని తెలుసుకో.



టార్కింగ్టన్

# రైతులకు ఇచ్చిన హామీలు నెరవేరేదెప్పుడు?

డాక్టర్ ఎనుగొండ నాగరాజు నాయుడు

రెండువేల పద్నాలుగులో ప్రధాని కనీస మద్దతు ధర రైతులకు ఇచ్చిన మాట నిలుపుకోనందున, కనీస మద్దతు ధరలు రైతులకు లభించక ప్రభుత్వాల నిర్లక్ష్యం పరంపరతో రైతులు మార్కెట్ శక్తులకు బలైపోతున్నారు. రైతులు మార్కెట్ శక్తుల కోరల్లో చిక్కుకొని తమ రక్తాన్ని ధారపోస్తూ ఓపికతో ఉన్నా పాలకులు పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ధరల యంత్రాంగాన్ని ఎవరు నియంత్రిస్తారు. కార్పొరేట్లు అంటే కార్పొరేట్ల చేతుల్లో రైతులు నలిగిపోతున్నా పాలకులు కార్పొరేట్ జోలికి పోరు. రైతుల ఉత్పత్తులకు మద్దతు ధర లభించకపోవడంతో 1990-91లో వ్యవసాయ రంగం వాటా జిడిపిలో 35శాతం కాగా 2022-23లో 15 శాతానికి పడిపోయింది. వ్యవసాయరంగంపై ఆధారపడిన శ్రామిక జనాభా మాత్రం 60శాతానికి తగ్గలేదు. ఆర్థికాభివృద్ధి జరిగేటప్పుడు శ్రామిక జనాభా సాధారణంగా వ్యవసాయరంగం నుంచి ముందుగా పారిశ్రామిక రంగంవైపు, తరువాత సేవల రంగంవైపు బదలీ జరగాలి. అలా జరగడం లేదు. ఇది ఆర్థిక అభివృద్ధి ప్రక్రియకాదు. ప్రధాన మంత్రి అనేక సందర్భాల్లో దేశంలోని రైతులను ప్రశంసించినప్పటికీ తమ పంటలకు హామీ ధరలు ఉండాలని దీర్ఘకాలంగా చేస్తున్న డిమాండ్ మాత్రం పట్టించుకోవడం లేదు. ప్రపంచంలో ఎక్కడా మార్కెట్లు రైతులకు అధిక ఆదాయాన్ని అందించడం లేదు. ప్రధాన ఆర్థిక వ్యవస్థలో సబ్సిడీ ఆదాయ అంతరాన్ని భర్తీ చేస్తుంది. వ్యవసాయ రాయితీలను అందించడంలో చైనా అగ్రస్థానంలో ఉంది. భారతదేశం మాత్రం వ్యవసాయ మార్కెట్ శక్తుల దయాదాక్షిణ్యాలకు రైతులను వదిలేసింది. కొన్ని అధ్యాయానాలు చెబుతున్నట్లుగా భారతీయ రైతులు అభివృద్ధినిచ్చెనలో అట్టడుగున ఉండటమే కాకుండా దాదాపు పాతికేళ్లుగా యేటా నష్టాలను చవిచూస్తున్నారు. శాశ్వత పేదరికం నుండి రైతులను బయటపడేయడానికి ఏకైక ఆమోదయోగ్యమైనమార్గం వ్యవసాయ ధరలకు హామీ ఇవ్వడం కోసం ఒక చట్టబద్ధత అయిన ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించడం కనీస మద్దతు ధర ఎంఎస్‌పికి హామీ ఇచ్చే చట్టం మార్కెట్లను అస్తవ్యస్తం చేస్తుందని ఎన్డీయే ప్రభుత్వం కొన్నేళ్ల క్రితం సుప్రీంకోర్టు చేసింది. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర చట్టబద్ధత చేయడం ప్రభుత్వానికి ఇష్టం లేదని తెలుస్తున్నది. 1991లో నూతన ఆర్థిక విధానాన్ని చేపట్టిన తర్వాత వ్యవసాయ రంగం నుండి శ్రామికులు పారిశ్రామిక రంగానికి బదలీ అవుతారని భావించడం జరిగింది. అలాగే గ్లోబలైజేషన్ వలన వ్యవసాయ ఉత్పత్తులు విదేశీ మార్కెట్లోకి వెళ్లడం వలన రైతులు లాభపడతారని భావించడం జరిగింది. 30 సంవత్సరాలు గడిచిపోయాయి. ప్రపంచ



వాణిజ్య సంస్థ ఒప్పందాల ప్రకారం మన వ్యవసాయ ఉత్పత్తులు ఎగుమతులకు ఆటంకం ఏర్పడుతున్నది.ఎటు చూసినా సరళీకృత ఆర్థిక విధానాల వలన మార్కెట్ శక్తులు మాత్రమే లాభపడుతున్నారు. రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వాలని చట్టబద్ధత కల్పించాలని రైతులు అడుగుతున్నా కేంద్ర ప్రభుత్వం ససేమిరా ఒప్పుకోవడం లేదు. కనీస మద్దతు ధర చట్టబద్ధత కోసం ఎంతోమంది రైతులు ప్రాణ త్యాగం కూడా చేశారు. గత మూడు దశాబ్దాలలో మూడు లక్షల మంది రైతులు ఆత్మహత్యచేసుకోవడం ఎవరిపాపం? ప్రపంచ వాణిజ్య సంస్థ నుంచి భారత్ బయటకు రావాలని పెట్టుబడిదారి దేశాలతో స్వేచ్ఛ, వాణిజ్య ఒప్పందాలనురద్దు చేయాలని రైతులు ఉద్యమ బాట పట్టినారు. ఎంతసేపు వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించాలని మార్కెట్ శక్తుల ఆధీనంలో రైతులను ఉంచేందుకు ప్రయత్నించడం వలన అన్నదాతకు ఆత్మహత్య అనివారమైనది. ఇలాగైతే భవిష్యత్తులో ఆహార కొరత తప్పదు. ఐక్యరాజ్యసమితి మొదలుకొని ప్రపంచ వాణిజ్య సంస్థ వరకు అంతర్జాతీయ సంస్థలన్నీ పెట్టుబడిదారీ దేశాల ఆధిపత్యంలో ఉన్నందు వలన అభివృద్ధి చెందుతున్న దేశాలలో అనేక రంగాలు అభివృద్ధి చెందలేకపోతున్నాయి. జీవనోపాధి కోసం ఏదైనా పనిని ఎంచుకున్నా ఏ రంగం వారైనా పనికి తగ్గ ఫలితం అందాలని కోరుకుంటారు. పరిశ్రమల యజమానులు అన్నీ ఖర్చులను లెక్కించి ఉత్పత్తి చేసిన సరుకుల ధరలు నిర్ణయించి మార్కెట్‌కు సరఫరా చేస్తారు. వ్యాపారులు కూడా తాము పెట్టిన పెట్టుబడిపై లాభం రావాలని కోరుకుంటారు. కానీ రైతులు పండించే పంటలకు ఇతర గ్రామీణ ప్రజలు అందించే కూరగాయలు, పండ్లు, పాలు గుడ్లు, మాంసం చేపలు వంటి ఉత్పత్తులకు ఆదివాసీలు సేకరించి అటవీ ఉత్పత్తులకు మాత్రం లాభం రాకపోగా నష్టపోతున్న స్థితి మనదేశంలో మాత్రమే ఉంది. గ్రామీణ ప్రజల అసంఘటితంగా ఉండడం బేరమాడే శక్తి లేకపోవడం ఇందుకు కొంత కారణమైన, రాజ్యాంగపరంగా బాధ్యత ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న తప్పుడు విధానాలు వ్యవసాయ కుటుంబాల ఈ దుస్థితికి ప్రధాన కారణం. వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ కమిటీ సిఫార్సులు వ్యవసాయ కుటుంబాల సంక్షోభాన్ని లోతుగా అధ్యయనం చేసిన ఈ కమిషన్ 2006లో ఇచ్చిన నివేదికలో అనేక అంశాలు ఉన్నాయి. రైతులు పండించే పంటల సమగ్ర ఉత్పత్తి ఖర్చులకు 50శాతం లాభం కలిపి కనీస మద్దతుధరలను ప్రకటించాలని సిఫార్సు మాత్రమే రైతు కుటుంబాలకు భరోసా ఇచ్చింది. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని 2012లో గుజరాత్‌ముఖ్యమంత్రి మోడీ అప్పటి యూపిఏ నాయకత్వంలోని కేంద్రప్రభుత్వానికి ఒక నివేదిక ఇచ్చారు. బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేస్తామని కూడా 2014ఎన్నికల సందర్భంగా ఆపార్టీ హామీ ఇచ్చింది.కానీ కేంద్రప్రభుత్వం అమలు చేయకపోవడం వల్ల రైతులు లక్షల కోట్లరూపాయలు నష్టపోతూనే ఉన్నారు. ఫలితంగా భారత్ రైతులు కడుపేదరికంలో ఉన్నారు. ●

# ప్రజావాక్కు



## జగన్ వ్యాఖ్యలు సరికాదు!

**కడుపు** మండిన తన అభిమానులే తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి చేశారంటూ పులివెందుల ఎమ్మెల్యే వైఎస్.జగన్‌బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం హింసను సమర్థించడం, ప్రోత్సహించడమే. కొద్దికాలం క్రితం ఎన్నికల రోజుమాచర్లలో తన పార్టీనేత ఈవిఎంలను ధ్వంసం చేయడాన్ని కూడా జగన్ సమర్థించారు. ఇక నేతలే ఇలా హింసను సమర్థిస్తూపోతే చట్టాలను ఎవరు గౌరవిస్తారు? ఈ పోకడలు ప్రజాస్వామ్య వ్యవస్థలపై బాహాట దాడిగా భావించాలి. బెయిల్ మీద ఉన్న వ్యక్తి సమాజంలో ఇలా హింసనుప్రోత్సహించడం మేధావులు ఖండించకపోవడం దురదృష్టకరం. ఈ విషయంలో పాలకులు ఉదాసీనంగా ఉండటం కూడాప్రజాస్వామ్య విలువలను విస్మరించడమే అవుతుంది. ఈ పోకడలపై చట్టపరమైన చర్యలు తీసుకోకుంటే అది పాలకుల అసమర్థతగా భావించాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

## గ్రామీణ రోడ్లను బాగు చేయాలి

**అనేక** గ్రామాల్లో రోడ్లు గుంతల మయంగా మారి వాహనదారులుప్రమాదాల బారినపడే విధంగా ఉన్నాయి. గ్రామాల నుండి మండల కేంద్రాలకు వెళ్లేదారులు కూడా గుంతల మయంగా తయారయ్యాయి. వర్షాకాలం నేపథ్యంలో ఈ రోడ్లలోప్రయాణించే వారికిప్రమాదాలుజరిగే అవకాశముంది. ఉద్యోగులు, గ్రామ ప్రజలు నిత్యం అనేకపనుల కోసంరోజూ ఈరోడ్లపై ప్రయాణించాల్సి ఉంటుంది. గ్రామీణ రోడ్లను వెంటనే బాగుచేయాలి లేదా కనీస ప్యాచ్‌వర్క్ చేయాలి.

-టి. యోగేందర్, మిర్యాలగూడ, నల్గొండజిల్లా

## ఫీజులపై నియంత్రణ ఏది?

**వేసవి** సెలవుల అనంతరం పాఠశాలలు ప్రారంభమయ్యాయి. మండల కేంద్రాలు, పట్టణాలు అనే తేడా లేకుండా అన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఫీజుల మోత మోగిస్తున్నాయి.ప్లేక్లాస్‌నుంచి అడ్మిషన్ ఫీజులు వసూలు చేస్తున్నారు. రవాణా, పుస్తకాలు, యూనిఫామ్, బూట్లు, బెల్టు, టైల పేరిట భారీగా నగదు వసూలు చేస్తున్నారు. తమ పిల్లల్ని కార్పొరేట్ పాఠశాలల్లో చదివిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని ఆశపడుతున్న తల్లిదండ్రుల జేబులకు చిల్లులు పడుతున్నాయి. డిమాండ్‌ను బట్టి యేటా ఇష్టారీతిన 20 శాతం వరకు ఫీజులను పెంచేస్తున్నారు.

-సి. చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## మనిషి మనసంతా స్వార్థమే!

**పుణ్యమంతా** నాకే దక్కాలి. పక్కవాడికి దక్కకూడదని భక్తిలో కూడాస్వార్థమే. ఆడంబరమైన అలంకారాలు, ఘనమైన పూజా ద్రవ్యాలు, స్వార్థపూరితమైన కోరికలే నేడు భగవంతుని అర్చనలో ప్రధాన పాత్రపోషిస్తున్నాయి.ఉదయం వికసించి సాయంత్రానికి వాడిపోయే రంగురంగుల పువ్వులను సమర్పిస్తారు. కాని స్వామిపట్ల శ్రద్ధ, ఏకాగ్రత అనేపుష్పాలను సమర్పించలేకపోతున్నారు.చిత్తశుద్ధిలేని పూజలు వ్యర్థమని తెలిసినా పెడచెవిన పెడుతున్నారు. ఒక్క తులసి దళాన్ని భక్తితో సమర్పించి పతిని దక్కించుకొన్న రుక్మిణీదేవి కథను భక్తులు జ్ఞప్తికి తెచ్చుకోవాలి. భక్తితో కూడిన ప్రేమ జీవితానికి నిండుదనాన్ని ఇస్తుంది. దైవానికి నిత్యం హృదయ కుసుమాన్ని సమర్పించాలి. నిస్వార్థ చింతనతో పూజించాలి.

- కాయల నాగేంద్ర, హైదరాబాద్

## నాణ్యతలేని విద్యాప్రమాణాలు

**తెలుగు రాష్ట్రాల్లో** ఉన్న పలు యూనివర్సిటీలు అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నాయి. కేటాయిస్తున్న నిధులు సరిపోక, రెగ్యులర్ ఫ్యాకల్టీ లేక విశ్వవిద్యాలయాలు విలవిల్లాడుతున్నాయి. కొన్ని వర్సిటీలలో ఇంచార్జి విసిలతో, కాంట్రాక్ట్ అధ్యాపకులతో నెట్టుకొచ్చేస్తున్నారు. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు యూనివర్సిటీల సమస్యలు పరిష్కారం చేసి వాటిని అభివృద్ధి దిశగా నడిపించాలని అశేష విద్యార్థిలోకం కోరుతోంది. అధ్యాపకుల నియామకాలు చేపట్టకపోవడం,రిసెర్చ్ గ్రాంట్స్ విడుదల చేయకపోవడంతో పరిశోధనలు పక్కదారి పట్టాయి.అభివృద్ధి,నాణ్యత లేక ప్రమాణాలు దిగజారిపోయి ర్యాంకింగులలో పడిపోతున్నాయి. ఫలితంగా క్యాంపస్ రిక్రూట్మెంట్లలో కూడా మన ఉన్నత విద్యా సంస్థలు క్రమంగా వెనుకపడిపోతుండడం దురదృష్టకరం.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## వికలాంగులకు ప్రాధాన్యత కల్పించాలి

**తెలంగాణ** రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలలో 9210 బోధన సిబ్బందిని ఈ వారంలో నియమించనున్నది. నియామకాలలో వికలాంగులు కోరుకున్న ప్రాంతాలకు ప్రాధాన్యత కల్పించాలి. 2016 వికలాంగుల చట్టం ప్రకారం ప్రాధాన్యత కల్పించాలి. రవాణా సౌకర్యం, వైద్యం, నివాస సౌకర్యం, పిల్లల చదువుల విషయంలో వికలాంగులకు గురుకులాలలో కోరుకున్న ప్రాంతాలలో మొదటి ప్రాధాన్యత కల్పించాలి. ఆ తర్వాత మహిళలకు ఇతరులకు అవకాశం కల్పించాలి.

-ఆర్. రవీందర్, జనగాం

# నవ్యాంధ్రలో ప్రాభవం కోల్పోతున్న బిసిలు!

కైలసాని శివప్రసాద్

నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెనుకబడిన తరగతులకు చెందిన కులాల ప్రజల పరిస్థితి అగమ్యగోచరంగా తయారయ్యింది. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా బిసిల పరిస్థితి నానాటికీ దిగజారిపోతుండడం బాధాకరం. రాజకీయ పార్టీలన్నీ బిసిలను ఓటర్లుగానే చూస్తున్నట్లు ప్రస్తుతం రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల వారి పరిస్థితి చూస్తే సామాన్య మానవునికి సైతం అర్థమవుతుంది. అందులో బిసిల పార్టీగా చెప్పుకునే తెలుగుదేశం పార్టీకి మినహాయింపు లేదనేది నిర్వివాదాంశం. తెలుగుదేశం పార్టీ ప్రారంభించిన నాటి నుంచి నేటివరకు గత నలభై రెండు సంవత్సరాలుగా ఎన్నో వ్యయప్రయాసలకు లోనవుతూ కష్టనష్టాలకు వెరవకుండా బిసిలంతా మూకుమ్మడిగా సైకిల్ తొక్కుతున్న విషయం జగమెరిగిన సత్యం. నాటి నుంచి నేటి వరకు దేశ రాజకీయాలను శాసించే స్థాయికి తెలుగుదేశం పార్టీ చేరుకోవడం వెనుక ఉండే బలీయమైన శక్తి బిసిలే అని కచ్చితంగా చెప్పవచ్చు.అందువలనే తెలుగుదేశం పార్టీని బిసిల పార్టీగా సంబోధిస్తారు. అందుకు తగ్గట్టుగానే నందమూరి తారక రామారావు తన పాలనా సమయంలో బిసిలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికపరంగా బలపడేందుకు అనేక నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టడం విశేషం. తెలుగుదేశం పార్టీ పగ్గాలు 1995లో నారా చంద్రబాబు నాయుడు చేపట్టారు. అప్పటి నుంచి కూడా బిసిలు గతంలో వలే తెలుగుదేశం పార్టీకి అండగా నిలబడ్డారు. పర్యవసానంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా బిసిలు అప్పట్లో ఒక వెలుగు వెలిగారు. ఆ సమయంలో బిసిలు అన్ని విషయాలలో ముందువరుసలో ఉండేవారు. 2004 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓటమి పొంది సుమారు పది సంవత్సరాల పాటు అధికారానికి దూరంగా ఉండింది. ఆ సమయంలో జరిగిన 2004, 2009 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గౌరవప్రదమైన ఓటింగ్ శాతం, శాసనసభా స్థానాలు సంపాదించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బిసిలు అత్యధికంగా తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వడమే దానికి ప్రధాన కారణం అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 2014లో రెండుగా విడిపోయింది. ఆ సమయంలో నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జరి గిన ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ బిసి డిక్లరేషన్ ప్రకటించి సంచలనం సృష్టించింది. బిసి డిక్లరేషన్‌తో పాటు చేనేత డిక్లరేషన్ కూడా టిడిపి ప్రకటించడం గొప్ప పరిణామం. రాష్ట్రంలో 52శాతం పైగా ఉన్న బిసిలు అందరూ ఏకతాటికి వచ్చి బిసి డిక్లరేషన్‌కు తద్వారా టిడిపికి తమ సంపూర్ణ మద్దతు తెలపడం గమనార్హం. పది సంవత్సరాల తరువాత గొప్ప మెజారిటితో ఆ ఎన్నికల్లో విజయం సాధించి టిడిపి, బిజెపి కూటమి అధికారంలోకి వచ్చింది. అప్పట్లో బిసి డిక్లరేషన్, చేనేత డిక్లరేషన్ ద్వారాబిసిలకు శాసనసభ ఎన్నికల్లో 100 స్థానాలు కేటాయించడం, మహిళలకు చట్టసభల్లో కేంద్రప్రభుత్వం కల్పించే రిజర్వేషన్లలో 33 శాతం బిసి మహిళలకు కేటాయించేటట్లు కృషి చేయడం, స్థానిక సంస్థలలో బిసిలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించడం, గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఉన్న అన్ని ప్రభుత్వ నామినేటెడ్ పోస్టులలో బిసిలకు 33శాతం కేటాయించడం, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లు, పాలక మండలిలలో బిసిలకు 33 శాతం కేటాయించడం, బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు, ప్రత్యేక సదుపాయాలు కల్పించడం, బిసి విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్‌తో పాటు కొత్త రెసిడెన్షియల్ విద్యాసంస్థలు ఏర్పాటు చేయడం, కులవృత్తుల వారిని ప్రోత్సహించి వారికి వృత్తి సముదాయాలు ఏర్పాటు చేయడం, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటులో బిసిలకు సబ్సిడీలు కల్పించడం, చేనేత బడ్జెట్ సంవత్సరానికి వెయ్యి కోట్ల వంతున అయిదు సంవత్సరాలకు అయిదు వేలకోట్లు కేటాయించి రుణాలు మాఫీ చేయడం, నేత కార్మికులకు ఉచిత బీమా కల్పించడం, వృద్ధ చేనేత కార్మికులకు ధర్మవరం, చీరాలలో వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేయడం వంటి అనేక ప్రధాన హామీలు తెలుగుదేశం పార్టీ ఇచ్చింది. ఈ హామీల లో కేవలం ఒకటి, రెండు మాత్రమే అప్పట్లో తెలు గుదేశం పార్టీప్రభుత్వం అమలుచేసింది. మిగిలిన హామీలన్నీ టిడిపి ప్రభుత్వం అటకెక్కించడం శోచనీయం. కేంద్ర పరిధి లోని బిసిల అంశాలపై అప్పట్లో అనేక హామీలిచ్చిన టిడిపి, ఆ సమయంలో కేంద్రంలో భాగస్వామిగా ఉండికూడా ఆ హామీల అమలు కొరకు ప్రయత్నించిన దాఖలాలు లేవు. రాష్ట్ర విభజన జరగడం శక్తివంతమైన పాతతరం బిసి నాయకులు అనేక కారణాలతో పార్టీకి దూరమవడంతో ఇటువంటి హామీల గురించి, బిసిల సమస్యల గురించి అధిష్టానంపై ఒత్తిడి తెచ్చే వెనుకబడిన తరగతులకు చెందిన నాయకులే ప్రస్తు తం పార్టీలో కరువయ్యారు. ఒకరిద్దరు పాతతరం నాయకులు పార్టీలోఉన్నా వారు బిసిలసమస్యల పరిష్కా రానికి నామమాత్రంగానైనా కృషి చేయడం లేదు. వారంతా బిసి కార్డుతో పదవులు పొందుతూ వారికి,వారి కుటుంబ సభ్యులకు, వారి బంధువులకు పదవులు పొందేందుకే కృషి చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ పాతతరం నాయకులకు, వారి కుటుంబ సభ్యులకు, బంధువులకు మాత్రమే పదవులు, ఎన్నికల్లో టికెట్లు కేటాయిస్తూ కొత్త తరం బిసినాయకులను తయారు చేయడం స్పష్టంగా కనిపిస్తుంది. ఒకరిద్దరు బిసి నాయకులు కొత్తగా పార్టీలో తెరపైకి వచ్చినావారు ఆర్థికంగా బలీయమైన వ్యాపారవేత్తలు కావడంతో వారు కులవృత్తులు చేసుకునే బిసిలకు ఏమాత్రం న్యాయం చేయలేకున్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం రాజ్యసభ,శాసనమండలి, నామినేటెడ్ పదవులలో బిసిలకు తగిన ప్రాధాన్యత ఇచ్చిందనడంలో ఎటువంటి సందేహం లేదు. అదే సమయంలో 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వాటికి నిధులు ఇవ్వకుండా మునుపటి బిసికార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసి కులవృత్తుల వారిని అనేక ఇబ్బందులకు గురిచేశారనే అపవాదు జగన్ మూటగట్టుకు న్నారు. స్థానిక సంస్థలలో కూడా బిసిల రిజర్వేషన్లకు జగన్ కోత కోసారనే వార్తలుబలంగా వ్యాపించాయి. 2024 ఎన్నికల్లో టిడిపి, జనసేన,బిజెపిల కూటమి అఖండ మెజారిటితో ఘన విజయం సాధించి రాష్ట్రంలో తిరిగి అధికారం పొందింది. పార్టీ ప్రారంభంనుంచి గత నాలుగు దశాబ్దాలుగా నిరంత రాయంగా పార్టీజెండా మోస్తున్న వెనుకబడిన తరగతుల వారిజీవన ప్రమాణాలు పెంచడంతోపాటు వారిని రాజకీయంగా,సామాజికంగా, ఆర్థికంగా బలపడేటట్లు చేయవలసిన బాధ్యత తెలుగుదేశం పార్టీ అధినేతపై ఉంది. కనుక నారాచంద్రబాబునాయుడు ఇప్పుడైనా గతంలో తాము ఇచ్చిన హామీల అమలుకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర పరిధిలోని బిసిలకు సంబంధించిన అంశాలను నెరవేర్చేందుకు కృషి చేసి వెనుకబడిన కులాల జీవితాలలో వెలుగులు నింపాలి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ఆరు వందేభారత్ రైళ్లను ప్రారంభించిన ప్రధాని మోడీ



**రాంచి, సెప్టెంబరు 15:** వందేభారత్‌రైళ్లనుప్రధాని నరేంద్రమోడీ ఆదివారం వర్చువల్‌గా జెండా ఊపి ప్రారంభించారు. ఈ రైళ్లు టాటానగర్ పాట్నా, బ్రహ్మపూర్ టాటానగర్, రూర్కెలా హౌరా, దేవ్‌ఘర్ వారణాసి, భాగల్పూర్ హౌరా, గయా హౌరా వంటి ఆరు కొత్తమార్గాల్లో ప్రయాణీకులకు సేవలు అందిస్తాయి. ఈ వందేభారత్‌రైళ్లు గంటకు 160 కిలోమీటర్ల వేగంతోప్రయాణిస్తాయని రైల్వే మంత్రిత్వశాఖ తెలిపింది. 24 రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల్లో నిత్యం 120 ట్రిప్పులతో ఇవి ప్రయాణీకులకు సేవలందిస్తున్నాయని తెలిపింది. ఈక్రమంలో వివిధ రైల్వే ప్రాజెక్టులకు మోడీ శంకుస్థాపనచేసి జాతికి అంకితంచేసారు. జార్ఖండ్‌లోని టాటా నగర్‌లో 20వేల మంది ప్రధాన్‌మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ లబ్దిదారులకు 660 కోట్లు మంజూరుచేస్తున్నట్లుప్రకటించారు. కొత్తరైళ్లు అందుబాటులోకి రావడంతోప్రయాణీకులు జార్ఖండ్‌లోని దేవ్‌ఘర్, బైద్యనాథ్‌ధామ్, యుపిలోని వార ణాసి, కాశీ విశ్వ నాథ్ ఆలయం, కాళీ ఘాట్, బెం గాల్ లోని బేలూర్ మఠం పుణ్యక్షేత్రా లకు సులువుగా ప్రయాణించవచ్చని రైల్వే మంత్రి తెలిపారు. అలాగే ధన్‌బాద్‌లోని బొగ్గు, గనులపరిశ్రమలు, కోల్‌కత్తాలోని జూట్‌పరిశ్రమలు, దుర్గాపూర్‌లో ఇనుము ఉక్కు అనుబంధ రంగాలకు ఇవి ప్రోత్సా హకరంగా ఉంటాయన్నారు. ఈ రైళ్లను ప్రారంభించడానికి మోడీ జార్ఖండ్‌కువెళ్లాల్సి ఉంది. కానీ ప్రతికూల వాతావరణపరిస్థితుల కారణంగా ప్రయాణం రద్దుచేసుకోవడంతో ఈకార్యక్రమం వర్చువల్‌గా ప్రారంభించారు. కొత్తరైళ్లలో తెలుగురాష్ట్రాలకు కూడా రెండు వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌రైళ్లు అందుబాటులోకి వస్తాయి. ఈనెల 16న అహ్మదాబాద్‌నుంచి ప్రధానిమోడీ వర్చువల్‌గా ప్రారంభిస్తారు. రెండురైళ్లలో ఒకటి తెలంగాణ లోని హైదరాబాద్ నుంచి మహారాష్ట్రలోని నాగ్‌పూర్, మరోటి ఏపిలోని విశాఖపట్టణం నుంచి ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్‌మధ్య రాకపోకలు సాగిస్తాయి.



# మహిళా న్యాయమూర్తులు కఠినంగా వ్యవహరించాలి

రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ హిమా కోహ్లీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** మహిళా న్యాయమూర్తులు మరింత కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పదవీ విరమణచేసిన జస్టిస్ హిమా కోహ్లీ అన్నారు. మహిళా న్యాయమూర్తులు సైతం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. కుటుంబ న్యాయస్థానాలకు, శిశుసంక్షేమం మొదలైన వాటికి మహిళా న్యాయమూర్తులే ఎందుకు నడపాలని ఆమె ప్రశ్నించారు. అన్ని విభాగాల్లో వారు కొనసాగేటట్లు చూసుకోవాలన్నారు. బెంచ్ ఏర్పాటులో లింగ వివక్ష హేయమైనదని అన్నారు. తొలితరం న్యాయమూర్తులకు కార్యాలయాలు, వనరులు మౌలిక వసతులు సైతం లేక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారన్నారు. ఒక మహిళ న్యాయవాద వృత్తిని ఎంచుకోవడమే సవాళ్లతో కూడిన పనిగా జస్టిస్ హిమాకోహ్లీ అన్నారు. జ్యుడిషియల్ ఆఫీసర్‌గా బెంచ్‌కు వెళ్లడం సులభమేనని కానీ బార్‌నుంచి బెంచ్‌కి వెళ్లడం కష్టమన్నారు. తన న్యాయవాద వృత్తిలో తోటి ఉద్యోగులతో ఎప్పుడూ ఇబ్బంది రాలేదన్నారు. న్యాయమూర్తులు మనస్సాక్షిని మాత్రమే వింటారని ప్రజలు సర్వోన్నత న్యాయస్థానంపై నమ్మకం ఉంచాలని కోరారు. వర్చువల్ హియరింగ్ ద్వారా కేసులు వినడంతో న్యాయం నేరుగా సామాన్యులకు చేరుతుందని ఈసందర్భంగా ఆమె ప్రశంసించారు. ఇక జస్టిస్ హిమా కోహ్లీ ఢిల్లీ హైకోర్టులో తొలి మహిళా న్యాయమూర్తిగా విధులు నిర్వర్తించారు. సుప్రీంకోర్టులో తొమ్మిదవ మహిళా న్యాయమూర్తిగా కొనసాగారు. సెప్టెంబరు ఒకటవ తేదీ ఆమె పదవీ విరమణ చేసారు.



# చనిపోయిన అధికారికి ప్రధాని బందోబస్తు డ్యూటీ!

## ఒడిశాలో అధికారుల వింత నిర్వాకం

**భువనేశ్వర్, సెప్టెంబరు 15:** ఒడిశాలో ఒక పోలీస్ ఉన్నతాధికారి తీవ్ర అనారోగ్యంతో గత ఏడాదే కన్నుమూసారు. అయితే తాజాగా ప్రభుత్వం ఆయనకుఒక విధినిర్వహణను అప్పగించింది. ప్రధాని పర్యటన సందర్భంగా జనాలను నియంత్రించేందుకు ఏర్పాటుచేసినఅ ధికారుల బృందంలో ఆయన పేరును చేర్చింది. ఒడిశా ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల కాపీ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. దీనిపై ఒడిశా విపక్ష నేతలు మండిపడుతున్నారు. పాపం చనిపోయిన ఆకూడా సదరు అధికారిని ఈ డబుల్ ఇంజిన్ సర్కారు వదలడంలేదని బిజూ జనతాదళ్ సోషల్‌మీడియా హెడ్‌ప్రకాశ్ మొహాపాత్ర వ్యంగ్యంగా ట్వీట్‌చేసారు. ఈనెల 17న ప్రధాని నరేంద్రమోడీ ఒడిశాలో పర్యటించనున్నారు. ఈ క్రమంలో క్రౌడ్‌మేనేజింగ్ కోసం ఒడిశా సర్కారు ఉన్నతాధికారులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేసింది. 50 మంది అధికారులకు ఒడిశా కంప్యూటర్ అప్లికేషన్ సెంటర్ ఒసిఎసిలో డ్యూటీవేసింది. ఇందులో ప్రభోద్ కుమార్ రౌత్ అనే ఓఎస్ అధికారిపేరు ఉండటం విమర్శలకు తావిచ్చింది. ఈప్రభోత్‌కుమార్ గత ఏడాది అనారోగ్యంతో చనిపోవడమే దీనికి కారణం. ఓ చనిపోయిన అధికారికి డ్యూటీ వేయడమేంటని ప్రతిపక్ష బిజూ జనతాదళ్‌నేతలు తీవ్రంగా విమర్శించారు. డబుల్ ఇంజిన్ గవర్నమెంట్‌లో అధికారులు చనిపోయినా కూడా డ్యూటీ చేయాల్సిందే అంటూ వ్యంగ్యంగా పోస్టులు పెడుతున్నారు. ఒడిశా సర్కారు వెంటనే మేలుకుని తప్పు సరిచేసింది. ప్రభోద్‌కుమార్ స్థానంలో సుబ్రత్‌కుమార్ జెనా అనే అధికారి పేరును చేర్చి మరో ఉత్తర్వుల కాపీ విడుదల చేసింది.




# ప్రిన్సిపల్ డైరెక్షన్‌లోనే హత్యాచారం కేసులో పోలీస్ దర్యాప్తు

## కోర్టుకు నివేదించిన సిబిఐ

**కోల్‌కత్తా, సెప్టెంబరు 15:** కోల్‌కత్తా హత్యాచారం కేసులో ఆర్జీకర్ వైద్యకళాశాల మాజీ ప్రిన్సిపల్ సందీప్‌ఘోష్‌తోపాటు తాలా పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జి అభిజిత్ మోండల్‌ను సిబిఐ అరెస్టుచేసి ఆదివారం స్థానిక కోర్టులో హాజరుపరిచారు. ఘటన వెలుగుచూసిన అనంతరం ఇద్దరూ ఒకరితో ఒకరు టచ్‌లో ఉన్నారని, ఈకేసులో ఎలా ముందుకెళ్లాలో మండల్‌కు సందీప్ సూచనలు చేసినట్లు కోర్టులో సిబిఐ తెలిపింది. ఆగస్టు 9 ఉదయం పదిగంటలప్రాంతంలో వైద్యురాలి మృతిగురించి పోలీస్ అధికారికి సమాచారం అందింది. అయితే రాత్రి 11 గంటలసమయంలో ఎఫ్ఐఆర్‌నమోదుచేసారు. ఘోష్ మండల్‌లు కలిసి నేరాన్ని తక్కువచేసి చూపడంతోపాటు దాన్ని కప్పిపుచ్చేందుకు యత్నించారు. హత్యాచారం కేసు కాబట్టి దీన్ని పోలీసులు సుమోటోగా పరిగణించాల్సి ఉందని కోర్టులో సిబిఐ తెలిపింది. ఇద్దరినీ మూడు రోజులు పోలీసు కస్టడీకి కోరతామని అధికారి ఒకరు తెలిపారు. ఆర్థిక అవకతవకలపై ఇప్పటికే సందీప్ ఘోష్‌ను సిబిఐ అరెస్టుచేసింది. ప్రస్తుతం ఆయన జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నారు. తాజాగా సాక్ష్యాలను తారుమారు చేసారన్నఅభియోగాలు ఆయనపై నమోదయ్యాయి. హత్యాచార ఘటనకు సంబంధించి ఎఫ్ఐఆర్ నమోదులో జాప్యం విచారణలో సరైన సమాధానాలు చెప్పకపోవడం వంటి కారణాలతో మండల్‌ను అరెస్టుచేసినట్లు తెలిపారు. ఈకేసులో ఇప్పటివరకూ ప్రధాన నిందితుడు సంజయ్‌తోపాటు ప్రిన్సిపల్, ఎస్‌హెచ్ఒలు ముగ్గురిని సిబిఐ అరెస్టు చేసింది.

# భార్యకు సిఎం కుర్చీకోసమే కేజ్రీవాల్ డ్రామా..

## బిజెపి నేతలు మంజీందర్‌సింగ్ షిర్సా, ప్రదీప్‌భండారీల ధ్వజం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** రెండురోజుల్లో సీఎం పదవికి రాజీనామాచేస్తానని ఢిల్లీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్ ప్రకటించడంపై భారతీయ జనతాపార్టీ స్పందించింది. సుప్రీంకోర్టు ఉత్తర్వుల కారణంగా కేజ్రీవాల్ పదవికి రాజీనామా చేయాల్సి వచ్చిందని, తన భార్య సునీతా కేజ్రీవాల్‌ను సీఎం కుర్చీలో కూర్చోబెట్టేందుకే కేజ్రీవాల్ ఈ డ్రామాలు ఆడుతున్నారని బిజెపి నాయకుడు మంజీందర్‌సింగ్ షిర్సా అన్నారు. పార్టీనేతలను ఒప్పించేందుకు కేజ్రీవాల్ రెండు రోజులు సమయం అడిగారని మంజీందర్ అన్నారు. ఇవన్నీ కేజ్రీవాల్‌డ్రామాలేనన్నారు. రెండురోజుల తర్వాత రాజీనామాచేసి ప్రజల తీర్పురాగానే మళ్లీ సీఎం అవుతానని అరవింద్ కేజ్రీవాల్ చేసిన ప్రకటన త్యాగం కాదని, సీఎం స్థానంలో ఎటువంటి అధికారికఫైళ్లపై సంతకాలుచేయకూడదని సుప్రీం ఉత్తర్వుల్లో ఉందని అందుకే ఆయన రాజీనామాచేయాల్సి వస్తోందని ఎద్దేవాచేసారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు కేజ్రీవాల్ జైలు లేదా బెయిలు అని ప్రజల్లోకి వెళ్లే వారు మొత్తం అన్ని లోక్‌సభ స్థానాల్లో ఓడించి జైలుకు పంపించారని గుర్తుచేసారు. ఢిల్లీప్రజలకు తన అవినీతిగురించి తెలిసి పోయిందని గ్రహించిన కేజ్రీవాల్ ఇపుడు రాజీనామా స్టంట్లుచేస్తున్నారని బిజెపి అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి పేర్కొన్నారు. ప్రజల మద్దతు కూడగట్టుకోవడానికి ఆయన పీఆర్ స్టంట్ చేస్తున్నారని అన్నారు. ఆప్ అంటేనే అవినీతి పార్టీ అని తేలిపోయిందని ఢిల్లీ ఎన్నికల్లో తనకు ఓట్లువేయరని తెలుసుకుని కేజ్రీవాల్ ఆయనస్థానంలో మరొకరిని కూర్చోబెట్టి తెరవెనుక పాలనకు కసరత్తులుచేస్తున్నారని ప్రదీప్ మండిపడ్డారు. ఆప్‌సీనియర్ నాయకుడు రాఘవ్‌చద్దా స్పందిస్తూ కేజ్రీవాల్ తన నిజాయితీని నిరూపించుకోడానికి అగ్నిపరీక్షను ఎదుర్కోనేందుకు సిద్ధం అయ్యారని అన్నారు. ఢిల్లీప్రజలు ఆప్‌కు ఓటువేసి ఆయనలోని నిజాయితీని రుజువుచేస్తారని ఆయన ఆకాంక్షించారు.

# సెక్యూరిటీని దాటుకుని సిఎం సిద్ధరామయ్యను కలిసేందుకు యువకుడి యత్నం

## వెంటనే అప్రమత్తం అయి పోలీసులకు అప్పగించిన భద్రతాధికారులు



**బెంగళూరు, సెప్టెంబరు 15:** అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న సీఎంవద్దకు గ్యాలరీలోనుంచి ఒక యువకుడు దూసుకురావడాన్ని గమనించిన సీఎం సెక్యూరిటీ వెంటనే అప్రమత్తం అయి ఆ యువకుడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ముఖ్యమంత్రిని కలుస్తాడని భావిస్తున్న తరుణంలోనే హటాత్తుగా పోలీసులు లంఘించి పట్టుకున్నారు. కనక్‌పుర ప్రాంతంలోని తాల్లత్‌పురా ప్రాంతానికి చెందిన మహాదేవగా పోలీసులు గుర్తించారు. సిద్ధరామయ్యకు విపరీతమైన అభిమాని అని, తన అభిమాననాయకుడికి ఒక శాలువాను బహూకరించేందుకు తాను స్వయంగా ఇవ్వాలన్న ఆశతో ఈ దుందుడుకు చర్యకు పాల్పడినట్లు తేలింది. పోలీసులు మహదేవను కస్టడీలోకి తీసుకుని ఆతని వివరాలను ఆరాతీస్తున్నారు. ఇదే వేదికపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మాట్లాడుతూ తమ ప్రభుత్వం ప్రజాస్వామ్య పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తుందని, కానీ నేటి తరుణంలో ప్రజాస్వామ్య విలువలకు ముప్పు ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తంచేసారు. అందరం సమిష్టిగా కలిసి కర్ణాటక ఒక శాంతియుత రాష్ట్రంగా దేశప్రజలు భావించేలా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని 31 జిల్లాలను కలుపుతూ 2500 కిలోమీటర్ల పొడవైన మానవహారం నిర్మించారు. ప్రపంచంలోనే అతిపెద్ద పొడవైన మానవహారంగా గుర్తింపువచ్చింది. ఈ మానవహారం సమానత్వం, సమైక్యత, సోదరసమానత్వానికి ప్రతీక అని ముఖ్యమంత్రి ప్రకటించారు. విధాన సౌధ ఎదుట ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతోపాటు సీనియర్ మంత్రులు కూడా ఈ మానవహారంలో పాల్గొన్నారు.



# పూంఛ్ జిల్లాలో టాప్ కమాండర్‌ను చుట్టుముట్టిన కమాండోలు

**జమ్ము, సెప్టెంబరు 15:** జమ్ముకాశ్మీర్‌లోని పూంఛ్ జిల్లాలో ఆదివారం తెల్లవారుజామున భద్రతా దళాలు ఒక టెర్రర్‌గ్రూప్ టాప్ కమాండర్‌ను చుట్టుముట్టాయి. ఆతడితోపాటు మరో ఇద్దరు ఉగ్రవాదులున్నట్లు తెలుస్తోంది. తొలుత ఉగ్రవాదులు ఇక్కడే నక్కి ఉన్నారన్న సమాచారంతో భద్రతా దళాలు గాలింపు చేపట్టాయి. మెందహార్‌లోని పథనాతీర్‌వద్దభద్రతా దళాలపై కాల్పులు మొదలుపెట్టారు. ముగ్గురు ఉగ్రవాదులను బారాముల్లాలో మట్టుబెట్టిన మర్నాడే ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ప్రధాని నరేంద్రమోడీ ముందురోజు జమ్ముకాశ్మీర్ పర్యటన క్రమంలో వరుస ఎన్‌కౌంటర్లు కొనసాగుతున్నాయి. శుక్రవారం ఇద్దరు, శనివారం ముగ్గురు కరుడు గట్టిన ఉగ్రవాదులు హతమయ్యారు. 24 గంటల వ్యవధిలోనే మూడుచోట్ల ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఆపరేషన్‌లో ఇద్దరు జవాన్లు కూడా అమరులయ్యారు. కిష్త్వాడ్, ఉధంపూర్; పూంఛ్; రాజౌరి జిల్లాల్లో ఉగ్రవాద వ్యతిరేకాపరేషన్లను మరింతపెంచినట్లు భద్రతా బలగాలు వెల్లడించాయి. గత 42 ఏళ్లలో భారతప్రధాని జమ్ముకాశ్మీర్‌లో ఎన్నికల ప్రచారానికి వెళ్లడం ఇదే తొలిసారి.

# అధికారంలోకి వచ్చిన గంటలోపే మద్య నిషేధాన్ని ఎత్తేస్తాం

## జన్‌సురాజ్ పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్ కిశోర్



**పాట్నా,సెప్టెంబరు 15:** బీహార్‌లో తమ పార్టీ అధికారంలోకి వస్తే మద్యనిషేధాన్ని రద్దుచేస్తామని జన్‌సురాజ్ పార్టీ చీఫ్‌ప్రశాంత్‌కిశోర్ హామీ ఇచ్చారు. అక్టోబరు రెండున తమ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఏర్పాట్లు వివరిస్తూ ఈ అంశం ప్రకటించారు. జన్‌సురాజ్‌ప్రభుత్వం ఏర్పడితే అధికారంలోకి వచ్చిన గంటలోపే బీహార్‌లో ఉన్న మద్యపాన నిషేధాన్ని ఎత్తేస్తామని ఇందుకోసం రెండు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నామని తెలిపారు. రాష్ట్రీయ జనతాదళ్ నాయకుడు తేజస్వి యాదవ్ రాష్ట్రంలో చేపట్టినయాత్రపై మాట్లాడుతూ కనీసం ఆతడు ఇప్పటికైనా ఇంటినుంచి బయటకు వచ్చిప్రజల మధ్యకు వెళ్లడం మంచి పరిణామమే అని అన్నారు. ఈనేపథ్యంలోఎ న్డీయేలోచేరినందుకు ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ తనకు చేతులు జోడించి క్షమాపణలు చెప్పారని, ఇటీవల తేజస్విచేసిన వ్యాఖ్యలపై స్పందించారు. వారిద్దరివల్ల రాష్ట్రానికి నష్టం తప్ప ప్రయోజనం ఏమీ లేదని వ్యాఖ్యానించారు. బీహార్‌ప్రజలు 30 ఏళ్లుగా వారిని భరిస్తున్నారని అన్నారు. ఇకనైనా వారు బీహార్‌ను విడిచిపెట్టాలని తాము కోరుకుంటున్నట్లు చెప్పారు. బీహార్‌లో డబుల్ ఇంజన్‌ప్రభుత్వం ఉన్నా కూడా అభివృద్ధి సూచీల్లో వెనకబడి ఉందని తేజస్వి చేసిన వ్యాఖ్యలను దుయ్యబట్టారు. ఆయన రాజకీయ నాయకుడు కావడానికి ఏకైక కారణం మాజీ సీఎం లాలూప్రసాద్‌కుమారుడు కావడమేనని అన్నారు. బీహార్‌లో మద్యం వినియోగం విక్రయాలపై 2016 ఏప్రిల్‌లోనే పూర్తిగా నిషేధం విధించారు. అప్పటినుంచి కొన్ని ప్రాంతాల్లో కల్తీమద్యం విక్రయాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. దీనితో మద్యపాన నిషేధం ఎత్తేయాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

# 17న మోడీ 3.0శతదినోత్సవం

## అదేరోజు ప్రధాని పుట్టిన రోజు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తికావస్తోంది. సెప్టెంబరు 17 నాటికి ప్రధానిగా నరేంద్రమోడీ పాలన పగ్గాలుచేపట్టి వందరోజులవుతుంది. అదేరోజు మోడీ జన్మదినం కూడా కావడం విశేషం. రాజకీయ పరిణామాలు వివిధ పార్టీలు కూటమిలోభాగమైనా అన్ని పార్టీలను సమన్వయం చేసుకుంటూ మోడీ 3.0 ప్రభుత్వం ముందుకుపోతోంది. ఈ నేపథ్యంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానిమోడీ ప్రభుత్వం కీలకనిర్ణయాలు తీసుకుంది. మూడు లక్షలకోట్ల విలువైనప్రాజెక్టులకు కేంద్రం అనుమతులిచ్చింది. ఉద్యోగ కల్పనకోసం రూ.11.11 లక్షలకోట్లు వ్యయంచేసింది. వ్యవసాయ రంగానికి పెద్దపీటవేస్తూ ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్‌నిధికి 17వ విడతగా రూ.20వేల కోట్ల మొత్తాన్ని 9.3కోట్లమంది రైతులకు విడుదల చేసింది. ఇప్పటివరకూ 12.33 కోట్ల మంది రైతులకు మూడు లక్షలకోట్లరూపాయల ఆర్థికసాయం అందించింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఖరీఫ్ పెట్టుబడులకోసం సుమారు 12కోట్లమంది రైతుల ఖాతాల్లోరూ.2 లక్షలకోట్లు జమచేసింది. ఏపిలోని పోలవరం ప్రాజెక్టుకు రూ.12,100 కోట్లు కేటాయించింది. డిజిటల్ అగ్రికల్చర్‌కి సంబంధించిన ఏడు పథకాలకు రూ.14,200కోట్లు మంజూరు చేసింది. అంతరిక్షరంగంలో స్టార్టప్‌లకోసం రూ.1000 కోట్లతో వెంచర్‌కేపిటల్ ఫండ్ ఏర్పాటు వీటిలోభాగమే. ఇన్నోవేషన్‌రంగంలో స్టార్టప్‌లకు విరివిగా అనుమతులిచ్చింది. వచ్చే ఐదేళ్లలో 41 మిలియన్లమంది యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ కల్పనకోసం పిఎం ప్యాకేజికింద రూ.2 లక్షల కోట్లు కేటాయించింది.మహిళా సాధికారతకు మోడీ 3.0 ప్రభుత్వం ప్రాధాన్యతను పెంచింది. మహిళల ఉపాధికోంస కోటిమందికిపైగా స్వయం సహాయక సంఘాల మహిళలు ఏడాదికి సుమారు లక్షసంపాదిస్తున్నారు. చిన్నతరహా వ్యాపారాల కోసం ఇచ్చే ముద్రలోన్ పరిమితిని రూ.10 లక్షలనుంచి రూ.20 లక్షలకు పెంచింది. గిరిజన గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా 63 వేల గిరిజన గ్రామాలను అభివృద్ధిచేసేందుకు కేంద్రం నడుం బిగించింది. తద్వారా ఐదుకోట్లమంది ఆదివాసీల ఆర్థికస్థితిని మెరుగుపరిచేందుకు ముందుకు వచ్చింది. 75వేల వైద్యసీట్లు అదనంగా తెచ్చింది. పూర్వోదయ పథకం కింద బీహార్, ఒడిశా, ఝార్ఖండ్, పశ్చిమబెంగాల్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను అభివృద్ధికి నిర్ణయించింది. అర్బన్ ఫ్లడ్‌మేనేజ్‌మెంట్, గేసియల్ లేక్ ఔట్ బరస్ట్‌ఫ్లడ్‌రిస్క్ మిటిగేషన్‌ప్రాజెక్టులకు రూ.63560 కోట్లు కేటాయించింది. లడక్‌లో ఐదు కొత్తజిల్లాలను ఏర్పాటుచేసింది. లేహ్, కార్గిల్‌తోకలిసి ఇపుడు మొత్తం ఏడు జిల్లాలున్నాయి. 35 ఏళ్ల సంఘర్షణకు తెరదించుతూ ఈనెల 4న త్రిపురలోని ఎన్ఎల్ఎఫ్‌టి, ఎటిటిఎఫ్‌తో ఒప్పందం చేసుకుంది. దీనితో 328 మంది సాయుధ కార్యకర్తలు హింసను విడిచి జనజీవన స్రవంతిలో కలిసారు.

# హైతీలో పేలిన పెట్రోల్ ట్యాంకర్

## 25 మంది మృతి, పలువురికి తీవ్రగాయాలు

**పోర్ట్ ఒ ప్రిన్స్, సెప్టెంబరు 15:** హైతీలో ఇంధన ట్యాంకర్ పేలడంతో 25 మంది మృతి చెందారు. పలువురికి తీవ్రగాయాలు అయ్యాయి. శనివారం ఉదయం ఈ ఘటన జరిగినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. పెట్రోల్ ట్యాంకర్ అదుపుతప్పి పల్టీలు కొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు తెలిపారు. హైతీ తాత్కాలిక ప్రధాని గ్యారీ కొనిల్ ఘటనాస్థలిని సందర్శించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. 'ఇది భయంకరమైన ఘటన. ఘటనలో తీవ్రంగా గాయపడిన వారి ప్రాణాలను రక్షించడానికి అత్యవసర బృందాలు పనిచేస్తున్నాయి' అని పేర్కొన్నారు. హైతీ రాజధాని పోర్ట్ ఒ ప్రిన్స్ ప్రస్తుతం క్రిమినల్ గ్యాంగుల అదుపులో ఉన్న విషయం తెలిసిందే. ముఠాల వ్యాప్తితో దేశంలో స్థానికులు ఇళ్లను వదిలి వెళ్లిపోవడంతోపాటు ఆకలి సంక్షోభం, లైంగిక హింస వంటివి పెరిగిపోయాయి. దేశంలో ప్రస్తుతం అత్యవసర పరిస్థితి అమలులో ఉంది. సాయుధ బలగాల ఒత్తిడితో దేశ ప్రధాని అరియల్ హెన్రీ రాజీనామా చేయడంతో గ్యారీ కొనల్ తాత్కాలిక ప్రధానిగా ఉన్నారు.



# సంపద సృష్టిపైనే ఎంతో కృషిచేశా: మైక్రోసాఫ్ట్ బిల్‌గేట్స్




**వాషింగ్టన్,సెప్టెంబరు 15:** ప్రపంచంలోని అత్యంత సంపన్నుల్లో ఒకరైన మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ తన కంపెనీ విజయరహస్యం వెల్లడించారు. ఒక ఆంగ్ల టివికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కెరీర్‌కు సంబంధించిన రహస్యాలు వెల్లడించారు. కళాశాల విద్యనుమధ్యలోనే ఆపేసినట్లు బిల్‌గేట్స్ తెలిపారు. ప్రతి ఇంట్లో డెస్క్‌పై పర్సనల్ కంప్యూటర్ ఉండాలన్న ధృక్పథంతోనే మైక్రోసాఫ్ట్‌ను ప్రారంభించి విజయం సాధించినట్లు ఆయన తెలిపారు. హార్వర్డ్‌యూనివర్సిటీని వీడినపుడు బిలియనీర్ అవుతానని ఊహించలేదన్నారు. ఆయన చెప్పారు. డబ్బు, కీర్తికంటే గొప్ప ఉత్పత్తిని సృష్టించడంపై తనదృష్టి ఉండేదన్నారు. సాఫ్ట్‌వేర్‌పై నిబద్ధత కంప్యూటింగ్‌లు అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే ఆలోచన బిల్‌గేట్స్ ఆలోచన ఫలించిందని అన్నారు. కళాశాల విద్యను మధ్యలోనే నిలిపివేసి విజయవంతమైన వ్యాపారవేత్తల్లో బిల్‌గేట్స్ కూడా ఉన్నారు. ఈజాబితాలో గ్లోబల్ టెక్ దిగ్గజం ఆపిల్ అధినేత స్టీవ్‌జాబ్స్, మెటా అధినేత మార్క్ జుకర్‌బెర్గ్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌లు కూడా ఉన్నారు. వీరంతా సాఫ్ట్‌వేర్ రంగంలోనిబద్ధతతో పనిచేసారు. కంప్యూటింగ్ అందరికీ అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు. ఈ దిశగా చాలావరకూ సక్సెస్ అయ్యారనే చెప్పాలి. బిల్‌గేట్స్ స్నేహితుడు పాల్‌అలెన్‌తోకలిసి 1970లో కంప్యూటర్‌లను యూజర్ ఫ్రెండ్లీగా సామాన్యులకు అందుబాటులోకి తెచ్చేందుకు కృషిచేసారు. గేట్స్, అలెన్ తరచూ దీనిపై అధ్యయనంచేస్తారు. మైక్రోసాఫ్ట్ ప్రస్తుత మార్కెట్ విలువలు సుమారు మూడు లక్షలకోట్ల డాలర్లుగా ఉంది.

# వెనెజులా సర్కారు అస్థిరతకు కుట్ర..

## ఆరుగురు విదేశీయుల అరెస్టు

**కారకస్, సెప్టెంబరు 15:** దక్షిణ అమెరికా దేశం వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను హతమార్చి.. ప్రభుత్వాన్ని అస్థిరపర్చేందుకు కుట్ర పన్నారనే అనుమానంతో ఆరుగురు విదేశీయులను అదుపులోకి తీకున్నట్లు ఆ దేశాధికారులు తెలిపారు. నిందితుల్లో ముగ్గురు అమెరికన్లు, ఇద్దరు స్పెయిన్ వాసులు, ఒక చెక్ పౌరుడు ఉన్నట్లు వెల్లడించారు. 'దేశంలో హింసాత్మక చర్యలకు కుట్ర జరిగింది. అధ్యక్షుడిని హతమార్చి ప్రభుత్వాన్ని అస్థిర పర్చేందుకు విపక్షాలు ఆపరేషన్ నిర్వహించాయి. కుట్రకు పాల్పడిన ముగ్గురు అమెరికన్లు, ఇద్దరు స్పెయిన్ వాసులు, ఒక చెక్ పౌరుడిని అదుపులోకి తీసుకున్నాం. కుట్రలో భాగంగా వారు ఇప్పటికే కిరాయి సైనికులకు సంప్రదించారు. అమెరికాకు చెందిన సిఐఎ, స్పెయిన్‌లోని సిఎన్ఐ కనుసన్నల్లో ఇది జరిగింది. నిందితుల వద్ద నుంచి యుఎస్‌కు చెందిన 400కుపైగా రైఫిళ్లను స్వాధీనం చేసుకున్నాం' అని వెనెజువెలా అంతర్గత మంత్రి డియోస్డాడో కాబెల్లో పేర్కొన్నారు. నిందితులకు వెనెజువెలా ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరినా మచాడోతో సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోందని ఆరోపించారు.
జూలై 28న జరిగిన వెనెజువెలా అధ్యక్ష ఎన్నికల్లో 51.20 శాతం ఓట్లతో నికోలస్ మదురో విజయం సాధించారు. ఆయన ప్రధాన ప్రత్యర్థి ఎడ్మండో గొంజాలెజ్‌కు 44.02 శాతం లభించాయి. అయితే దేశవ్యాప్తంగా ఉన్న 30 వేలే పోలింగ్ కేంద్రాల వారీగా ఫలితాలను అధికారులు నాడు వెంటనే ప్రకటించకపోవడంతో భారీగా అవకతవకలు జరిగాయంటూ విపక్షాలు ఆరోపించాయి.వీటిని అమెరికా, చిలీ, అర్జెంటీనా సహా పలుదేశాలు సమర్థించగా, రష్యా, చైనాలు తోసిపుచ్చాయి.దీంతో ఫలి తాలపై దేశవ్యాప్తంగా నిరసనలు చెలరేగాయి. మదురో పదవి నుంచి తప్పుకుని, గొంజాలెజ్‌కు అధ్యక్ష బాధ్యతలు అప్పగించాలని ఆందోళనలు నిర్వహించారు.



# మయన్మార్‌ను ముంచెత్తిన వరదలు..74కు పెరిగిన మృతుల సంఖ్య



**నైపిడావ్, సెప్టెంబరు 15:** మయన్మార్‌ను భారీ వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. టైఫూన్ యాగీ తుపానుతో భారీ వరదలు పోటెత్తాయి. దీంతో మృతుల సంఖ్య 74కు చేరింది. వరదలకు లక్షలాది మంది ప్రజలు తమ ఇళ్లను వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. రాజధాని నేపిడావ్ ప్రాంతం వరదలకు తీవ్రంగా ప్రభావితమైంది.
ఆపదలో ఉన్న తమ దేశాన్ని ఆదుకోవాలని అక్కడి సైనిక పాలక వర్గం జుంటా విదేశీ సాయాన్ని అభ్యర్థించినట్లు స్థానిక మీడియాలో కథనాలు వచ్చాయి.



కృష్ణారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి

## దేవరకద్ర ఎమ్మెల్యేకు సిఎం పరామర్శ

### చిత్రపటానికి నివాళులర్పించిన సిఎం రేవంత్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :** దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డి తండ్రి కృష్ణారెడ్డి ద్వాదశదినకరమ్మకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం సీసీకుంట మండలం దమగ్నాపూర్‌లో నిర్వహించిన కార్యక్రమానికి సీఎం హాజరై కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్య పడొద్దంటూ కుటుంబ సభ్యుల్లో మనోధైర్యం నింపారు. మధ్యాహ్నం హెలీక్యాప్టర్ ద్వారా దమగ్నాపూర్ చేరుకున్న సీఎంకు మంత్రి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, నాయకులు స్వాగతం పలికారు. బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి హెలీక్యాప్టర్‌లో దమగ్నాపూర్ చేరుకున్న సీఎం కార్యక్రమం అనంతరం తిరిగి హెలీక్యాప్టర్‌లోనే బేగంపేటకు చేరుకున్నారు. సీఎం రాక నేపథ్యంలో ఎస్పీ జానకీ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. సీఎంతోపాటు మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి చిన్నారెడ్డి, ఎంపీ మల్లురవి, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, తూడి మేఘారెడ్డి, కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి, కశిరెడ్డి నారాయణరెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, చిట్టెం పర్ణికారెడ్డి, జనంపల్లి అనిరుధ్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్, గద్వాల జెడ్పీ చైర్‌పర్సన్ సరితాతిరుపతయ్య, డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి కలెక్టర్లు విజయేంద్ర బోయి, ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, ఎస్ మోహనారావు, ఎస్పీ జానకీ, తదితరులు ఉన్నారు.



## సిఎం సహాయ నిధికి సువెన్ లైఫ్ సైన్సెస్ రూ.2 కోట్లు విరాళం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 15:** తెలంగాణ సిఎం సహాయ నిధికి విరాళాల వెల్లువ కొనసాగుతోంది. ఆదివారం ముఖ్యమంత్రి సహాయనిధికి సువెన్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ రూ.2 కోట్లు విరాళంగా అందించింది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఈ కంపెనీ సీఈవోఅండ్ చైర్మన్ వెంకట్ జాస్తి కలిసి చెక్‌ను అందజేశారు.

## నిబంధనల మేరకే డ్రగ్స్ నియంత్రణ దాడులు

### అరికో కేఫ్ ఆరోపణలు అవాస్తవం

### ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రాన్ని, హైదరాబాద్ నగరాన్ని డ్రగ్ ఫ్రీ రహితంగా మార్చే లక్ష్యంతో ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇటీవల హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని అరికో కేఫ్‌పై నిబంధనల మేరకే దాడులు నిర్వహించి ఐస్‌క్రీమ్ తయారీలో 100 పైపర్స్ విస్కీని వినియోగిస్తున్న విషయం గమనించి కేసు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈమేరకు ఆదివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో అరికో కేఫ్‌లో ఐస్‌క్రీమ్‌ని విస్కీతో తయారు చేసి కస్టమర్లకు అమ్ముతున్నారని ముఖ్యంగా మైనర్లకు కూడా అమ్ముతున్నారని విశ్వసనీయ సమాచారం వచ్చిందన్నారు. దీంతో ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖకు చెందిన స్టేట్ టాస్క్ ఫోర్స్ టీం అరికో కేఫ్‌పై రెక్కీ నిర్వహించి మద్యం ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని నిర్ధారించుకున్న తరువాత డెకాయ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగిందన్నారు. ఐస్‌క్రీమ్ తయారీలో 100 పైపర్స్ విస్కీ వినియోగించడం గమనించి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సంఘటన జరిగిన వారం రోజుల తరువాత అరికో కేఫ్ యాజమాన్యం సంఘటనపై ఎక్సైజ్ అధికారులపై రూ.25 వేలు అడిగారని అవాస్తవ పత్రికా ప్రకటన విడుదల చేశారని పేర్కొన్నారు. అడిగిన డబ్బులు ఇవ్వనందునే దాడి చేసి కేసులు నమోదు చేశారని చేసిన ఆరోపణల్లో ఏమాత్రం వాస్తవం లేదని స్పష్టం చేశారు. మద్యం దుర్వినియోగం చేయడం ఎక్సైజ్ శాఖ పరిధిలోకి వస్తుందనీ, అందువల్లనే అరికో కేఫ్‌పై దాడులు నిర్వహించి కేసు నమోదు చేయడం జరిగిందని ఈ సందర్భంగా కమలాసన్‌రెడ్డి పేర్కొన్నారు.

## మహ్మద్ ప్రవక్త బోధనలు యావత్ ప్రపంచానికి దిక్సూచి

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 15:** మిలాద్-ఉన్-నబీ పండుగను పురస్కరించుకొని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ముస్లింలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మహ్మద్ ప్రవక్త జన్మదినోత్సవమైన మిలాద్ ఉన్ నబీ ముస్లింలకు అత్యంత పవిత్రమైన రోజని అన్నారు. శాంతి, సోదరభావం, కరుణ, ధర్మబద్ధ జీవనాన్ని చాటి చెప్పే మహ్మద్ ప్రవక్త బోధనలు యావత్ ప్రపంచానికి దిక్సూచి లాంటివని ముఖ్యమంత్రి అన్నారు. ముస్లిం మైనారిటీల అభివృద్ధికి ప్రజా పాలనలో సముచిత ప్రాధాన్యం ఉంటుందని, ముస్లింల సామాజిక ఆర్థిక అభ్యున్నతికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని సిఎం భరోసా ఇచ్చారు.

**మహ్మద్ ప్రవక్త సూక్తులు మానవాళికి అనుసరణీయం : మంత్రి కొండా సురేఖ**

మహ్మద్ ప్రవక్త ప్రవచించిన శాంతి, సౌభ్రాతృత్వం కరుణ, ధార్మిక చింతన సకల మానవాళికి అనుసరణీయమని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం మహ్మద్ ప్రవక్త జన్మదినోత్సవమైన మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా మంత్రి సురేఖ ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. మహ్మద్ ప్రవక్త ప్రవచనాలు మనిషిని ఉత్తమ మార్గంలో పయనించేలా దారి చూపుతాయని పేర్కొన్నారు. గంగా జమున సంస్కృతికి నిదర్శనంగా నిలిచే తెలంగాణ రాష్ట్రంలో లౌకిక స్ఫూర్తి పరిఢవిల్లేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తన కృషికి సదా కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. అల్లా దయంతో తెలంగాణ రాష్ట్రం శాంతి సౌభాగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ ఆకాంక్షించారు.

# కష్టపడిన ప్రతీ కార్యకర్తకు గుర్తింపు.. మహేష్ నిదర్శనం

### ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్ సెప్టెంబరు 15, పభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన ప్రతీ కార్యకర్తకు హైకమాండ్ నుంచి మంచి గుర్తింపు వుంటుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ ఒక తాజా ఉదాహరణ అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఇందిరాభవన్ ముందు జరిగిన బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌ను అభినందించారు. పిసిసి బిసి వ్యక్తికి ఇవ్వడం చాలా గర్వించదగ్గ విషయం అని ఆయన అన్నారు. కాంగ్రెస్‌పార్టీని బలోపేతం చేయాలని ఆయన సూచించారు. గత పదిసంవత్సరాలు బిఆర్ఎస్ పాలనలో అనేక మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఇబ్బందులు పడ్డారని, అక్రమ కేసులు ఎదుర్కొంటున్నారని అయినా వారు కాంగ్రెస్ గెలుపుకోసం కష్టపడి నిలబడి పనిచేశారని ఆయన గుర్తుచేసుకున్నారు. అనేక పోరాటలతో తెచ్చుకున్న తెలంగాణను అప్పులపాలు చేసి ఒకటోతారీఖు జీతాలు ఇవ్వని దుస్థితికి నెట్టారని ఆవేదన చెందారు. ఎన్నికల్లో బిఆర్ఎస్ బిజెపి పార్టీలను ప్రజలు బొందపెట్టారని ఆయన తెలిపారు

**బిజెపి కుట్రలను కార్యకర్తలు తిప్పికొట్టాలి : మంత్రి ఉత్తమ్**

బిజెపి కుట్రలను ప్రతి కార్యకర్తలు తిప్పికొట్టాలని నూతన టిపిసిసి అధ్య క్షుడి నేతృత్వంలో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా చేసేందుకు సంస్థాగతంగా కాంగ్రెస్‌ను బలోపేతం చేసందుకు పనిచేయాలని అన్నారు. ఓబిసి నాయకుడు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌కు తన



సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రతి కార్యకర్తను వచ్చే ఎన్నికలనాటికి ఒక మిలిటెంట్‌గా తయారించాలని ఆయన సూచించారు. మహేష్‌కుమార్ గౌడ్ నాయకత్వంలో తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో 17కు 17పార్లమెంటన సీట్లు గెలిచి రాహుల్ ప్రధానికావడానికి బాటలు వేస్తామని ఆయన అన్నారు.

**నేను స్ట్రిక్ట్‌గా ఉంటాను అందుకే రేవంత్ ప్రిన్సిపాల్ అంటారు.. కాంగ్రెస్ ఇన్‌చార్జీ దీపాదాస్ మున్షీ**

నేను స్ట్రిక్ట్‌గా ఉంటాను అందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నన్ను కాలేజి ప్రిన్సిపాల్ అంటూ సంబోధిస్తారని తెలంగాణ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ స్పోత్కర్షలు చెప్పుకున్నారు. నేను ఎంత స్ట్రిక్ట్‌ అంతాగా ప్రేమిస్తానని ఆమె తెలిపారు. మహేష్‌కుమార్‌ను టిపిసిసి అధ్యక్షుడిగా నియమించడం ఒక మంచి నిర్ణయం అని ఆమె అన్నారు.

**రేవంత్‌రెడ్డి కులగణన చేపట్టండి : సీనియర్ నేత విహెచ్**

రేవంత్‌రెడ్డి.. నీకు దండం పెడుతున్నా బిసి కులగణన చేపట్టండి అని మాజీ పిసిసి అధ్యక్షుడు వి.హనుమంత రావు అన్నారు. బిసిలు బిసిలు కొట్టుకొంటే పిసిసి వేరేవాళ్లకు పోతుందని అందుకే నేను మహేష్‌కుమార్‌కు సపోర్టుచేస్తున్నా అని హనుమంతరావు తెలిపారు. 30 ఏళ్ళ నుంచి కాంగ్రెస్‌లో ఉన్న కార్యకర్తలకు న్యాయం చేయాలని ఆయన అన్నారు. కొత్త పాత నాయకుల మధ్య సమన్వయం సాధించే గురుతర బాధ్యత

### అట్టహాసంగా గాంధీభవన్‌లో పిసిసి చీఫ్ పట్టాభిషేకం

**హైదరాబాద్ సెప్టెంబరు 15, పభాతవార్త :** టిపిసిసి అధ్యక్షుడి పట్టాభిషేకం అట్టహాసంగా ఆదివారం జరిగింది. మహేశ్‌కుమార్ నివాసం నార్సింగ్ నుంచి గాంధీభవన్ వరకు కాంగ్రెస్ తివర్ణపతాకాలతో వీధులు అలంకరించారు. మహేష్‌కుమార్ అభిమానులు దారిపొడుగనా ఫ్లెక్సీలు హోర్డింగ్‌లు ఏర్పాటు చేసి ఆనందంను వ్యక్తపరిచారు. భారీ ప్రదర్శనతో వేలాదిగా అభిమానులు, కార్యకర్తలు తరలివచ్చారు. నార్సింగిలోని తన నివాసం నుంచి గన్‌పార్కు మీదుగా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. గుర్రాలు, ఒంటెలు, బతుకమ్మలు, ఆదివాసి నృత్యాలతో ర్యాలీ ఉత్సాహబరితంగా సాగింది. ఉదయం నార్సింగ్‌లోని ఆయన నివాసంలో టిటిడి నుంచి వచ్చిన వేదపండితులు ఆశిర్వచనం ఇచ్చారు. అంతకు ముందు కుటుంబ సభ్యులతో కలిసి ఇంట్లో ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచే మహేష్‌కుమార్ గౌడ్ నివాసానికి వందలాది మంది కార్యకర్తలు నేతలు చేరుకున్నారు. వందలాది కార్లత ర్యాలీ ఉదయం 11:30కి బయలు దేరింది. మధ్యాహ్నం ఒంటిగంట నలుబైకి గన్‌పార్క్‌కు చేరుకొంది మహేష్‌కుమార్ గౌడ్ అమరవీరుల స్థూపం వద్ద నివాళ్ళు అర్పించారు. ఆయనతో ఇంచార్జ్ దీపాదాస్‌మున్షి, మంత్రిపొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, దానం నాగేందర్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఉన్నారు. గన్‌పార్క్ వద్ద అమరవీరులకు నివాలి ఇచ్చి 1:50కి మహార్యాలీగా గాంధీభవన్‌కు బయలుదేరారు. దాదాపు గంటపాటు ర్యాలీ సాగింది. 2:45కు మధ్యాహ్నం గాంధీభవన్ చేరుకోగా అక్కడ బాణసంచాను కాల్చుతూ ఆహ్వానం పలికారు. అప్పటికే గాంధీభవన్‌కు సింఎం రేవంత్‌రెడ్డి ఏఐసిసి నాయకులు ఎంపిలు మంత్రులు, ఎమ్మెల్యలు ఎమ్మెల్సీలు ఇతర నేతలు కార్యకర్తలు చేరుకున్నారు. అనంతరం పిసిసి అధ్యక్ష భవనంలో3:45వరకు పూజలు చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి ఆయనకు పదవి బాధ్యతలు అప్పగించారు. నూతన అధ్యక్షుడికి అభినంధనలు తెలిపారు. అనంతరం ఇందిరాభవన్ ముందు కార్యకర్తలు అభిమానులు సమావేశంలో పాల్గొన్నారు.

## రాహుల్ ప్రధాని అయితే చట్టసభల్లో మహిళా రిజర్వేషన్

### సభ్యత్వ నమోదుకు ఆన్‌లైన్ సదుపాయం ప్రారంభం

### మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** చట్టసభల్లో మహిళలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలంటే దేశానికి రాహుల్‌గాంధీ ప్రధాన మంత్రి కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు అన్నారు. ఆదివారం మహిళా కాంగ్రెస్ 40వ ఆవిర్భావ దినోత్సం సందర్భంగా గాంధీభవన్‌లో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యత్వ నమోదు కార్యాక్రమాన్నికూడా ఆమె ప్రారంభించారు. ఏఐసిసి మహిళ కాంగ్రెస్ ఆదేశాల మేరకు దేశ తొలి మహిళా ప్రధాని ఉక్కు మహిళ ఇందిరాగాంధీ మహిళాకాంగ్రెస్‌ను 40ఏళ్ళ క్రితం ప్రారంభించారని గుర్తుచేశారు. మహిళా సాధికారత కోసం కాంగ్రెస్ పనిచేస్తుందని ఆమె అన్నారు. ఆర్థిక ప్రోత్సాహకాలు మహిళలకు అందజేసి ఆర్థికస్వావలంభనతో సామాజిక రాజకీయ చైతన్యం పెపొందించేందుకు కాంగ్రెస్ తన విధానాలను రూపొందించుకొందని అందుకే మహిళా కాంగ్రెస్‌ను ఏర్పాటు చేసుకొందని ఆమె తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మహిళలకు రాజకీయాలలో ఉన్నత పదవులు కల్పించడానికి తొలి మహిళా ముఖ్యమంత్రిని, తొలిగవర్నర్‌లను ఐదు దశాబ్దాల క్రితం చేశారని సునీతారావు అన్నారు. మహిళలు దేశరాజ్యాధికారంలో సగభాగం పొందితేనే ఇందిరగాంధీకి నిజమైన నివాళి అర్పించిన వాళ్ళమవు తామని ఆమె అన్నారు. రాజకీయాల్లో మహిళలు రాణించాలని అందుకే మహిళా కాంగ్రెస్‌లో 100రూపాయల రుసుముతో సభ్యత్వం చేసుకోవాలని ఆమె సూచించారు. ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో సభ్యత్వ నమోదు ప్రక్రియ ప్రారంభించామని తెలిపారు.

## అసాధారణంగా అఖిల భారత సంగీత, నృత్య పోటీ ప్రదర్శనలు

### ప్రభుత్వ మాజీ సలహాదారు డా. కె.వి.రమణాచారి

**హైదరాబాద్ (నాంపల్లి), సెప్టెంబరు 15, ప్రభాతవార్త :** భారతీయ సాంస్కృతిక, సాహిత్య, కళారంగాల్లో వేమరాజు నరసింహారావు స్థాపించిన నవ్యనాటక



జాతీయస్థాయి ఆల్‌ఇండియా సంగీత నృత్య పోటీప్రదర్శనల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రమణాచారి, విజయకుమార్, వసుంధర, సుధామాల తదితరులు

సమితి 66 యేళ్లుగా విశేషసేవలందిస్తూ ఇప్పటివరకు 48 యేళ్లుగా జాతీయస్థాయిలో అఖిల భారత సంగీత నృత్య పోటీ ప్రదర్శనలు నిర్విరా మంగా నిర్వహిస్తూ చేస్తున్న సేవ, ప్రోత్సాహం అనితరసాధ్యం, అపూర్వమని ప్రభుత్వ మాజీ సలహాదారు డా. కె.వి. రమణాచారి అన్నారు. 49వ అఖిల భారత సంగీత నృత్యపోటీలు ఈ నెల 19నుండి 26వరకు నిర్వహించ తలపెట్టిన పోస్టర్‌ను రెడ్‌హిల్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రమణాచారి సంస్థ అధ్యక్షుడు వి.విజయ కుమార్, ఛైర్మన్ ఎన్.సుధామాల, కోఛైర్మన్ ఆకుల రజత్, జి.వసుంధర, ప్రధాన కార్యదర్శి ఆర్.ఎన్.సుధారాణి తదితర కార్యవర్గ సభ్యులతో కలిసి ఆవి ష్కరించారు. ఈ పోటీలకు 384 ఎంట్రీలు వచ్చాయన్నారు. జాతీయ స్థాయి పోటీలకు ఎక్కువగా మధ్యప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, బీహార్, తెలంగాణ రాష్ట్రాల నుండి ఆయా కళాకారులు పోటీపడుతున్నారని తెలిపారు. నృత్యపోటీలు 19 నుండి 26వరకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో, సంగీత పోటీలు కోఠిలోని శ్రీకృష్ణదేవరాయ తెలుగుభాషానిలయంలో నిర్వహించబడతాయని పేర్కొన్నారు. కళాకారులకు ఉచితంగా తుల్జాభవన్‌లో వసతి, నృత్యకళాకారులకు తెలుగు విశ్వవిద్యా లయం, సంగీత కళాకారులకు తెలుగుభాషానిలయంలో భోజన సౌకర్యం కల్పిస్తున్నట్లు రమణాచారి చెప్పారు. 19న పోటీల ప్రారంభోత్సవ సభకు ముఖ్యఅతిథిగా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎ.లక్ష్మీనారాయణ పాల్గొం టారని, 26న సాయంత్రం పోటీల ముగింపు సభ, బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమాలు ఉంటాయని వివరించారు.

## సెప్టెంబరు 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా జరపండి

### ఒవైసిలకు భయపడే విమోచన దినోత్సవం నిర్వహించడం లేదు

### సిఎం రేవంత్‌రెడ్డికి బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి బహిరంగ లేఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** ఒవైసీలకు భయపడే రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబరు 17ను విమోచన దినోత్సవంగా నిర్వహించడం లేదని బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాసిన బహిరంగ లేఖను విడుదల చేశారు. సెప్టెంబరు 17వ తేదీ విషయంలో గతంలో బిఆర్ఎస్ కూడా ఒవైసీలకు భయపడే విమోచన దినోత్సవం నిర్వహించలేదన్నారు. బిఆర్ఎస్ సర్కార్‌లో ఉన్నప్పుడు సమైక్యత దినోత్సవం నిర్వహించారు. ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు ప్రజాపాలన దినోత్సవం అంటుందన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు ఒక్కొక్కరు ఒక్కొక్క పేరుతో తెలంగాణ సాయుధ పోరాట యోధుల త్యాగాలను విస్మరిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నిర్వహించడం లేదో అర్థం కావడం లేదన్నారు. ఈ సారి కూడా రాష్ట్రంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంఐఎంకు భయపడి సెప్టెంబరు 17ను విమోచన దినోత్సవంగా జరపడం లేదన్నారు.

బిఆర్ఎస్ ప్రభుత్వ బాటలోనే ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు కూడా సెప్టెంబరు 17ను విమోచన దినంగా కాకుండా ప్రజాపాలన దినంగా జరుపుతామని ప్రకటించడం తెలంగాణ ప్రాంత ప్రజల ఆకాంక్షలకు వెన్నుపోటు పొడవడమే అన్నారు. ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్న మజ్లిస్ పార్టీకి భయపడో, ముస్లింల ఓట్ల కోసమే సెప్టెంబరు 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించకుండా ప్రజాపాలన దినంగా జరపాలని నిర్ణయించడం ముమ్మాటికి ప్రజాద్రోహమే అన్నారు. 17ను ప్రజాపాలన దినంగా జరపాలన్న తన నిర్ణయాన్ని ఉపసంహరించుకుని తెలంగాణ విమోచన దినోత్సవంగా జరపాలనేది ఒక్క బిజెపి డిమాండ్ కాదు, యావత్ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలూ సిఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు.

## రేవంత్‌రెడ్డి, కెసిఆర్ ఎంఐఎం తొత్తులే!

### బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యుడు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి

**షాద్‌నగర్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇద్దరూ ఎంఐఎం పార్టీ తొత్తులేనని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, అందె బాబయ్య ఆరోపించారు. షాద్‌నగర్ పట్టణ బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, వెంకటేష్ గుప్త, శేరి విష్ణువర్ధన్ రెడ్డి, వంశీకృష్ణ, మల్చలం మురళీ, చెట్ల వెంకటేష్, శ్రీనివాస చారి, శ్యామ్ సుందర్, రంగన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సెప్టెంబరు 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా సీఎం రేవంత్ రెడ్డి అధికారికంగా జరపాలని బీజేపీ డిమాండ్ చేస్తుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన దినోత్సవం అని ప్రకటించడం కేవలం ఎంఐఎం పార్టీని సంతృప్తి పరచడం కోసమే అని, తెలంగాణ విమోచనం కోసం ఎంతోమంది అమరులయ్యారని, వారి త్యాగాలను గుర్తించడానికి చిత్తశుద్ధి లేదని తెలంగాణ సమాజం భావిస్తుందని అన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం కూడా విమోచన దినోత్సవాన్ని జరపలేదని, సెప్టెంబరు 17 చరిత్రను మాట్లాడినా విమోచన దినోత్సవాన్ని



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న శ్రీవర్ధన్‌రెడ్డి, అందెబాబయ్య

జరపకుండా కేసీఆర్ ప్రభుత్వం ఎంఐఎంను సంతృప్తి పరిచారన్నారు. తెలంగాణ విమోచనంలో కీలక పాత్ర పోషించిన సర్దార్ వల్లభ బాయి పటేల్ విగ్రహాన్ని గుజరాత్ తరహాలో సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలో కూడా ప్రతిష్టించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సికిందరాబాద్ పరేడ్ గ్రౌం డ్స్‌లో జరగబోయే ఉత్సవాల్లో తెలంగాణ వాదులు, యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని అన్నారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ శిఖావత్, కేంద్ర మంత్రి బండి సంజయ్‌లు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జె. నర్సింహ, గట్టోజి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



బోరబండ నాట్కో ప్రభుత్వ పాఠశాలలో స్వర్ణ భారత్ ట్రస్ట్, ఎఐజి సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు తదితరులు

## ఆరోగ్య రక్షణకు పౌష్టికాహార పద్ధతులు పాటించడం అవసరం

### మెగా ఉచిత వైద్యశిబిరంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు తగిన సమయం కేటాయించి జాగ్రత్తలు పాటించాలని మాజీ ఉపరాష్ట్రపతి ఎమ్. వెంకయ్యనాయుడు అన్నా రు. ఆదివారం బోరబండ నాట్కో ప్రభుత్వ పాఠశాలలో స్వర్ణభారత్ ట్రస్ట్ వెంకటాచలం హైదరాబాద్ చాప్టర్, ఎఐజి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయగా దీనికి ముఖ్య అతిధులుగా మాజీ ఉపరాష్ట్రపతి ఎమ్.వెంకయ్యనాయుడు, విశిష్ట అతిధిగా రాజ్యసభ సభ్యుడు డాక్టర్.కె.లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గుండె, నరాలు, ఊపిరితిత్తులు, జీర్ణకోశం, స్త్రీ సంబంధిత, సాధారణ వ్యాధులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండేందుకు పాతకాల పద్ధతులను, ఆహారపు అలవాట్లను అలవరుచుకోవాలన్నారు. ప్రస్తుతం మనం తీసుకునే ఆహారంతో పాటు పీల్చు కునే గాలితో సహా కాలుష్యమయంగా మారిందని ప్రకృతి సిద్దంగా సహాయ సిద్దంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలన్నారు. తన చిన్ననాటి జ్ఞాపకాలను సైతం గుర్తుచేశారు. ప్రస్తుతం తాను ఇంత ఆరోగ్యంగా ఉండటానికి తన అమ్మమ్మ చేసిన వంటకాలను గురించి గుర్తు చేశారు. అదేవిధంగా సెల్‌ఫోన్లను వాడటం తగ్గించాలని నిత్యం వ్యాయామం, యోగా వంటి మంచి అలవాట్లు అలవరుచుకోవాలన్నారు. పిల్లలకు ఆహారపు అలవాట్లలో బర్గర్లు, ఫీజ్జాలు వంటివి అస్సలు ధరిచేరనివ్వద్దన్నారు.

రాగి సంగటి వంటి పౌష్టిక ఆహా రాలను తీసుకోవడం ఎలాంటి ఆనారోగ్యల పాలు కాకుండా ధృడంగా బలంగా ఉంటారన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్, ఏఐజి ఆసుపత్రి ఇలాంటి సేవా కార్యక్రమాలను బస్తీలలో నిర్వహించడం అభినందనీయమన్నారు.


ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు గౌతమ్‌రావు, అట్లూరి రామకృష్ణ, జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంటెస్టెడ్ బీజేపి ఎమ్మెల్యే లంకల దీపక్‌రెడ్డి, ఎర్రగడ్డ బిజెపి సీనియర్ నాయకులు గూడురి శ్రీధర్‌రెడ్డి, బోరబండ బిజెపి అధ్యక్షులు కొత్త వెంకటేష్, బంగారు ప్రశాంత్, కుంబాల గంగరాజు, ప్రేమ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌ఇపి, సిపిఎస్‌లను కేంద్రం రద్దు చేయాలి

### పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

### టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ తీర్మానం

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** ఆ ఎన్ఈపీ, సీపీఎస్‌లపై కేంద్ర ప్రభుత్వం గారడీ మాటలను మానుకోవాలని టీఎస్ యూటీఎఫ్ డిమాండ్ చేసింది. పీఎఫ్ఆర్‌డీఏను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ నిర్ణయం చేసింది. ఆదివారం సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలను నిర్వహించినట్టు రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి తెలిపారు. సమావేశంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏ నర్సిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్ రాములు, కోశాధికారి లక్ష్మారెడ్డి, మాణిక్‌రెడ్డితోపాటు జిల్లాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సమావేశంలో చేసిన పలు నిర్ణయాలను సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి మీడియాకు తెలిపారు. పీఆర్‌సీ నివేదికను త్వరగా తెప్పించుకుని సంఘాలతో చర్చించి వెంటనే అమలు చేయాలి. పెండింగ్ డీఏలను వెంటనే మంజూరు చేయాని.. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తీర్మానం చేశారు. గురుకుల పాఠశాలల సమయాపాలనను పునః సమీక్షించి.. శాస్త్రీయంగా రూపొందించాలి. మోడల్ స్కూల్స్‌ను ప్రభుత్వ పరిధిలోకి తెచ్చి టీచర్ల వేతనాలను 010 హెడ్ కింద చెల్లించాలి. కేజీబీవీ, యూఆర్ఎస్ టీచర్లకి మరియు సమగ్రశిక్ష ఉద్యోగులకి మినిమం టైమ్ ఇవ్వాలి. ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును కల్పించాలని తీర్మానం చేసినట్టు వారు తెలిపారు.



# భూమిని ఢీకొట్టనున్న భారీ గ్రహశకలం

## మోతెరా స్టేడియం కంటే పెద్దసైజు ఆస్టరాయిడ్

**బెంగళూరు, సెప్టెంబరు 15:** భూమిదిశగా భారీ గ్రహశకలం దూసుకు వస్తోందని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ప్రకటించింది. అపోఫిస్ అనే ఆస్టరాయిడ్ 2029 ఏప్రిల్ 13న భూమికి అతి సమీపంగా రావచ్చని ఇస్రో వెల్లడించింది. అపోఫిస్ అనేది ఈజిప్టు దేవుడిపేరు. భూమికి అతిసమీపంగా వచ్చే గ్రహశకలాల్లో ఇది కూడా ఒకటి ఈ ఆస్టరాయిడ్ గమనాన్ని ప్లానెటరీ డిఫెన్స్ అనే కొత్త వ్యవస్థ ద్వారా ఇస్రో పర్యవేక్షణ చేస్తోంది. అంతరిక్ష వస్తువులనుంచి భూమినిరక్షించడమే దీని లక్ష్యం. గ్రహశకలాలు వంటి పలు అంతరిక్ష వస్తువులనుంచి భూమికి ముప్పు పొంచి ఉందని ఖగోళ శాస్త్రవేత్తలు ఆందోళన చెందుతున్నారు. పెద్దగ్రహశకలం దాడి మానవాళి అస్తిత్వానికి ముప్పు. ఇస్రో ఆముప్పు పరంగా అప్రమత్తంగా ఉంది. మా నెట్‌వర్క్‌ఫర్ స్పేస్ ఆబ్జెక్ట్స్ ట్రాకింగ్ అండ్ అనాలిసిస్ (నేత్ర) అపోఫిస్‌ను అతిసమీపంనుంచి పర్యవేక్షిస్తోందని మానవ నివాసానికి భూమి ఒకటే ఉందని, భవిష్యత్తులో వచ్చే ఇతర ముప్పులనివారణకు అన్ని దేశాలతో కలిసి భారత సహకరిస్తుందని ఇస్రో ఛైర్మన్ డాక్టర్ ఎస్ సోమనాథ్ అన్నారు. అపోఫిస్ గ్రహశకలాన్ని మొదటిసారి 2004లో గుర్తించిన ఖగోళ శాస్త్రవేత్తలు భూమికి సమీపంగా వస్తుందని అంచనావేశారు. అప్పటినుంచే ఈ శకలం గమనం పరిశీలిస్తున్నారు. 2029 ఏప్రిల్ 13న భూమికి దగ్గరగా ప్రయాణిస్తుందని, తిరిగి 2036లో రానున్నదని అంచనా. 2029లో భూమికి దగ్గరగా వచ్చినా ఢీకొట్టే అవకాశం లేదని, ఆందోళన లేదని కొందరు అధ్యయనకారులు చెపుతున్నారు. భూమికి 32 వేలకిలోమీటర్ల సమీపంలోకి వస్తుందని మరే ఇతర భారీ గ్రహశకలం ఇంతచేరువగా రాలేదని శాస్త్రజ్ఞులు చెపుతున్నారు. అపోఫిస్ గ్రహశకలం భారత్‌కు చెందిన అతిపెద్ద విమాన వాహకనౌక ఐఎన్ఎస్ విక్రమాదిత్య అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ క్రికెట్ స్టేడియం కంటేపెద్దది.

# గ్రామీణ ప్రజలకు చేరని వైద్యసేవలు

## 84 శాతం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల కొరత
## జనాభాకు తగిన విధంగా లేని వైద్యుల సంఖ్య
## కేవలం 285 పిహెచ్‌సిలలోనే 24 గంటల వైద్య సేవలు
## కేంద్ర హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ నివేదిక వెల్లడి

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :** తెలంగాణలో ప్రజలకు వైద్య సేవలు అందాల్సిన స్థాయిలో అందడం లేదని కేంద్ర హెల్త్, ఫ్యామిలీ శాఖ వెల్లడించింది. 2022 23 సంవత్సరానికి సంబంధించి ఆ శాఖ హెల్త్ ఐజీవల విడుదల చేసిన డైనమిక్స్ ఆఫ్ ఇండియా, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, హ్యూమన్ రిసోర్సెస్ నివేదికలో పలు విషయాలను పేర్కొంది. గతంలో ఈ నివేదికను రూరల్ హెల్త్ స్టాటిస్టిక్స్(ఆర్‌హెచ్‌ఎస్)గా వ్యవహరించే వారు. ఈ నివేదిక ప్రకారం మార్చి 31, 2023 నాటికి తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో 4,228 సబ్ సెంటర్లు, 594 ప్రైమరీ హెల్త్ సెంటర్లు (పిహెచ్‌సి)లు, 29 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు (సిహెచ్‌సి), 42 సబ్ డివిజనల్ హాస్పిటల్స్, 9 మెడికల్ కళాశాలలు ఉన్నాయి. అయితే, అంచనా ప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో నివసించే జనాభా 27.08 లక్షల గిరిజన ప్రాంతాలలో నివసించే వారితో కలిసి 1.98 కోట్లుగా ఉంది.
ఈ జనాభాకు తగిన విధంగా వైద్య సేవలు అందించేందుకు 177 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు అవసరం కాగా, అందుబాటులో కేవలం 29 సిహెచ్‌సిలు మాత్రమే ఉన్నాయి. దీంతో 148 తక్కువ అంటే 84 శాతం సిహెచ్‌సిల కొరత ఉన్నట్లు నివేదిక పేర్కొంది. ఇక సబ్ సెంటర్ల విషయానికి వస్తే గ్రామీణ ప్రాంతాల్లో 4339 ఉండాల్సి ఉండగా, అందులో గాను 4228 మాత్రమే ఉన్నాయి. అంటే ఉండాల్సిన సంఖ్య కన్నా 111 3 శాతం తక్కువగా ఉన్నట్లు నివేదిక స్పష్టం చేసింది. ఇక సెమీ పట్టణాలుగా పరిగణించబడే మండల కేంద్రాలలో పనిచేస్తున్న ప్రైమరీ హెల్త్ సెంటర్లు (పిహెచ్‌సిలు) 708 ప్రజలకు వైద్య సేవలు అందించాల్సి ఉండగా, అందుకు భిన్నంగా ప్రస్తుతానికి 594 మాత్రమే ఉన్నాయి. అంటే 114 పిహెచ్‌సిల తక్కువతో 16 శాతం కొరత ఉంది.
ఇక గ్రామీణ ప్రాంతాల్లోని సిహెచ్‌సిలలో స్పెషాలిటీ వైద్యుల కొరత అధికంగా ఉంది. రాష్ట్రంలోని సిహెచ్‌సిలలో 61 స్పెషాలిటీ వైద్యుల పోస్టులు మంజూరు కాగా, కేవలం 24 మంది మాత్రమే గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు అందిస్తున్నారు. దీంతో ఇక్కడ కూడా స్పెషాలిటీ వైద్యులు 79 మంది కొరత ఉందని నివేదిక పేర్కొంది. వీటిలో అనెస్థీషియా వైద్యులు 17 మందికి బదులు 10 మంది మాత్రమే ఉన్నారు. అలాగే, సిహెచ్‌సిలలో గ్రౌండ్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్స్ పోస్టులు 60 మంజూరు కాగా, కేవలం 41 మంది వైద్యులు మాత్రమే వైద్య సేవలు అందిస్తున్నారు.
అయితే, సిహెచ్‌సిలలో 29 ఫార్మసిస్ట్ పోస్టులు ఉండగా, వాటిలో అదే సంఖ్యలో సిబ్బంది అందుబాటులో ఉన్నారు. కాగా, 4228 సబ్ సెంటర్లలో 6410 మంది ఫిమేల్ హెల్త్ వర్కర్లు లేదా ఏఎన్ఎంల సేవలు అవసరం కాగా, అక్కడ 5638 మాత్రమే అందుబాటులో ఉన్నారని నివేదిక పేర్కొంది. ఇక్కడ 771 మంది సేవల అవసరం ఉందని నివేదికలో స్పష్టం చేసింది. ఇక పిహెచ్‌సిల విషయానికి వస్తే ఏఎన్ఎంలు 594 మంది అవసరం కాగా, అంతకు తక్కువ సంఖ్యలో కేవలం 427 మంది మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు. సబ్ డివిజనల్ హాస్పిటల్స్‌లో 1840 వైద్యుల పోస్టులు మంజూరు కాగా, వాటిలో కేవలం దాదాపు సగం మాత్రమే అంటే 900 మంది వైద్యులు మాత్రమే వైద్య సేవలు అందిస్తున్నారు. ఇక ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌకర్యాల విషయానికి వస్తే రాష్ట్రవ్యాప్తంగా 594 పిహెచ్‌సిలలో కేవలం 285 అంటే కేవలం 48 శాతం మాత్రమే 24 గంటలపాటు వైద్య సేవలు అందిస్తున్నట్లు కేంద్ర హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ నివేదికలో స్పష్టం చేసింది.

## మలయాళీలకు సిఎం రేవంత్‌రెడ్డి ఓనం శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 15:** ఓనం పండుగను పురస్కరించుకుని మలయాళీ సోదర,సోదరీమణులు అందరికీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. వ్యవసాయం,సాంస్కృతిక వేడుకైన ఈ ఓనం పండుగ వయనాడ్ విపత్తు నుంచి కోలుకుంటోన్న మలయాళీ కుటుంబాల్లో తిరిగి సంతోషాలు నింపాలని తన సందేశంలో ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

**ఇంజనీర్స్ డే సందర్భంగా సిఎం శుభాకాంక్షలు**

ఇంజనీర్ల దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంజనీర్లందరికీ శుభాకాంక్షలు తెలిపారు. నీటిపారుదల రంగంలో నిష్ణాతుడు భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని ఇంజనీర్స్ డేగా జరుపుకోవడం గర్వకారణమన్నారు. వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఇంజనీర్లు నిత్యం సవాళ్లను పరిష్కరిస్తూ,కొత్త ఆవిష్కరణలు చేస్తూ రాష్ట్ర పురుగోతిలో భాగం కావడం అభినందనీయమని తన సందేశంలో సిఎం పేర్కొన్నారు.

# దోస్త్ స్పెషల్ డ్రైవ్‌లో కాలేజీల్లో చేరడానికి నేడు తుదిగడువు

## 12,756 మంది సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో చేరడానికి దోస్త్ ద్వారా స్పెషల్ డ్రైవ్‌లో 12,756 సీట్లను కేటాయిస్తూ ఈ నెల 12న దోస్త్ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. స్పెషల్ డ్రైవ్‌లో సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో చేరడానికి నేటి(సెప్టెంబర్ 16) వరకు అవకాశం కల్పించారు. ఈ నెల 13 నుంచే కాలేజీల్లో చేరడానికి అవకాశమిచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆయా కాలేజీల్లో చేరడానికి నేటితో గడువు ముగియనుంది. ఇప్పటికే దోస్త్ ద్వారా మూడు విడతల్లో సీట్ల కేటాయింపు చేపట్టగా.. స్పెషల్ డ్రైవ్‌లో మరోసారి సీట్ల కేటాయింపును చేపట్టారు. ఇవి పూర్తయిన తరువాత ఇంజనీరింగ్‌లో సీట్ల కేటాయింపులు పూర్తయ్యాక ఇప్పుడు స్పెషల్‌డ్రైవ్‌లో సీట్లను కేటాయించారు. మొత్తం స్పెషల్ డ్రైవ్‌లో 13,093 మంది వెబ్ ఆప్షన్లను ఇవ్వగా వారిలో 12,756 మందికి సీట్లను కేటాయించారు. ఆప్షన్లు ఇచ్చిన వారిలో 337 మందికి సీట్లను కేటాయించ లేదు. స్పెషల్ డ్రైవ్ సీట్లను కేటాయించిన తరువాత వారికి కాలేజీల్లో చేరడానికి 16 వరకు అవకాశం కల్పించారు.



## నాగం జనార్ధన్‌రెడ్డిని పరామర్శించిన కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 15:** బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు,మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డిని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆరన పరామర్శించారు. కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడిన ఆయన చికిత్స అనంతరం కోలుకున్నారు. విషయం తెలుసుకున్న కెటిఆర్ గచ్చిబౌలిలోని నాగం జనార్ధన్‌రెడ్డి నివాసానికి చేరుకొని ఆయన్ను పరామర్శించి, ఆయన ఆరోగ్యం గురించి వాకబు చేశారు. కెటిఆర్ వెంట పలువురు పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు.

# 38 నెలలపాటు పిసిసి అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 15:** తెలంగాణ పిసిసి అధ్యక్షుడుగా ఎ.రేవంత్‌రెడ్డి ఇప్పటి వరకు నిర్వహించిన బాధ్యతలు ఆసక్తిక రంగా ఉన్నాయి. 2014 వ్యూహాత్మక వైఫల్యాలతో కాంగ్రెస్ అధికారంలోకి రాలేక పోయింది. తిరిగి 2018లో కూడా కేవలం 19 సీట్లకే పరిమితం అయ్యింది. కేసిఆర్ ఫిరాయింపు రాజకీయాలతో ఆ 19 కాస్త కేవలం 6 సీట్లకే పరిమితం అయిన పరిస్థితి కాంగ్రెస్ ది. ఆ సమయంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అస్థిత్వమే ప్రమాదంలో ఉంది. పార్టీ మిగులుతుందా అన్న ఆందోళనలో కాంగ్రెస్ శ్రేణులు ఉన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో కాంగ్రెస్‌క పూర్వవైభవం తేవాలన్న పట్టుదలతో సోనియాగాంధీ,రాహుల్‌గాంధీ ఎంతో నమ్మకంతో రేవంత్‌రెడ్డికి జూన్ 26,2021 న టిపిసిసి అధ్యక్షుడి బాధ్యతలు అప్పగించారు. అదే ఏడాది జూలై 7న ఆయన గాంధీ భవన్‌లో బాధ్యతలు స్వీకరిస్తూనే తెలంగాణలో కెసిఆర్‌ను ఓడించడమే తన ఏకైక లక్ష్యం అని ప్రకటించారు. మొత్తంగా 38 నెలల పాటు తెలంగాణ పిసిసి అధ్యక్షుడుగా సమర్థవంతంగా పార్టీని ముందుకు నడిపించారు. ఈ ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు,ప్రభుత్వ వేధింపులు,ఫోన్ ట్యాపింగ్‌లు వంటి ఎన్నో ప్రతికూల పరిస్థితులు ఎదురయ్యాయి. అయినా ఏనాడూ రేవంత్‌రెడ్డి వెనుదిరిగి చూడలేదు. పార్టీలో ఉండే నాయకులు ఎవరో,పోయే నాయకులు ఎవరో తెలియని ఆగమ్యగోచర పరిస్థితుల్లో రేవంత్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. స్థానిక సంస్థల్లో కూడా పార్టీ పూర్తిగా చతికిలపడిన పరిస్థితి.
బాధ్యతలు స్వీకరించిన వెంటనే హుజురాబాద్ ఉప ఎన్నిక రేవంత్‌రెడ్డికి తొలి సవాల్‌గా నిలిచింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 3,014(1.5శాతం) ఓట్లు మాత్రమే సాధించి మూడో స్థానంలో నిలిచింది. దీంతో ఇక కాంగ్రెస్ ఖతం అనుకున్నారు. అంతలోనే మునుగోడు ఉప ఎన్నిక. అదే సమయంలో రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర తెలంగాణలో ప్రవేశించింది. అటు మునుగోడు ఉప ఎన్నిక,భారత్ జోడో యాత్రను రెండింటిని సమన్వయం చేసుకోవడం కత్తిమీద సాము లాంటి వ్యవహారం.మరోవైపు దుబ్బాక,హుజురాబాద్ ఉప ఎన్నికల్లో విజయంతో బిజెపి మాత్రమే ప్రత్యామ్నాయం అనే భావన ప్రజల్లో బలపడింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నిర్మాణం కోసం డిజిటల్ మెంబర్‌షిప్ కార్యక్రమాన్ని చేపట్టారు. దళిత గిరిజన దండోరా,నిరుద్యోగ గర్జన,రైతు సంఘర్షణ సభ వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించే లక్ష్యంతో 2023,ఫిబ్రవరి 6 నుంచి మార్చి 20 వరకు 33 రోజుల పాటు చేపట్టిన పాదయాత్ర కాంగ్రెస్ పార్టీకి గేమ్ ఛేంజర్‌గా మారింది. ఉత్తర తెలంగాణలో బలమైన బిజెపిని వెనక్కి నెట్టి కాంగ్రెస్ పార్టీ బలీయమైన శక్తిగా ఎదగడంలో ఆ యాత్ర ఎందో దోహదపడింది. రైతులు,దళిత, గిరిజన, బీసీ, యువత, విద్యార్థులు,మైనారిటీ ఇలా వివిధ వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టాలనుకుంటున్న కార్యక్రమాలను డిక్లరేషన్‌ల రూపంలో సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ,మల్లిఖార్జున ఖర్గే,సిద్దరామయ్యల సమక్షంలో విడుదల చేశారు. అవన్నీ ఆయా వర్గాల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల నమ్మకాన్ని పెంచాయి. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి,టిపిసిసి అధ్యక్షుడిగా ఉన్నప్పుడే పార్లమెంట్ ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటు రాకుండా చూస్తామనే మాటను రేవంత్‌రెడ్డి నిలబెట్టుకు న్నారు. దేశవ్యాప్తంగా మోదీ హవా సాగుతున్న పరిస్థితుల్లో సైతం తెలంగాణలో బిజెపిని నిలవరించి 8 పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేలా చూసి తన సామర్థ్యం ఏమిటో రేవంత్‌రెడ్డి నిరూపించుకున్నారు. పిసిసి అధ్యక్షుడిగా ఆయన చేపట్టిన ఆందోళన కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయి. 2021 సెప్టెంబర్ 27న భారత్ బంద్,ఉప్పల్ డిపో ముందు నిరసన



తెలిపారు.అదే ఏడాది అక్టోబర్ 2న నిరుద్యోగ జంగ్ సైరన్ ఎల్‌బీ నగర్‌లో పాల్గొన్నారు. అక్టోబర్5న నెక్లెస్ రోడ్‌లో క్యాండిల్ ర్యాలీలో పాల్గొన్నారు.అక్టోబర్ 11న ఇందిరా పార్కు వద్ద మౌన దీక్ష చేశారు. అక్టోబర్ 12న మళ్లీ నిరుద్యోగ జంగ్ సైరన్ మహబూబ్‌నగర్‌లో పాల్గొన్నారు. ధాన్యం కొనుగోలుపై నవంబర్ 18న హైదరాబాద్‌లో ధర్నా చేశారు. 19న కల్లాలోకి కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. 20వ తేదీన రైతు చట్టాలకు వ్యతిరేకంగా నెక్లెస్ రోడ్‌లో క్యాండిల్ ర్యాలీలో పాల్గొన్నారు. డిసెంబర్ 11న అమరుల స్థూపం నిర్మాణం జాప్యంపై నిరసన,18న నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలపై ఆందోళన,27న రైతులతో రచ్చబండ,2022 ఫిబ్రవరి 17న ఉద్యోగ నియామకాల జాప్యంపై ఆందోళన,ఫిబ్రవరి 26న స్థానిక సమస్యలపై ఆందోళన, మార్చి 13న,20న కూడా అదే అంశంపై నిరసన, ఏప్రిల్ 7న విద్యుత్ సౌధ,సివిల్ సప్లయిస్ ఆఫీస్ ముట్టడి, మే 6న వరంగల్ రైతు సంఘర్షణ సభలో పాల్గొన్నారు. మే 22,23 తేదీల్లో రైతులతో రచ్చబండ,జూన్ 15న హైదరాబాద్ బచావ్,జూన్ 16న చలో రాజ్‌భవన్,17న బాసర ట్రిపుల్ ఐటీ సమస్యలపై ఆందోళన,27న అగ్ని పథ్ విధానాన్ని వ్యతిరేకిస్తూ సత్యాగ్రహ దీక్ష,21న ఈడీ ఆఫీస్ ముందు ధర్నా తదితరమైనవి ఎన్నో ఉన్నాయి.

# కుల గణన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు!

### కులగణనకు ప్రణాళికను సిద్ధం చేసిన తెలంగాణ బిసి కమిషన్
### త్వరలో జిల్లాల పర్యటనకు ప్లాన్

**హైదరాబాద్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బీసీ కుల గణనకు ప్రభుత్వం సిద్ధమైంది. బీసీ కుల గణన అనంతరమే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో బీసీలకి సంబంధించి కుల గణనను పూర్తి చేసి.. బీసీ రిజర్వేషన్లపై స్పష్టత ఇచ్చిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో బీసీ కులగణన చేపట్టాలని ఇప్పటికే రాష్ట్ర హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో.. బీసీ కుల గణనను చేపడతామని ప్రభుత్వం తరపున హైకోర్టుకు అడ్వకేట్ జనరల్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణ బీసీ కమిషన్ రాష్ట్రంలో కుల గణనను చేపట్టడానికి పక్కా ప్రణాళికను సిద్ధం చేసినట్టు తెలుస్తోంది. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఏర్పాటైన రెండు బీసీ కమిషన్ల ఛైర్మన్లతోపాటు కమిషన్ సభ్యులతో కొత్తగా ఏర్పాటైన తెలంగాణ బీసీ కమిషన్ ప్రత్యేక సమావేశం నిర్వహించింది. అందులో భాగంగా గతంలో రెండు కమిషన్లు కూడా బీసీ కుల గణన కోసం ఏమీ చేశారు.. వాటికి సంబంధించిన వివరాలను తీసుకోవడమే కాకుండా.. బీసీ కుల గణనను ఎలా నిర్వహిస్తే త్వరగా పూర్తి చేయవచ్చో వారి ద్వారా సూచనలు తీసుకున్నట్టు తెలుస్తోంది. మొన్నటి వరకు ఉన్న బీసీ కమిషన్ బీసీ కుల గణన కోసం కొన్ని రాష్ట్రాల్లో పర్యటించి వచ్చింది. అక్కడ వారు సేకరించిన సమాచారాన్ని.. అలాగే ఆయా రాష్ట్రాల్లో బీసీ కుల గణన కోసం వారు తీసుకున్న మార్గదర్శకాలను సైతం పరిశీలించినట్టు తెలిసింది.
రాష్ట్రంలో ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా బీసీ కుల గణనను పూర్తి చేయాలని బీసీ కమిషన్ భావిస్తోంది. అందులో భాగంగా శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులతోనూ సమావేశం నిర్వహించింది. సమావేశంలో బీసీ కమిషన్ జిల్లాల పర్యటనకు వెళ్లాలని, అలాగే క్షేత్రస్థాయిలో పర్యటించే సమయంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఉద్యోగుల సహకారం తీసుకోవాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో శనివారం ఆ శాఖ ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించింది తెలంగాణ బీసీ కమిషన్. బీసీ కులగణనకి సంబంధించిన మార్గదర్శకాలను ఇప్పటికే పంచాయతీరాజ్ శాఖ, బీసీ కమిషన్ కలిపి రూపొందించినట్టుగా తెలుస్తోంది. ప్రభుత్వం వాటికి అనుమతి ఇస్తే వాటి ఆధారంగా కుల గణనను చేపట్టాలని బీసీ కమిషన్ ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది. అయితే బీసీ కుల గణనకి సంబంధించిన ఎవరి ద్వారా నిర్వహించాలి? ఎప్పుడు నిర్వహించాలి? అనేదానిపై సందిగ్ధత కొనసాగుతున్నట్టు తెలుస్తోంది. ఇప్పటి వరకు కూడా రాష్ట్రంలోనూ, దేశంలో జనాభా లెక్కలు చేపట్టడానికి ఉపాధ్యాయులను ఉపయోగించుకుంటారు. ఇప్పుడు కూడా వారి ద్వారానే బీసీ కుల గణనను పూర్తి చేయాలని తెలంగాణ బీసీ కమిషన్ భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఉపాధ్యాయుల ద్వారా కుల గణనను చేపట్టాలంటే పాఠశాలల విద్యార్థులకి ఇబ్బంది రాకుండా.. వారికి పాఠాలు బోధించే సమయం కాకుండా ఉండేలా చూడాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో అకడమిక్ క్యాలెండర్‌ను ప్రకటించిన సమయంలో అక్టోబర్ 2 నుంచి 14 వరకు దసరాల సెలవులను ప్రకటించింది. ఈ నేపథ్యంలో అక్టోబర్ 2 నుంచి 8 వరకు సుమారు వారం రోజుల పాటు బీసీ కుల గణన ద్వారా వివరాలను సేకరించాలనే ఆలోచనలో ఉన్నట్టుగా తెలుస్తోంది. అలా సేకరించినట్టయితే ఉపాధ్యాయులను కుల గణనని ఉపయోగించుకున్నట్టు ఉంటుంది.. అలాగే పాఠశాలల్లోని విద్యార్థులకి పాఠాలు చెప్పడానికి ఆటంకం లేకుండా ఉంటుందనే ఆలోచనలో తెలంగాణ బీసీ కమిషన్ ఉన్నట్టు సమాచారం. అయితే ప్రస్తుతం విద్యా శాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరనే ఉన్నందున ఇదే విషయాలను నేరుగా సీఎం దృష్టికి తీసుకెళ్లి ఆయనతో అనుమతి తీసుకున్న తరువాత కార్యాచరణను ప్రారంభించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఈ నెల 20 నుంచి నెలాఖరు వరకు జిల్లాల పర్యటనలు పూర్తి చేస్తే.. ఆ తరువా అక్టోబర్ 2 నుంచి 8 వరకు ఉపాధ్యాయులతో కుల గణన వివరాలను సేకరించి అనంతరం వాటిని పూర్తి స్థాయిలో పరిశీలించి రిజర్వేషన్లపై ప్రతిపాదనలను రూపొందించి ప్రభుత్వానికి సమర్పించడానికి ప్రణాళికను తెలంగాణ బీసీ కమిషన్ చేస్తున్నట్టుగా తెలుస్తోంది. నవంబర్ నెలలోనే బీసీ కుల గణనకి సంబంధించిన పూర్తి వివరాలు.. రిజర్వేషన్లకి సంబంధించిన అంశాలను తెలంగాణ బీసీ కమిషన్ ప్రభుత్వానికి సమర్పించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

### మేడిగడ్డ నిర్మాణం పూర్తైనట్లు ధ్రువీకరించిన

# ఇంజినీర్లపై క్రిమినల్ కేసులు

### ప్రభుత్వ ఖజానాకు గండికొట్టిన గుత్తేదారులపై చర్యలకు సిఫార్సులు

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** మేడిగడ్డ నిర్మాణంపూర్తైనట్లు కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు ధృవీకరించడం,నాణ్యతా ప్రమాణాల పరీక్షలు సరిగా చేయకుండా తప్పుడు రికార్డులు సృష్టించడం వంటి అంశాలను గుర్తించిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల బాధ్యులపై క్రిమినల్‌కేసులు పెట్టాలని సిఫార్సుచేశారని తెలియడంతో నీటిపారుదలశాఖలో కలకలం రేగింది. కాళేశ్వరం ప్రాజెక్టు డివిజన్ -1 మహదేవ్‌పూర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 2019 సెప్టెంబర్ 9న పనిపూర్తిఅయినట్లు ధృవీకరించిదానిని ఆధారం చేసుకొని ఎస్ఇ కూడా నిర్మాణం పనులు పూర్తి అయినట్లు ధృవీకరించారు. కాంట్రాక్టర్లు ఇంజనీర్ అధికారులు కుమ్మక్కై ప్రభుత్వ ఖజానా కొల్లగొట్టేందుకు కుట్రలు పన్నారని సదరు ఇంజనీర్లతోపాటు కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులపై కూడా చర్యలు సిఫార్సు చేస్తూ క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేపట్టాలని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రభుత్వంకు, పిసి ఘోష్ కమీషన్‌కు అందించినట్లు ప్రచారం జరుగుతోంది. ఒప్పందాలకు భిన్నంగా బ్యాంకు గ్యారెంటీలు విడుదల చేయడంతో బ్యారేజికి జరిగిన నష్టాలకు నిర్మాణసంస్థ తో బాగు చేయించే అవకాశంలేకుండా పోయిందని ఇందుకు బాధ్యులైన గుత్తేదారులు క్రిమినల్ ప్రాసిక్యూషన్‌కు అర్హులవుతారని విజిలెన్స్ఎన్‌ఫోర్సుమెంటు పేర్కొందని తెలిసింది. డిఫెక్ట్ లయబిలిటి 2020 ఫిబ్రవరి 29న ప్రారంభమైంది, లయబిలిటి సమయంలో ఏదైఆన లోపాలు జరిగినా కాంట్రాక్టరు చేస్తామని హామి ఇచ్చారు. పనిపూర్తైన అనుమతి ప్రభుత్వం నుంచి రానందున తుదిబిల్లులు కూడా ప్రాసెస్ చేయలేదు. ఈ నేపథ్యంలో బ్యాంకు గ్యారెంటి వెనక్కి ఇవ్వాలని రామగుండం లోని కాళేశ్వరం ఇఎన్‌సి 2020 నవంబర్ 11 న నీటిపారుదలశాఖకు లేఖ ను రాశారు. 2020 మే18 ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రాసిన లేఖ ప్రకారం చర్యలు తీసుకోలేదని బ్యాంకుగ్యారెంటీ 159.72 కోట్లు విడుదలచేయడానికి నిర్ణయం తీసుకొన్నారని దీనివల్ల 23కోట్ల వడ్డీనష్టంకూడా ఏర్పడిందని మర్మతు చేయడానికి వీలు లేకుండాపోయిందని విజిలెన్స్‌పేర్కొంది. 2019లో జూన్ 21న బ్యారేజి ప్రారంభించిన ఆపరేషన్ అండ్ మెయింటనెన్స్ పూర్తిగా నిర్లక్ష్యంగా చేశారు ఫలితంగానే ఏడో బ్లాక్ దెబ్బతిన్నది అని నివేదికలో పేర్కొన్నారు.,2019లోనే బ్యారేజి సిసిబ్లాక్‌లు పకకకు వెళ్ళిపోవడం, ప్లింత్ శ్లాబ్ పారామెట్రిక్ జాయింట్ దెబ్బతినడం కాంట్రాక్టర్ ఇంజనీర్లు గుర్తించి బాధ్యతరాహిత్యంగా వ్యవహరించారని పేర్కొన్నారు. బ్యారేజి రక్షణకు సంబంధించిన వార్షిక నివేదిక లేదు. అప్రాన్‌సౌండింగ్ అండ్ ప్రోబింగ్ పరీక్షలు ఏవి కూడా జరగలేదని అని విజిలెన్స్ నివేదికలో పేర్కొంది. స్టేట్ డ్యాంసేఫ్టిఅధికారులు కూడా షెడ్యూల్ ప్రకారం దీనిని తనిఖీ చేయలేదు. కాపర్‌డ్యామ్ పూర్తిగా తొలగించకోవడం డివాటరింగ్‌లో అనరకమాలు చోటు చేసుకోవడంతో 40కోట్లమేరకు కాంట్రాక్టర్‌కు లబ్ధికలిగించారని ఇంజనీర్లపై అభియోగం మోపారు.క్వాలిటీకంట్రోల్ ధృవీకరణలు ఏలాంటి పరిశీలను లేకుండా చేశరని లోడ్ రిజిష్టర్‌పాత తేదీల్లో నమోదు చేశారని పేర్కొంది.

# ఫార్మాసిటీపై స్పష్టత ఇవ్వండి

## సిఎం రేవంత్‌రెడ్డికి కెటిఆర్ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 15:** నగరంలో తలపెట్టిన ఫార్మాసిటీ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందా? లేదా? అనే అంశంపై స్పష్టత ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కోరారు. వెంటనే ప్రభుత్వం ఈ అంశంపై విధానపరమైన నిర్ణయాన్ని వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సిఎం రేవంత్‌రెడ్డికి కెటిఆర్ లేఖ రాశారు. లైఫ్ సైన్సెస్,ఫార్మా రంగాల్లో హైదరాబాద్‌ను అంతర్జాతీయంగా నంబర్‌వన్‌గా నిలిపే ఉద్దేశంతో ఫార్మా సిటీ అనే బృహత్తం మైన ప్రాజెక్టును కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిందని గుర్తు చేశారు. వెయ్యికి పైగా లైఫ్ సైన్సెస్ కంపెనీలకు రాష్ట్రం అడ్డాగా ఉందని, యేటా 80 బిలియన్ డాలర్ల విలువ చేసే ఉత్పత్తులను తెలంగాణ నుంచి తయారుచేస్తున్న విషయం ముఖ్యమంత్రికి తెలిసే ఉంటుందన్నారు.

# వ్యవసాయ మౌలిక సదుపాయాల్లో తెలంగాణకు అవార్డు

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** వ్యవసాయ మౌలిక సదుపాయల నిధి పథకాన్ని పగడ్బందీగా అమలు చేయడంలో తెలంగాణకు అవార్డు లభించింది. ఈ పథకం అమలుల్లో అత్యుత్తమ పనితీరు కనపరచిన రాష్ట్రంగా కేంద్రం గుర్తించింది. ఈ మేరకు న్యూఢిల్లీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ చేతుల మీదుగా ఈ అవార్డును వ్యవసాయ మౌలిక సదుపాయల నిధి తెలంగాణ ప్రాజెక్టు నిర్వహణ యూనిట్‌కు అందచేశారు. కాగా ఈ పథకం ద్వారా తెలంగాణకు మొత్తం 2,836 కోట్ల రూపాయల మేర లబ్ది చేకూరింది.. ఈ నిదులతో రాష్ట్రంలో 2,199 వ్యవసాయ మౌలికసదుపాయల యూనిట్లు నెలకొల్పినట్లు ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్‌రావు తెలిపారు. ఈ నిధితో రాష్ట్రంలో ప్రధానంగా 1.322 వ్యవసాయ ప్రాథమిక ప్రాసెసింగ్ యూనిట్లు, 785 గిడ్డంగులు, 163 కస్టమ్స్ హైరింగ్ సెంటర్లు, 101 పోస్ట్ హార్వెస్ట్ సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు.ఈ పథకం అమలులో అత్యుత్తమ పనితీరున్న జిల్లాలుగా నిజామాబాద్, ఖమ్మం, సిద్ధిపేట్ గుర్తింపు పొందినట్లు వెల్లడించారు.

# వర్షం కారణంగా పిఎం మోడీ జంషెడ్‌పూర్ ర్యాలీ రద్దు

### వాతావరణం అనుకూలించచక కారులోనే బయలుదేరి వెళ్లిన ప్రధాని

**జంషడ్‌పూర్, సెప్టెంబరు 15:** జార్ఖండ్ పర్యటనలో ప్రధాని ఎయిర్‌పోర్టునుంచి రోడ్డుమార్గంలో జంషడ్‌పూర్‌కు వెళ్లాల్సి వచ్చింది. వాతావరణం అనుకూలించక వర్షాలు కురవడంతో జెంషడ్‌పూర్ ర్యాలీని రద్దుచేసారు. బిజెపి ఆధ్వర్యంలో పరివర్తన్ మహార్యాలీలో ఆయన పాల్గొని ప్రసంగించాల్సి ఉంది. జంషడ్‌పూర్‌లోని గోపాల్ మైదాన్‌లో ఈ ర్యాలీని ఏర్పాటు చేసారు. జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు ప్రచారం శ్రీకారంచుట్టేక్రమంలో వాతా వరణం అనుకూలించక ప్రధాని మోడీ వర్చువల్‌గానే కార్యక్రమాలను ప్రారంభించారు. రాంచిలోని బిర్సాముండా ఎయిర్‌పోర్టునుంచి జెంషడ్ పూర్‌లోని గోపాల్‌మైదాన్‌కు సుమారు 126 కిలోమీటర్ల దూరం ఉంది. అయినా కూడా రోడ్డుమార్గంలోనే ప్రధాని వెళ్లారు. మోడీ పర్యటన ఇపుడు కొల్హాన్ ప్రాంతంలో కీలకంగా మారింది. ఈ ప్రాంతంలో తూర్పు,పశ్చిమ సింగ్‌భమ్, శెఐకేలా, ఖర్సవాన్ జిల్లాలున్నాయి. ఈప్రాంతాలపైనే కాషాయం పార్టీ ఫోకస్ పెంచింది. 14 అసెంబ్లీస్థానాల్లో జెండా ఎగరవేయాలన్న పట్టుదలతో ఉంది. అందుకే ప్రధాని మోడీ తొలిపర్యటనను ఈప్రాంతంలోనే ఏర్పాటుచేసారు. వీటిలో తొమ్మిదివరకూ గిరిజన ప్రాబల్యం ఉన్న ఎస్టీ నియోజకవర్గాలు ఉన్నాయి. 2019 ఎన్నికల్లో బిజెపి ఇక్కడ ఒక్కసీటు కూడా సాధించలేకపోయింది. ఈపర్యటనకు మరో ప్రాధాన్యం కూడా ఉంది. జార్ఖండ్‌మాజీ సీఎం చంపయి సొరెన్ ఇటీవలే జెఎంఎంకు రాజీనామాచేసి బిజెపిలో చేరారు. ఆయన బిజెపిలో చేరినతర్వాత మోడీ జార్ఖండ్‌లో నిర్వహిస్తున్న మొదటిపర్యటన వర్షం కారణంగా రద్దుకావడంతో కేడర్‌లై నిరాశ కలిగింది. నిరంతరాయంగా కురుస్తున్న భారీ వర్షం కారణంగా జార్ఖండ్‌లోని జెంషడ్‌పూర్ ర్యాలీని రద్దుచేయాల్సి వచ్చిందని జార్ఖండ్ బిజెపిచీఫ్ మాజీ సీఎం బాబులాల్ మరాండి ఎక్స్‌లోపోస్టుచేసారు. దీనికితోడు జార్ఖండ్; పశ్చిమబెంగాల్, ఛత్తీస్‌ఘర్‌లకు వాతావరణశాఖ హెచ్చరికలు జారీచేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం క్రమేపీ పశ్చిమదిశగా గంటకు ఎనిమిది కిలోమీటర్ల వేగంతో కదులుతోందని ఈప్రభావం వల్ల కోల్‌కత్తా వాయవ్యదిశగాను, బంకురా ప్రాంతం, జంషెడ్‌పూర్, రాంచీకి ఆగ్నేయదిశగా పయనిస్తున్నట్లు



వెల్లడించింది. ఈ ప్రభావంతో గంటకు 130 కిలోమీటర్ల వేగంతోవీచే గాలులతో కూడిన వర్షాలుంటాయని హెచ్చరించింది. ఈ పరిస్థితులకారణంగానే జెంషెడ్ పూర్‌కు ప్రధాని మోడీ కాన్వాయ్ వచ్చినా ర్యాలీని రద్దుచేయాల్సి వచ్చిందని బాబూలాల్ మరాండి చెప్పారు.

# రేవంత్‌రెడ్డి ట్రాప్‌లో పడొద్దని సూచన

## కెసిఆర్‌తో బిఆర్ఎస్ ఎమ్మెల్యేల భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 15:** ఎర్రవెల్లి నివాసంలో బిఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావును కెటిఆర్ ఆధ్వర్యంలో మాజీ మంత్రులు,ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్యేలు ఆదివారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. పలు అంశాలు,రాజకీయ పరిణామాలపై చర్చించారు. భవిష్యత్తులో పార్టీ ఆధ్వర్యంలో చేపట్టబోయే కార్యక్రమాలను సైతం సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. సిఎం రేవంత్ వ్యాఖ్యలను పట్టించుకోవద్దని వారికి కెసిఆర్ సూచించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై నిలదీయాలని,రేవంత్‌రెడ్డి ట్రాప్‌లో పడొద్దని,పార్టీ ఆధ్వర్యంలో పని చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. సమావేశంలో మాజీ మంత్రులు ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యేలు కేపీ వివేకానందగౌడ్, కౌశిక్‌రెడ్డి, మాజీఎమ్మెల్యేలు బాల్కసుమన్, జీవన్‌రెడ్డి,కోరుకుంటి చందర్ పాల్గొన్నారు.

# 'ఫియర్' ఫస్ట్‌లుక్ పోస్టర్ రిలీజ్

హీరోయిన్ వేదిక లీడ్‌రోల్‌లో నటిస్తున్న సినిమా 'ఫియర్'. ఈ సినిమాను దత్తాత్రేయ మీడియా బ్యానర్‌పై ప్రొడ్యూసర్ ఏఆర్ అభి నిర్మిస్తున్నారు. సుజాతరెడ్డి కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్ కథతో దర్శకురాలు డా. హరిత గోగినేని ఫియర్ మూవీని రూపొందిస్తున్నారు. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్‌లో కనిపించనున్నారు. 'ఫియర్' సినిమా విడుదలకు ముందే అంతర్జాతీయ ప్రతిష్టాత్మక ఫిలిం ఫెస్టివల్స్‌లో 60కి పైగా అవార్డ్స్‌లను గెల్చుకుని కొత్త రికార్డ్ క్రియేట్ చేసింది.



ఈ రోజు 'పియర్' సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను స్టార్ డైరెక్టర్, కొరియో గ్రాఫర్ ప్రభుదేవా సోషల్ మీడియా ద్వారా రిలీజ్ చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్ ఆసక్తికరంగా ఉందన్న ఆయన చిత్ర యూనిట్‌కు బెస్ట్ విషెస్ అందజేశారు. ఒక చీకటి గదిలో హీరోయిన్ భయ పడుతూ చూస్తున్న స్టిల్‌తో డిజైన్ చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్ ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తోంది. డిఫరెంట్ సస్పెన్స్ థ్రిల్లర్ కథతో రూపొందిన 'ఫియర్' సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది.

# 'మహీష' సినిమా టీజర్ లాంచ్

ప్రవీణ్ కె.వి. యుషిక, పృథ్వీ రాజ్, వైష్ణవి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా 'మహిష'. ఈ చిత్రాన్ని స్క్రీన్ ప్లే పిక్చర్స్ బ్యానర్‌పై దర్శకుడు ప్రవీణ్ కెవి రూపొందిస్తున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న మహిష సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. తాజాగా ఈ చిత్ర టీజర్ లాంచ్ కార్యక్రమం హైదరాబాద్ ఫిలిం ఛాంబర్‌లో ఘనంగా జరిగింది. ప్రముఖ దర్శకుడు కొండా విజయ్‌కుమార్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని టీజర్ రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు కొండా విజయ్‌కుమార్ మాట్లాడుతూ, మహీష సినిమా టీజర్ బాగుంది. సాంగ్స్‌లోని సంగీతం, సాహిత్య విలువలు ఆకట్టుకున్నాయి. మహిళల మీద దాడులు ఎలా ఆపగలం అనే కాన్సెప్ట్‌తో చేసిన చిత్రమిది. ఈ రోజుల్లో సినిమా తీయడం ఒక ఎత్తు అయితే ఆ చిత్రాన్ని రిలీజ్ చేయడం మరో ఎత్తు. ఈ చిత్రం మంచి విజయం సాధించి, సినిమా హీరో కమ్ డైరెక్టర్ ప్రవీణ్, ఇతరటీమ్ అందరికీ గుర్తింపు తీసుకునిరావాలని



కోరుకుంటున్నానని అన్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి రామకృష్ణ మాట్లాడుతూ, చిన్న చిత్రాలు ఈ మధ్యకాలంలో ఘన విజయాలు సాధిస్తున్నాయి. ఎలాంటి హడావుడి లేకుండా రిలీజైన చిన్న సినిమాలు ప్రేక్షకులను మెప్పిస్తున్నాయి. మహీష సినిమా కంటెంట్ చాలా బాగుంది. టీజర్, సాంగ్స్ ఆకట్టుకున్నాయి. సినిమా కూడా పెద్ద సక్సెస్ కావాలని ఆశిస్తున్నానని అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ శ్రీ వెంకట్ మాట్లాడుతూ, మాట్లాడుతూ మహీష కథ విన్నప్పుడు చాలా ఎగ్జైట్ అయ్యాను. చాలా కొత్త తరహాలో స్క్రిప్ట్ ఇది. ఈ సినిమాకు మంచి సాంగ్స్ చేయగలిగాను అంటే దర్శకుడు ప్రవీణ్ ఇచ్చిన ఇన్‌పుట్స్ వల్లే. ఆయన క్లారిటీ సాంగ్స్ చేయించుకున్నారు. పాటల్లాగే సినిమా కూడా పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు. దర్శకుడు, హీరో ప్రవీణ్ కె.వి. మాట్లాడుతూ, మహీష సినిమా టీజర్ లాంచ్‌కు అతిథిగా వచ్చిన మా ఫేవరేట్ డైరెక్టర్ కొండా విజయ్‌కుమార్‌కి థాంక్స్. ఆయన గుండెజారి గల్లంతయ్యిందే సినిమా అందరినీ ఇప్పటికీ అలరిస్తుంటుంది. మహీష సినిమా ఈ రోజు మహిళల మీద జరుగుతున్న దాడుల నేపథ్యంతో రూపొందించాము. ధర్మాన్ని ఎలా కాపాడాలనేది ఈ సినిమాలో చూపిస్తున్నాం. మా మ్యూజిక్ డైరెక్టర్ శ్రీవెంకట్ ఎంతో శ్రద్ధతో మ్యూజిక్ చేశారు. సెన్సార్ కంప్లీట్ అయ్యింది. సెన్సార్ బోర్డు యు/ ఎ సర్టిఫికేషన్ ఇచ్చారు. త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకురాబోతున్నాం. ఈ సినిమాకు సీక్వెల్‌గా యధాయధాహి ధర్మస్య అనే సినిమా చేయబోతున్నామని అన్నారు.

# 'సైమా'లో సత్తాచాటిన 'బేబి'



ఆనంద్ దేవరకొండ, విరాజ్‌అశ్విన్, వైష్ణవిచైతన్య ప్రధాన పాత్రల్లో మాస్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఎస్‌కే ఎన్ నిర్మాణంలో దర్శకుడు సాయిరాజేశ్ రూపొందించిన కల్ట్ బ్లాక్ బస్టర్ 'బేబి' టీమ్ మరో ఘనతను సొంతం చేసుకుంది. తాజాగా దుబాయ్‌లో జరిగిన సైమా 2024 అవార్డ్స్‌లో బేబీ సినిమా టీమ్ 4 అవార్డ్స్ అందుకున్నారు. బేబీ సినిమాలో ది బెస్ట్ ఫర్ ఫార్మెన్స్ ఇచ్చిన హీరో ఆనంద్ దేవరకొండ బెస్ట్ యాక్టర్ క్రిటిక్‌గా, వైష్ణవి చైతన్య బెస్ట్ యాక్ట్రెస్‌గా, బెస్ట్ డైరెక్టర్ క్రిటిక్‌గా సాయిరాజేష్, బెస్ట్ లిరిక్స్ విభాగంలో ఆనంత్ అవార్డ్స్ అందుకున్నారు. క్లాస్ ఇమేజ్‌తో పాటు కమర్షియాల్ సక్సెస్ సాధించి 100 కోట్ల గ్రాసర్‌గా నిలిచింది బేబి. గొప్ప సినిమాకు ప్రేక్షకుల రివార్డ్స్‌తో పాటు అవార్డ్స్ కూడా దక్కుతాయని అనేందుకు బేబి సినిమా మంచి ఉదాహరణగా నిలుస్తోంది. ఈ సినిమాకు జాతీయ, రాష్ట్ర స్థాయిలో పేరున్న పలు ప్రతిష్టాత్మక అవార్డ్స్ దక్కాయి. ఇప్పుడు సైమా వంటి ప్రెస్టీజియస్ అవార్డ్స్‌లోనూ సత్తా చాటింది బేబి.

# క్రాంతి మాధవ్ న్యూ మూవీ 'డిజిఎల్'

సెన్సిబుల్ డైరెక్టర్ కె క్రాంతి మాధవ్ యూనిక్ అండ్ వైడ్ రేజర్ ఎమోషన్స్ వున్న మూవీస్ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఆర్తీ క్రియేటివ్ టీమ్ బ్యానర్‌పై గంటా కార్తీక్ రెడ్డి నిర్మించనున్న తన న్యూ ప్రాజెక్ట్‌ను ఇప్పుడు అనౌన్స్ చేశారు. క్రాంతి మాధవ్ తన లేటెస్ట్ మూవీ కోసం ఇంట్రెస్టింగ్ సబ్జెక్ట్‌ని సిద్ధం చేశారు, ఇది వాస్తవ సంఘటనల స్ఫూర్తి పొందిన కథ, ఈ చిత్రానికి డిజిఎల్ అనే ఆసిక్తకరమైన టైటిల్ పెట్టారు. టైటిల్ పోస్టర్‌లో హీరో తన టీ-షర్ట్ వెనుకనుంచి లిఫ్ట్ చేసి డిఫరెంట్ ఫోజ్‌లో కనిపించారు. కాజీ పేట జంక్షన్‌లోని రైల్వేట్రాక్‌పై నిలబడి ఉండగా, అతని చుట్టూ వివిధ ట్రాక్‌లపై రైళ్లు వెడు తున్నాయి. పోస్టర్‌లో జర్నీ బిగిన్స్ అని రాసుంది. టీమ్ విడుదల చేసిన మరోపోస్టర్‌లోస్నేహితుల గ్యాంగ్ రైల్వే బ్రిడ్జి పైన ఎంజాయ్ చేస్తున్నట్లు ప్రజెంట్ చేస్తోంది. రెండు పోస్టర్‌లు క్యూరియాసిటీని పెంచాయి. డిజిఎల్ సినిమా షూటింగ్ నవంబర్ 2024 లో ప్రారంభమవుతుంది. ఈ చిత్రానికి టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు.






# భారీగా ఎన్‌కెఆర్ 21 యాక్షన్ ఎపిసోడ్ షూట్

నందమూరి కళ్యాణ్‌రామ్ యాక్షన్ ప్యాక్ట్ ఎంటర్‌టైనర్ ఎన్‌కెఆర్ 21. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో, ముప్పా వెంకయ్య చౌదరి సమర్పణలో, అశోక్ క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్ పతాకాలపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మిస్తున్న ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. ప్రస్తుతం టీమ్ హ్యూజ్ యాక్షన్ ఎపిసోడ్ షూట్ చేస్తోంది, ఇది 15 రోజుల పాటు కొనసాగుతుంది.

150మంది ఫైటర్లు, 300 మంది జూనియర్ ఆర్టిస్టులు షూట్‌లో పాల్గొంటున్న ఈ యాక్షన్ బ్లాక్‌ను ఇండియన్ టాప్ స్టంట్ డైరెక్టర్ పీటర్ హెయిన్ మాస్టర్ పర్యవేక్షిస్తున్నారు. ఈ ఫైట్ సీక్వెన్స్ సినిమాకు మేజర్ హైలైట్‌గా నిలుస్తుంది. ఈ చిత్రంలో విజయశాంతి ఐపీఎస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తుండగా, సోహైల్‌ఖాన్, సాయిమంజ్రేకర్, శ్రీకాంత్ కీలకపాత్రల్లో కనిపిస్తున్నారు. టాప్ టెక్నిషయన్స్ ఈ సినిమాకి పనిచేస్తున్నారు. నటీనటులు : నందమూరి కళ్యాణ్‌రామ్, విజయశాంతి, సోహెల్ ఖాన్, సాయి ముంజ్రేకర్, శ్రీకాంత్ తదితరులు.



సాంకేతిక సిబ్బంది : రచన, దర్శకత్వం : ప్రదీప్ చిలుకూరి, నిర్మాతలు : అశోక్‌వర్ధన్ ముప్పా, సునీల్‌బలుసు, సంగీతం : అజనీష్‌లోక్‌నాథ్, డీవోపీ : రామ్‌ప్రసాద్, బ్యానర్స్ : అశోక్ క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్, ఎడిటర్ : తమ్మిరాజు, సమర్పణ : ముప్పా వెంకయ్యచౌదరి, స్క్రీన్‌ప్లే : శ్రీకాంత్‌విస్సా, ఆర్ట్ డైరెక్టర్ : బ్రహ్మకడలి, యాక్షన్ : రామకృష్ణ, పీఆర్వో : వంశీ - శేఖర్, వంశీకాకా, మార్కెటింగ్ : ఫస్ట్ షో.

# రాఘవ లారెన్స్ 25వ సినిమా ప్రారంభం

ఉత్తమ విలువలు కలిగిన నిర్మాత, విద్యావేత్త, కె.ఎల్. యూనివర్శిటీ ఛైర్మన్ కోనేరు సత్యనారాయణ గురించి టాలీవుడ్‌లో తెలియనివారే ఉండరు. రాక్షసుడు. ఖిలాడీ లాంటి బ్లాక్‌బస్టర్ సినిమాల నిర్మాతగా ఆయన అందరికీ సుపరిచితులు. ఎ స్టూడియోస్ ఎల్‌ఎల్ పీ పతాకంపై పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు కోనేరు సత్యనారాయణ. నీలాద్రి ప్రొడక్షన్స్, హవీష్ ప్రొడక్షన్స్ కలిసి లేటెస్ట్ ప్రాజెక్టును అనౌన్స్ చేశారు. కోనేరు సత్యనారాయణ తమ సంస్థలో ఇంతకు ముందు రాక్షసుడు, ఖిలాడీ సినిమాలను తెరకెక్కించిన రమేష్‌వర్మతో మరోసారి ప్రాజెక్ట్ చేయనున్నారు. కోనేరు సత్యనారాయణ ఈసారి బిగ్‌యాక్షన్ అడ్వెంచరస్‌కి శ్రీకారం చుట్టనున్నారు. రమేష్‌వర్మతో కోనేరు సత్యనారాయణకు ఇది హ్యాట్రిక్ కొలాబరేషన్.



ఇటీవల వరుస సక్సెస్‌ల మీదున్న రాఘవలారెన్స్ ఈ తాజా సినిమాలో హీరోగా నటించనున్నారు. అత్యంత భారీ వ్యయంతో ప్రాజెక్టును తెరకెక్కించనున్నారు మేకర్స్. కొరియోగ్రాఫర్‌గా అత్యున్నత ప్రతిభ కనబరిచి హీరోగా మెప్పిస్తున్న రాఘవలారెన్స్ కెరీర్‌లో ఇది 25వ సినిమా కావడం గమనార్హం. నవంబర్‌లో షూటింగ్ ప్రారంభించి 2025 సమ్మర్‌లో విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కనుంది ఈ ప్రాజెక్ట్. అనౌన్స్‌మెంట్ పోస్టర్ మీద షాడో అవతార్‌లో రాఘవ లారెన్స్ ఇమేజ్ ఆసక్తి రేకెత్తిస్తోంది.. ఎగ్జయిట్‌మెంట్ వర్డ్స్ ప్రాజెక్టుకు ఇన్‌స్టంట్‌గా హైప్ పెంచుతున్నాయి. టాక్‌ఆఫ్‌ది ఇండస్ట్రీగా మారిన ఈక్రేజీ ప్రాజెక్టు గురించి మరిన్ని విషయాలు త్వరలోనే ప్రకటిస్తామంటున్నారు మేకర్స్.

# 'హరుడు'తో కమ్ బ్యాక్ ఇస్తున్న హీరో వెంకట్

శ్రీ సీతారాముల కళ్యాణం చూతము రారండి, అన్నయ్య ప్రేమ కోసం, శివరామరాజు లాంటి బ్లాక్ బస్టర్ సినిమాలతో అలరించిన హీరో వెంకట్ సినిమాల్లోకి కమ్‌బ్యాక్ ఇస్తున్నారు. మైత్రీ ఆర్ట్స్ అండ్‌మైత్రి బాక్స్‌ఆఫీస్ బ్యానర్‌లో వెంకట్ హీరో రూపొందుతున్న మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ 'హరుడు'. శ్రీహరి ముఖ్యపాత్ర పోషిస్తున్నారు. రాజ్ తాళ్లూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని డా. ప్రవీణ్ రెడ్డి, డా. దిక్కల లక్ష్మణరావు నిర్మిస్తున్నారు. ఈ సినిమా పనులు శరవేగంగా జరుగుతున్నాయి. నవంబర్‌లో ఈ సినిమాని రిలీజ్ చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఇది అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించే కథ వెంకట్‌గారి ఇది మంచి కం బ్యాక్ మూవీ అవుతుంది' అన్నారు. ఈ చిత్రంలో హెబ్బాపటేల్, సలోని, నాటషా, అలీ, సుమన్, రవివర్మ, సుభాశ్రీ కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ట్యాలెంట్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. మని జీన్న సంగీతం అందిస్తుండగా సన్నీడి, ఆనంద్ డీవోపీగా పనిచేస్తున్నారు. ఉప్పు మారుతీ ఎడిటర్.



# 'మత్తువదలరా2' ఆడియన్స్‌కి బిగ్ రిలీఫ్

## సక్సెస్ మీట్‌లో బ్లాక్ బస్టర్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని

బ్లాక్‌బస్టర్ మత్తువదలారాకు సీక్వెల్ 'మత్తు వదలరా2' హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. శ్రీ సింహ కోడూరి, సత్య లీడ్ రోల్స్‌లో రితేష్ రానా దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన హిలేరియస్ థ్రిల్లర్ 'మత్తువదలరా2'. ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటించారు. ప్రతిష్టాతక బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిరంజీవి (చెర్రి), హేమలత పెదమల్లు ఈ చిత్రానికి నిర్మించారు. సెప్టెంబర్ 13న విడుదల ఈ సినిమా అన్నివర్గాల ప్రేక్షకులని అలరించిన హిలేరియస్ బ్లాక్ బస్టర్‌ని అందుకుని సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సక్సెస్ మీట్ నిర్వహించారు. స్టార్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని, శివ నిర్వాణ, వివేక్ ఆత్రేయ, అనుదీప్, మహేష్‌బాబు హాజరైన ఈ వేడుక గ్రాండ్‌గా జరిగింది. సక్సెస్‌మీట్‌లో హీరో శ్రీ సింహ మాట్లాడుతూ, ప్రేక్షకులు సినిమా చూసి హార్ద్‌ఫుల్‌గా నవ్వుకోవడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. మత్తువదలరా వరల్డ్‌లో నాకు బాబులాంటి మంచి క్యారెక్టర్ ఇచ్చిన డైరెక్టర్ రితేష్‌కి థాంక్‌యూ. ఇంత అద్భుతమైన టీంలోని నన్ను ఇంక్లూడ్ చేసిన నిర్మాతలు నవీన్, రవి, చెర్రీలకు థాంక్‌యూ. సత్యతో వర్క్ చేయడం వెరీవెరీ హ్యాపీ. 'మత్తువదలరా2' ని ఇంత పెద్దహిట్ చేసిన ఆడియన్స్‌కి థాంక్‌యూ అన్నారు.

డైరెక్టర్ రితేష్ రానా మాట్లాడుతూ, మా నిర్మాత చెర్రి హ్యాపీగా వున్నారు. నా డైరెక్షన్ టీకి థాంక్‌యూ. ఈ సినిమాలో పనిచేసిన అందరికీ పేరు పేరున థాంక్‌యూ. ఈ సినిమా చేసిన సింహకి థాంక్‌యూ. అందరూ మూవీ చూసి ఎంజాయ్ చేయండని అన్నారు.

యాక్టర్ సత్య మాట్లాడుతూ, సినిమాకి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ముందుగా ఆడియన్స్‌కి థాంక్స్. ఈ సినిమాకి చెర్రీగారు అడిగిన దాని కంటే ఎక్కువే ఇచ్చారు. వెన్నెల కిషోర్ అన్న, అజయ్ అన్న అందరూ చాలా సపోర్ట్ చేశారు. అడియన్స్ అందరూ చాలా బాగా చేశానని అభినందిస్తున్నారు. అందరికీ థాంక్స్ అని అన్నారు. నిర్మాత చెర్రీ మాట్లాడుతూ, ఈ సినిమాని ఇంత సక్సెస్ చేసిన ఆడియన్స్ అందరికీ ధన్యవాదాలు. ఈ సినిమా బాగుందని మెసేజ్ పెట్టడంతో పాటు టికెట్లు దొరకట్లేదని మెసేజ్‌లు రావడం చాలా ఆనందాన్ని ఇచ్చింది అన్నారు.

డిస్ట్రిబ్యూటర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, జాతి రత్నాల తర్వాత అంతమంచి ఎంటర్టైన్మెంట్ ఉన్న సినిమా ఇదే అనుకుంటున్నాను. ఆడి యన్స్ హిలేరియస్‌గా ఎంజాయ్ చేస్తున్నారు. ఈ సినిమా అవకాశం ఇచ్చిన నవీన్‌కి, రవికి ధన్యవాదాలు. ఈ సినిమా వెరీవెరీ బ్లాక్‌బస్టర్. సత్య అద్భుతమైన కెమిస్ట్రీతో ఈ సినిమా చేశారు. ఈ సినిమాని పెద్ద సక్సెస్ చేసిన తెలుగు ఆడియన్స్‌కి ధన్యవాదాలు అన్నారు.



డైరెక్టర్ గోపీ మలినేని మాట్లాడుతూ. టీమ్ అందరికీ కంగ్రాట్యులేషన్ అండ్ బిగ్ థాంక్స్. గత10 రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో వరదలతో కూడిన డిప్రెషన్‌లో ఉన్నాం. ఆ డిప్రెషన్ నుంచి బయటకు తీసుకొచ్చే ఫిలిం ఇది. 100% మంచి రిలీఫ్. సత్య శ్రీ సింహకి థాంక్యూ వెరీమచ్ అన్నారు.

డైరెక్టర్ శివనిర్వాణ మాట్లాడుతూ, సినిమా చాలా గ్రిప్పింగ్‌గా వుంది. చాలా ఎంటర్టైనింగ్‌గాఫీల్ అయ్యాను సినిమాలో కామెడీతో పాటు, బ్యూటీఫుల్ విజువల్ కొరియోగ్రఫీ ఉంది. మంచి మ్యూజిక్ ఉంది. కాలభైరవని మూడో హీరో అనిచెప్తాను అద్భుతంగా చేశారు అన్నారు.

డైరెక్టర్ వివేక్ ఆత్రేయ మాట్లాడుతూ, రితేష్ వర్క్‌కి నేను పెద్ద ఫ్యాన్‌ని. విజువల్‌గ్రామర్ విజువల్ కామెడీ ఉన్న డైరెక్టర్ తను. సినిమాని బ్యూటీఫుల్‌గా తీశారు. సత్యలాంటి యాక్టర్‌తో పని చేయడం బ్లెసింగ్స్. బ్లాక్ బస్టర్ అందుకున్న టీమ్ అందరికీ కంగ్రాజులేషన్స్ అని అన్నారు.

డైరెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ, నేను ఆ సినిమా చూశాను. సూపర్‌గా వుంది. అంతమంచి సక్సెస్ అందుకున్న నిర్మాతకు, టీం అందరికి కంగ్రాట్స్. సత్యస్టార్ కమెడియన్ అయిపోయారు. ఇలానే అందరినీ నవ్వించాలి. అందరూ సినిమా చూసి ఎంజాయ్ చేయండని అన్నారు.

డైరెక్టర్ మహేష్ మాట్లాడుతూ, సినిమా సూపర్‌ఉంది. రితీష్ రైటింగ్ బ్రిలియెంట్‌గా వుంది. సత్యపెర్ఫామెన్స్‌చేసిన తర్వాత సీన్ రాయాలంటే భయమేస్తుంది. సింహ అద్భుతంగా చేశారు. సినిమాని చాలా ఎంజాయ్ చేశాను. మూడో పార్ట్‌కోసం ఈగర్‌గా వెయిట్‌చేస్తున్నామని అన్నారు.

# ముంబయిలో ఏకైక మహిళా శిల్పి..



నాన్న అందమైన విగ్రహాలను తీర్చిదిద్దుతారు. ఆమెకేమో వాటిపై ఆసక్తే లేదు. అలాంటి రేష్మాకాతు ఆయనకు వారసురాలిగా.. ముంబయిలో గణపతి విగ్రహాలను తయారుచేసే ఏకైక మహిళగా ఎలా మారారంటే..

ఎందుకు నాన్నా.. నా సన్మాన కార్యక్రమాలకు ఎప్పుడూ రావు అని రేష్మని అడిగేవారట తండ్రి విజయ్‌ఖాతు. దానికామె నాకు సినిమాలంటే ఆసక్తి. ఈ విగ్రహాల తయారీ నావల్ల కాదు అనేదట. ఆయనా నవ్వి ఊరుకునేవారు. వీళ్లది ముంబయి. అది 2017 వినాయక చవితికి సరిగ్గా నెలరోజుల సమయమే ఉంది. అకస్మాత్తుగా విజయ్ చనిపోయారు. ఇంకా విగ్రహాలను తీర్చిదిద్దాలి. ఆ పనంతా ఆయనే స్వయంగా చూసుకునే వారు. ఆర్డర్లు ఇచ్చినవారంతా గొడవ చేస్తారని అనుకుందట రేష్మ. కానీ వచ్చినవారిలో విగ్రహాలు సకాలంలో అందవేమోనన్న కంగారు ఉన్నప్పటికీ.. ఆయన చనిపోవడమే పెద్ద లోటుగా భావించడం రేష్మను కదిలించింది. అందుకే మూడోరోజునే తండ్రి వర్క్‌షాప్ బాధ్యతలు తీసుకుంది. రేయింబవళ్లు దగ్గరుండి చకాచకా ఆర్డర్లు పూర్తిచేయించి, అందించింది. మా తాత తరంలో 1947లో వర్క్‌షాప్ ప్రారంభమైంది. చవితి సమయంలోనే వినాయక విగ్రహాలకు డిమాండ్ అనుకుంటారు. కానీ మా ఇంట్లో ఏడాది పొడవునా ఆ సందడి ఉంటుంది. కాబట్టి నాకూ ఆ కళ అబ్బింది. కాకపోతే దానిలోకి వెళ్లడానికే సంకోచించా. కొంతమంది కొన్నేళ్లుగా మా వద్దే విగ్రహాలు తీసుకుంటున్నామని చెప్పినప్పుడు నాన్నకున్న గౌరవ మర్యాదలు అర్థమయ్యాయి. అతి పెద్ద విగ్రహాలు చేయడంలో ఆయనకి మంచి పేరుంది. అందుకే నాన్న వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలనుకున్నా. నాన్న చనిపోయినా మా వర్క్‌షాప్‌లో పనిచేసే కళాకారులు ఆయన మీద గౌరవంతో కొనసాగుతున్నారు. వాళ్లని నేను నడిపిస్తున్నా. ఇది చాలా పెద్ద బాధ్యత. నాన్న నేర్పిన పాఠాలే ముందుకు నడుపుతున్నాయి. అంటోంది 39 ఏళ్ల రేష్మ. తండ్రి చనిపోయినా సకాలంలో ఆర్డర్లు పూర్తిచేయడంతో పాతవాళ్లు కొనసాగడమే కాదు కొత్తవాళ్లూ అవకాశమిచ్చారు. తగ్గట్టే ఈమె తన ప్రత్యేకతను చాటుకుంటోంది. ముంబయి వ్యాప్తంగా విగ్రహాలను తయారుచేసే ఏకైక మహిళా శిల్పిగా నిలవడమే కాదు.. మంచి పేరు సంపాదించుకుంది రేష్మ.

# మానవత్వం చూపిన మహిళా అంబులెన్స్ డ్రైవర్



**వయనాడ్‌లో భారీ వర్షం. ప్రకృతి విలయతాండవం చేసింది. కొండచరియలు విరిగిపడ్డాయి. వందలాదిమంది ప్రాణాలు కోల్పోయారు. మరెందరో కొన ఊపిరితో శిథిలాల కింద చిక్కుకున్నారు. సైన్యం మోహరించి వారిని రక్షించడానికి అహోరాత్రులు శ్రమపడింది.** గాయపడినవారిని క్షణాల్లో ఆసుపత్రికి తరలిస్తేనే ప్రాణాలు నిలుస్తాయి. అటువంటి విపత్కర పరిస్థితుల్లో మానవత్వాన్ని ప్రదర్శించిన మహిళా అంబులెన్స్ డ్రైవర్ దీపా జోసెఫ్ మనోగతమిది.

బాల్యం నుంచి వాహనాలను నడపడమంటే ఇష్టం. మాది కేరళలోని కోజికోడ్. సరదాగా ప్రారంభించిన డ్రైవింగ్, ఆ తర్వాత కుటుంబ ఆర్థికపరిస్థితులు బాగోక 2016లో హెవీ వెహికల్ లైసెన్స్ కూడా తీసుకోవాల్సి వచ్చేలా చేసింది. ఆ తర్వాత విమెన్స్ కాలేజీ బస్సు డ్రైవర్‌గా చేరా. లాక్‌డౌన్‌తో ఉద్యోగం పోయింది. అదే సమయంలో కొవిడ్ బాధితులను ఆసుపత్రికి తీసుకెళ్లడానికి అంబులెన్స్ డ్రైవర్ల కొరత ఉన్నట్లు తెలిసింది. అప్పటివరకు కేరళలో అంబులెన్స్ వాహనానికి మహిళా డ్రైవర్లు లేరు. ప్రయత్నిస్తే 108 వాహన డ్రైవరుగా అవకాశం వచ్చింది. డ్రైవింగ్ సీటులో నన్ను చూసి చాలామంది ఎక్కడానికి సంశయించేవారు. ఓసారి కొవిడ్ బాధితుడి నా వాహనంలో ఆసుపత్రికి తరలించడానికి అతని బంధువులు సంశయించారు. అంతలో అక్కడున్న వాచ్‌మెన్ ఒకతను వాళ్లతో మహిళలకు మించి బాధ్యతను తీసుకోవడంలో మరెవరూ ఉండరన్నాడు. అప్పుడు కానీ వారికి నాపై భరోసా ఏర్పడలేదు.

**చీకట్లు ముసురుకున్నాయి...** నాకు పెళ్లైంది. ఓ పాప, బాబు, ఓవైపు డ్రైవర్‌గా, మరోవైపు కుటుంబంతో సంతోషంగా గడిచేది. ఆకస్మాత్తుగా పాప బ్లడ్ క్యాన్సర్‌కు గురైంది. ఉద్యోగం మానేసి పాప దగ్గరే రాత్రింబవళ్లు ఉన్నాను. తనను బతికించుకోవడానికి చేసిన ప్రయత్నాలేవీ ఫలించలేదు. తను మాకు శాశ్వతంగా దూరమైంది. తీవ్ర డిప్రెషన్‌కు గురై ఇంట్లోనే ఉండిపోయా.

**మరవలేను......** వయనాడ్‌లో కొండచరియలు కూలిన విపత్తులో బాధితులకు సమయానికి అంబులెన్స్ సౌకర్యం అందడం లేదని వార్తల ద్వారా తెలిసింది. శిథిలాల్లో చిక్కుకున్నవారిని వెంటనే ఆసుపత్రికి చేర్చడానికి వాహనాలెక్కువ లేవని, మృతదేహాలను తరలించడానికి ఫ్రీజర్ బాక్స్‌లతో ఉన్న అంబులెన్స్‌ల డిమాండ్ ఉందని తెలిసింది. వారికి సాయపడాలని వయనాడ్ వెళ్లా. మెప్పాడి, ముండక్కాయ్ వద్ద గతంలో కొండచరియలు విరిగిపడినప్పుడు పాడైన శవాలెన్నో తరలించా. అయితే దానికిమించి వయనాడ్‌లో దుర్భరమైన పరిస్థితులను చూశా. ఆ హృదయవిదారకమైన దృశ్యాలు ఇంకా వెంటాడుతూనే ఉన్నాయి. సహాయకార్యక్రమాల్లో శిథిలాల కింద నుంచి గాయపడినవారిని, మృత దేహాలను వెలికి తీసేవారు. అలా బయటపడిన వారిలో తమవాళ్లు ఉండకూడదని చాలామంది ప్రార్థించడం చూశా. పసిపిల్లల తల్లిదండ్రుల కోసం, ఒంటరి మహిళలు కుటుంబీకుల కోసం ఏడ్చేవారు. విడివిడి అవయవాలు, గుర్తుపట్టలేనంతగా తెగిపోయిన శరీరభాగాలతో. రోదనలతో ఆ ప్రాంతమంతా నిండిపోయింది. మార్చురీ కుళ్లిన దేహాల దుర్వాసన వచ్చేది. ఆ తర్వాత మరిన్ని అంబులెన్స్‌లు రావడంతో కొంత డిమాండ్ తగ్గిందంటున్న దీప కేరళలో తొలి మహిళా అంబులెన్స్ డ్రైవర్ కొవిడ్‌లో ఈమె అందించిన సేవలకుగానూ పద్మినీ వార్కే అవార్డు కూడా అందుకుంది.



# బ్లాక్ ఫుడ్స్‌లో పోషకాలు





**నలుపు, నీలం.. మొదలైన రంగుల్లో ఉండే కొన్ని పదార్థాలను బ్లాక్ ఫుడ్స్‌గా చెప్పుకోవడం తెలిసిందే..** ఆంథోసయనిన్స్ అనే పిగ్మెంట్లు వీటిలో అధికంగా ఉంటాయట. వీటిలో ఉండే పోషకాలు రోగనిరోధక శక్తిని పెంపొందించి వివిధ అనారోగ్యాల నుంచి రక్షణ కల్పిస్తాయి. నల్ల ద్రాక్ష, నల్ల నువ్వులు కూడా ఇదే కోవకు చెందు తాయి. ఈ క్రమంలో వీటి వల్ల కలిగే కొన్ని ప్రయోజనాల గుర్తించి తెలుసుకుందాం..

**నల్ల దాక్ష...** ఫ్లల్లగా తియ్యతియ్యగా ఎంతో రుచిగా ఉండే నల్ల ద్రాక్ష పండ్లలో ఎన్నో పోషకాలు నిండి ఉన్నాయంటున్నారు నిపుణులు. ఇవి కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. కొవ్వులు చాలా తక్కువగా ఉండం వల్ల బరువు తగ్గాలకునే వారు, గుండె జబ్బులున్న వారు వీటిని తీసుకోవచ్చు. వీటిని నేరుగానైనా తినచ్చు. సలాడ్స్, స్మూతీస్, జామ్స్.. రూపంలోనైనా ఆహారంలో చేర్చుకోవచ్చు.

**నల్ల నువ్వులు ...** నల్ల నువ్వులతో లడ్డూలు తయారుచేసుకోవడం, వీటిని సలాడ్స్‌లో గార్నిష్ కోసం వాడడం బ్రెడ్ స్మూతీస్- సూప్స్ తయారీలో భాగం చేయడం.. ఇలా నల్ల నువ్వులను ఎన్నో రకాలుగా వాడచ్చు. రోజూ 2.5 గ్రాముల చొప్పున వీటిని తీసుకోవడంవల్ల రక్తపోటు అదుపులో ఉంటుందని కొన్ని అధ్యనాల్లో వెల్లడైంది. ఇక ఇందులో ఉండే కొన్ని సమ్మేళనాలు క్యాన్సర్, గుండె జబ్బులు. వంటి సమస్యలు దరిచేరకుండా కాపాడతాయి.. నల్ల నువ్వుల్లో విటమిన్ 'బి', జింక్, మెగ్నీషియం, కాపర్, అన్‌శ్యాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి బాలింతల్లో పాల ఉత్పత్తిని పెంచుతాయి. ఎండ వల్ల చర్మ ఆరోగ్యం దెబ్బతినకుండా ఉండాలన్నా, జుట్టు ఒత్తుగా పెరగాలన్నా నల్ల నువ్వుల్ని ఆహారంలో చేర్చుకోవడంతో పాటు దీంతో తయారుచేసిన నూనెను కూడా ఉపయోగించడం మంచిదంటున్నారు నిపుణులు.

# పిల్లలతో స్నేహం ..



**కొంత మంది పిల్లలు ఇంట్లో చలాకీగా ఉండి, స్కూల్లో, బయట ఎవ్వరితోనూ కలవకుండా ముభావంగా** ఉంటారు. మీ చిన్నారుల్లో కూడా ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయా? అయితే వారికి బయటి ప్రపంచాన్ని తప్పక పరిచయం చేయాల్సిందే. లేదంటే సామాజిక నైపుణ్యాలు కొరవడతాయి. కాబట్టి.. వీటిని అలవాటు చేయండి.

తోటివారితో, తోబుట్టువులతో మాట కలిపేలా ప్రోత్సహించండి. అప్పుడే చిన్న బుర్రలకి బయటి ప్రపంచం పరిచయం అవుతుంది. ఇతరులతో ఎలా మెలగాలి, ఏం మాట్లాడాలన్నది వారికి తెలుస్తుంది. క్రీడల్లో వారిని భాగస్వాములను చేయాలి. అందుకోసం స్పోర్ట్స్ అకాడెమీలో వారిని చేర్పించండి. క్రీడలు మానసిక ఎదుగుదలకి దోహదపడతాయి.

కొత్త స్నేహితులు పరిచయం అవు తుంటారు. దాంతో కొత్తవారితో మాట్లాడాలంటే బిడియం పోతుంది. తల్లితో తప్ప ఎవ్వరితోనూ పెద్దగా మాట్లాడని చిన్నారులు ఒకేసారి బయట ప్రపంచంలో కలవడం కాస్త కష్టం. ఆ ఇబ్బందిని మీతో పంచుకున్నప్పుడు మీరు దానికి సానుకూలంగా స్పందించ చాలి. లేదంటే ఆత్మన్యూనతకు లోనయ్యే అవకాశం ఉంది. వారు చెప్పే కారణాలకి మీ అనుభవాలను జోడించి స్నేహాన్ని ప్రయతిననంచమని చెప్పాలి. . చిన్నపిల్లలకు ఇప్పుడు మనం ఏం చెబితే అదే వారి మనసులో బలంగా నాటుకుపోతుంది. అందువల్ల స్నేహాల్లో ఎటువంటి తారతమ్యం ఉండకూడదని వివరించండి. అప్పుడే భిన్న సంస్కృతులు, సంప్రదాయాల పట్ల వారికి అవగాహన ఏర్పడుతుంది.



# దోమల్ని స్టైల్‌గా తరిమికొడదామా?



ఎవరిని పలకరించండి.. డెంగ్యూ, మలేరియా జ్వరాలంటూ చెపేవారే! అవును మరి..కాస్త చినుకులు పడ్డాయో లేదో దోమలు చుట్టుముట్టేశాయి. ఇంట్లో ఉంటే మస్కిటో రెపల్లెంట్‌లు పెట్టో, దోమ తెరల మాటున దాక్కునో తప్పించుకోవచ్చు. మరి బయటకి వెళితే! ఇక పిల్లలతో వచ్చే తిప్పలు సరేసరి. దోమలున్నాయన్నా మాట వినరు. అందుకే వీటిని తెచ్చుకుంటేసరి. ఇవన్నీ దోమలను మన దగ్గరకు రానివ్వని 'యాంటీ మస్కిటో బ్రేస్‌లెట్లు. వీటిని చర్మానికీ ఆరోగ్యానికి హాని కలిగించని ఎసెన్షియల్ ఆయిల్‌తో నింపేస్తారు. కొన్నింటికి కొన్ని రోజులకోసారి లోపలి ఎసెన్షియల్ ఆయిల్‌ని రిప్లేస్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇదంతా శ్రమ అనుకుంటే అల్ట్రాసోనిక్ రకాలను ఎంచుకోవచ్చు వీటిని నుంచి వచ్చే శబ్దంతో దోమలు పరారవుతాయి. వాచ్‌కీ యాక్సెసరీలకి అడ్డు అనిపిస్తే బటన్ రూపంలో ఉన్నవాటిని తెచ్చుకోండి. ఏదైనా సరే.. స్టైలిష్ లుక్ ఇవ్వడం ఖాయం. పిల్లలకైతే కార్టూన్ క్యారెక్టర్లతో వచ్చేస్తున్నవి తెగ నచ్చేస్తాయి. ఇంకెందుకు ఆలస్యం.. ఆన్‌లైన్ వేదికల్లో వెతికేయండి. కొత్త లుక్‌తోపాటు భద్రత కూడా భలే కాంబినేషన్ కదూ!













# బఫే ల్యాడర్



కొన్నిసార్లు బంధు మిత్రులను పిలిచి విందు ఇస్తుంటాం. అలాంటప్పుడు..కూర, చారు, పచ్చడి, రసం..ఇలా ఒక్కో పాత్రనూ విడివిడిగా తెచ్చే బదులు..అన్నీ ఒక స్టాండ్‌లో ఉన్నాయను కోండి.. వీలుగా ఉంటుంది కదూ! ఈ ఆలోచనతో రూపొందిందే 'బ ఫే ల్యాడర్' ఇందులో అన్న, కూరలే కాదండోయ్. పండ్లు, స్వీట్లు, డ్రైఫ్రూట్స్. ఇలా వేటినైనా అమర్చవచ్చు. అదివ్వు, ఇదివ్వు అంటూ ఎవరూ, ఎవర్నీ అడగాల్సిన అవసరం లేకుండా. ఈ స్టాండ్‌లో ఉంచామంటే ఎంచక్కా అందరూ కలిసి ఆనందంగా ఆరగించవచ్చు.

# పంచమవేదం



పైకి అన్నదమ్ముల కథగానే కనిపించినా..మన అభ్యుదయానికి అవసరమైన సర్వధర్మాలకూ ఆధారం మహాభారతం. అందుకే భారతంలో లేనిది లోకంలో ఉండదని, లోకంలో ఉన్నదంతా ఆ ఇతిహాసంలో ఉందని పండితులు తేల్చి చెప్పారు. సుమారు 300 పాత్రలతో ఉత్కంఠభరితంగా సాగిన భారతానినన మించిన కథ ప్రపంచంలోనే లేదు. సకల ధర్మాలకూ ఆధారం వేదం. ఇందులో కర్మకాండ, ఉపాసనాకాండ, జ్ఞానకాండ భాగాలున్నాయి. వేదాలు ప్రబోధించిన అంశాలన్నీ భారతంలో కనిపిస్తాయి. కౌరవ, పాండవ గాథను ఆధారంగా చేసుకొని వేద ధర్మాన్ని, వేదాంత విజ్ఞానాన్ని అందించాడు వ్యాసమహర్షి. కొన్ని ప్రత్యక్షంగా, మరికొన్ని పరోక్షంగా ఉండటం ఇందులోని విశిష్టత. ఇలా ...ల్లోని ధర్మసారాన్ని సామాన్యులకు అందించటం వల్ల మహాభారతం పంచమవేదంగా ప్రసిద్ధమైంది. వైదికయజ్ఞ విశేషాలు, భగవద్గీత, విదురనీతి, యక్షప్రశ్నలు.. ఇలా అనేక విశేషాలనుగుదిగుచ్చిన గజమాల ఆ గ్రంథం. మహాభారతానినన అర్థం చేసుకోలేనివారు వేదాలను గ్రహించలేరని ఆదిపర్వంలో స్పష్టం చేశారు. ధర్మార్థకామమోక్షాలనే నాలుగు పురుషార్థాల్లోని అంశాలన్నీ అందులోనే ఉన్నాయి అన్నాడు వ్యాసుడు. ఇక ఆదికవి నన్నయ్య వేదవ్యాసుడి మహాభారతం ధర్మతత్త్వజ్ఞులకు ధర్మశాస్త్రం, ఆధ్యాత్మవేత్తలకు వేదాంతం, న్యాయ కోవిదులకు నీతిశాస్త్రం, కవులకు మహాకావనయం అని పిండితులంతా వేనోళ్ల మెచ్చుకుంటున్నారు అంటూ మహాభారతం గొప్పతనాన్ని ప్రశంసించాడు.

ఆధ్యాత్మికం

# ఇడ్లీ దోశ.. ఎంతో మేలు!



అమ్మో! బరువు పెరుగుతాం. ఆ ఇడ్లీ, దోశలు మేం తినం బాబోయ్..అనేఅమ్మాయిల సంఖ్యా ఇప్పుడు పెరిగింది. దాంతో రకరకరాల పాశ్చాత్య అల్పాహారాలకే వారు ఓటేస్తున్నారు. మీరూ అంతేనా? అయితే, ఆ అభిప్రాయాన్ని మార్చుకోవాల్సిన సమయం వచ్చింది. ఎందుకంటే, రుచిలో రాజీ పడకుండా, బరువు పెరగకుండా ఉండే ఆరోగ్యకరమైన అల్పాహారాలు మన దక్షిణాదికే సొంతమని చెబుతున్నారు పోషకాహార నిపుణులు. అదెలా అంటే..

- దక్షిణాది రుచుల్లో ఇడ్లీ, దోశ, ఉప్మా, పొంగల్, బిసిబిళె బాత్, ఊతప్పం, అప్పం.. వంటివి కొన్ని ఇక వాటికి సాంబార్, చట్నీ కలిస్తే రుచి అమోఘం. సాధారణంగా మన టిఫిన్లలో పులియబెట్టే ప్రక్రియ ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థకు ఎంతోన మేలు. వీటిల్లో ప్రధానంగా వాడే బియ్య, పప్పుల్లో శరీరానికి అవసరమైన కార్బోహైడ్రేట్లూ, ప్రోటీన్లూ పుష్కలంగా ఉంటాయి. కండరాల మరమ్మతు, పెరుగుదలలో వీటి పాత్ర కీలకం.
- ఇక, దాదాపు మన వంటలనింట్లోనూ పసుపు, జీలకర్ర, ఆవాల్లాంటివి ఉండాల్సిందే. పసుపులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణదాలు..రుతుక్రమ సమస్యలను రానీయవు. జీలకర్ర, ఆవాలు జీర్ణ ప్రక్రియను సులభ తరం చేస్తాయి.
- కిచిడీ, బిసిబెళె బాత్ లాంటి అల్పాహారాల్లో చిక్కుళ్లు సహా పలు కూర గాయలు వాడటంవల్ల పీచు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా లభిస్తాయి. ఇవి బరువు పెరగకుండా చూస్తాయి.
- ఇడ్లీ, ఉప్మా.. ఆవిరి పట్టడం, ఉడకబెట్టడం వంటి పద్ధతుల్లో తయారుచేయడం వల్ల ఆ పదార్థాలు పోషక సమగ్రతను కలిగి ఉంటాయి. దాంతో కొవ్వులు, కెలోరీలు తక్కువ పాళ్లలో ఉంటాయి.
- సాంబారు, చట్నీల్లో వాడే చింతపండు, కరివేపాకు, కొబ్బరిలోని యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లను అందించి, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.
- రాగి దోశ లాంటి తక్కువ గ్లైసమిక్ ఇండెక్స్ ఉన్న ఆహారం రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సాయపడుతుంది. ఆకలినీ నియంత్రిస్తుంది. కాబట్టి, మన అల్పాహారాలు రుచికి రుచీ, ఆరోగ్యానికి ఆరోగ్యాన్నీ ఇస్తాయన్నమాట.

# మటర్ బర్ఫీ



**కావలసినవి:** పచ్చి బఠాణీలు-పావుకిలో, పాలపొడి, జీడిపప్పు పొడి, ఎండుకొబ్బరి పొడి-కప్పు చొప్పున, పంచదార-2 కప్పులు, నెయ్యి-అరకప్పు, బాదడం పలుకులు-చెంచా


**తయరీ:** పచ్చి బఠాణీలను ఉడికించి..చల్లారాక నీళ్లు తీసేసి గ్రైండ్ చేయాలి. ఒక పాత్రలో నెయ్యి వేసి బఠాణీ గుజ్జును వేయించి పక్కన పెట్టుకోవాలి. అదే పాత్రలో పంచదార తీగ పాకం తయారుచేసి.. అందులో వేయించిన బఠాణీ పేస్టు వేసి, సన్న సెగ మీద ఉడికిస్తూ తర్వాత పాలపొడి వేయాలి. ఉండకట్టకుండా కలియ తిప్పుతుండాలి. దగ్గరపడిన తర్వాత ఎండుకొబ్బరి పొడి, జీడిపప్పు పొడి వేయాలి. పాత్రకు అంటుకోకుండా ఉన్నప్పుడు దించేయాలి. పళ్లెంలో నెయ్యి రాసి ఈ మిశ్రమాన్ని సమంగా సర్ది, పైన బాదం పలుకులు వేయాలి. చల్లారాక ముక్కలుగా చేసుకోవడమే.

# చెస్ ఒలింపియాడ్‌లో హారిక టీమ్ గెలుపు



**ఢిల్లీ:** చెస్ ఒలింపియాడ్‌లో భారత్ జోరుతో దూసుకుపోతోంది. ఈ చెస్ మ్యాచ్‌లో భారత్ అమ్మాయిల జట్టు వరుసగా నాలుగో విజయం సాధించింది. బుడాపెస్ట్‌లో జరిగిన నాలుగో రౌండ్‌లో ద్రోణవల్లి హారిక నేతృత్వంలోని చెస్ జట్టు 3.5-0.5తో ఫ్రాన్స్‌ను ఓడించింది. టాప్ బోర్డులో ఆడిన హారిక 52 ఎత్తుల్లో కార్నెట్‌పై గెలిచింది. తానియా సచ్‌దేవ్ 50 ఎత్తులోలన బెన్మెస్బాను ఓడించగా, మిలియెట్ సోఫీతో గేమ్‌ను భారత్ చెస్ క్రీడాకారిణి వైశాలి డ్రా చేసుకోవడంతో ఇండియా విజయం ఖరారైంది. అలాగే మరో క్రీడాకారిణి దివ్య దేశ్‌ముఖ్ 56 ఎత్తుల్లో మెజాజిపోర్‌ను ఓడించి జట్టుకు ఘన విజయం అందించింది. కాగా ఓపెన్ సెక్షన్‌లో తెలంగాణ గ్రాండ్ మాస్టర్ ఎరిగైసి అర్జున్ నాలుగో విక్టరీ ఖాతాలో వేసుకున్నాడు. సెర్బియాతో పోరులో నల్లపావులతో ఆడిన అర్జున్ 4 ఎత్తుల్లోనే అలెగ్జాండర్ ఇండ్జిక్‌ను ఓడించాడు. సరనా అలెక్సీతో గేమ్‌ను ప్రజ్ఞానంద డ్రా చేసుకున్నాడు.

# డైమండ్ లీగ్‌లో నీరజ్‌కు గోల్డ్ మిస్




**ఢిల్లీ:** డైమండ్ లీగ్ ఫైనల్స్‌లో భారత్ స్టార్ జూవెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రాకు తృటిలో గోల్డ్ మెడల్ మిస్ అయింది. దీంతో ఈ లీగ్‌లో రెండో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఈ ప్రతిష్టాత్మక లీగ్ పోటీల్లో అత్యుత్తమంగా 87.86 మీటర్ల దూరం ఈటెను విసిరిన నీరజ్, కేవలం ఒక్క సెంటీ మీటర్ తేడాతో అగ్రస్థానాన్ని కోల్పోయాడు. దీంతో గ్రెనడాకు చెందిన పీటర్స్ అండర్సన్ 87.87 మీటర్లతో తొలి స్తానాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ గేమ్‌లో తన మూడో ప్రయత్నంలో అత్యుత్తమ ప్రదర్శన చేసిన నీరజ్ తన ఆఖరి ప్రయత్నంలో మరింత తగ్గి 86.46 మీటర్లు దూరం జావెలిన్‌ను విసిరి రెండో స్థానానికి పరిమితమయ్యాడు. ఇక జర్మనీకి చెందిన జులియన్ వెబర్ 85.97 మీటర్లతో మూడో స్థానంలో నిలిచాడు. కాగా గత ఏడాది జరిగిన డైమండ్ లీగ్ ఫైనల్స్‌లోనూ నీరజ్‌కు రెండో స్థానమే దక్కింది. అంతేకాకుండా ఇటీవల జరిగిన పారిస్ ఒలింపిక్స్‌లోనూ అతనికి రెండో స్థానమే దక్కి రజత పతకంతో సరిపెట్టుకున్నాడు. అయితే జురిచ్ డైమండ్ లీగ్‌లో నీరజ్ పాల్గొన లేదు. అయినప్పటికీ అతడు 14 పాయింట్లతో నాలుగో స్థానం సాధించి బ్రస్సెల్స్ లీగ్ ఫైనల్‌కు అర్హత సాధించాడు. ఈ జాబితాలో గ్రెనెడా అథ్లెట్ అండర్సన్ పీటర్స్ 29 పాయింట్లు, జర్మనీ క్రీడాకారుడు జులియన్ వెటర్ 21 పాయింట్లు, చెక్ రిపబ్లిక్ జావెలిన్ త్రో స్టార్ జాకుబ్ 16 పాయింట్లతో తొలి మూడు స్థానాల్లో నిలిచారు.

# కరేబియన్ లీగ్‌లో బార్బడోస్ అద్భుత విజయం

## అమెజాన్‌పై 32 పరుగుల తేడాతో విక్టరీ

**ఢిల్లీ:** కరేబియన్ ప్రీమియర్ లీగ్-2024లో బార్బడోస్ రాయల్స్ మరో అద్భుత విజయం సాధించింది. కెన్సింగ్టన్ ఓవరాల్ వేదికగా గయానా అమెజాన్ వారియర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 32 పరుగులు తేడాతో బార్బడోస్ రాయల్స్ గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో 206 పరుగుల భారీ లక్ష్యంతోనబరిలోకి దిగిన గయానా నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 173 పరుగలకే పరిమితమైంది. గయానా బ్యాటర్లలో షాయ్ హోప్ 40 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అతడితో పాటు, మొయిన్ అలీ 33 పరుగులు, కీమో పాల్ 30 పరుగులతో తమ వంతు ప్రయత్నం చేసినప్పటికీ జట్టును మాత్రం గెలిపించలేకపోయారు. బార్బడోస్ బౌలర్లలో కేశవ్ మహ ఖరాజ్ 3 వికెట్లు పడగొట్టగా, హోల్డర్ 2 వికెట్లు



సాధించాడు. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన బార్బడోస్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు నష్టానికి 205 పరుగుల భారీ స్కోర్ సాధించింది. బార్బడోస్ ఓపెనర్ క్వింటన్ డికాక్ విధ్వంసకర సెంచరీతో చెలరేగాడు. ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఈ మ్యాచ్‌లో 68 బంతులు ఎదుర్కొన్న డికాక్ 8 ఫోర్లు, 9 సిక్సలతో 115 పరుగులు చేశాడు. డికాక్‌కు ఇదే తొలి సీపీఎల్ సెంచరీ కావడం గమనార్హం. అతడితో పాటు, హోల్డర్ 10 బంతుల్లోన 28 పరుగులు, 3 సిక్స్‌లు, ఒక ఫోర్‌తో మెరుపులు మెరిపించాడు. ఇక ఈ విజయంతో బార్బడోస్ రాయల్స్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. ఇప్పటి వరకూ 5 మ్యాచ్‌లు ఆడిన బార్డడోస్ 4 విజయాలు సాధించి టాప్‌లో కొనసాగుతోంది. బార్బడోస్ తర్వాత గయానా, ట్రినాబాగో నైట్ రైడర్స్, సెయింట్ లూసియా వరుసగా ఉన్నాయి.

# టెస్ట్ మ్యాచ్‌ల్లో.. అత్యధిక విజయాలతో ఆస్ట్రేలియా

## టీమిండియా ఓటమి, గెలుపు సమం

## బంగ్లా టెస్టులో గెలిస్తే 92 యేళ్ల రికార్డ్ నమోదు



**ఢిల్లీ:** టెస్టు క్రికెట్ చరిత్రలో ప్రస్తుతం నాలుగు జట్లు మాత్రమే ఓటముల కన్నా ఎక్కువ విజయాను అందుకున్నాయి. ఈ టెస్టు మ్యాచ్‌లో అత్యధిక విజయాలను అందుకుని రికార్డు సాధించిన జట్లలో ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, పాకిస్తాన్ వరుస స్థానాల్లో ఉన్నాయి. అయితే టీమిండియా మాత్రం తాను ఆడిన టెస్ట్ మ్యాచ్‌ల్లో ఓటములు, గెలుపులు సమానంగా ఉన్నాయి.

టెస్టు మ్యాచ్‌ల హిస్టరీలోనే అత్యధిక విజయాలతో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఆస్ట్రేలియా ఇప్పటి వరకూ 866 టెస్టులు ఆడగా, 414 విజయాలతో ఫస్ట్ ప్లేస్‌లో ఉంది. ఓటమి చెందిన మ్యాచ్‌ల సంఖ్యను చూస్తే 232 గా ఉంది. అలాగే ఇంగ్లండ్ జట్టు ఇంత వరకూ 1,077 టెస్టు మ్యాచ్‌లు ఆడగా, వాటిలో 397 విజయాలు, 325 ఓటములను తన ఖాతాలో వేసుకుని రెండో స్థానంలో కొనసాగుతోంది. దక్షణాఫ్రికా 466 టెస్టులు ఆడగా, అందులో 179 విజయాలు, 161 ఓటములతో మూడో స్థానంలోను, పాకిస్థాన్ మొత్తం 458 టెస్టు మ్యాచ్‌లు ఆడగా, వాటిల్లో 148 విజయాలు, 144 పరాజయాలతో నాలుగో స్థానంలో నిలిచింది. టీమిండియాకు సంబంధించి ఇప్పటి వరకూ మొత్తం 579 టెస్టు క్రికెట్ మ్యాచ్‌లు ఆడింది. ఇందులో 178 మ్యాచ్‌ల్లో గెలిచిన భారత్ జట్టు, సరిగ్గా 178 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఇంకా మిగిలిన 223 మ్యాచ్‌ల్లో 222 మ్యాచ్‌లు డ్రాగా ముగియగా, మరో మ్యాచ్ టైగా ముగిసింది. ఇలా టెస్టు మ్యాచ్‌లో ఎన్నో దశాబ్దాలుగా టీమిండియాకు అత్యధిక విజయాల రికార్డు అందని ద్రాక్షగానే ఉండిపోయింది. అయితే ఇప్పుడు భారత్ మరో టెస్టు సమరానికి సిద్ధమవుతోంది. చివరిగా ఈ ఏడాది మార్చిలో టెస్టు మ్యాచ ఆడింది. మళ్లీ ఆ తర్వాత ప్లేయర్‌స రెండు నెలల పాటు ఇండియన్ ప్రీమియర్ లీగ్‌తో బిజీ అయిపోయారు. అనంతరం టీ20 వరల్డ్ కప్ ఆడారు. ఆపై శ్రీలంకలో టీ20, వన్డే సిరీస్‌ల్లో ఆడారు. అయితే ఇప్పుడు ఎట్టకేలకు ఆరు నెలల తర్వాత మళ్లీ ఎర్ర బంతితో టెస్టు మ్యాచ్ ఆడేందుకు సన్నద్ధమవుతున్నారు. ఇందులో బాగంగా ఈ నెల 19వ తేదీ నుండి బాంగ్లాదేశ్‌తో రెండు టెస్టుల సిరీస్ ఆడనున్నారు. ఆ తర్వాత కూడా స్వదేశంలోనే న్యూజిలాండ్‌తో మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడతారు. ఈ నేపథ్యంలో చెన్నై వేదికగా ఈ నెల 19 నుండి బంగ్లాదేశ్‌తో జరిగే తొలి టెస్టులో గెలిస్తే టెస్టు క్రికెట్‌లో ఓటములు కన్నా విజయాలను ఎక్కువగా అందుకున్న జట్టుగా టీమిండియా రికార్డు సాధిస్తుంది. ఇప్పటి వరకూ ఈ రికార్డును భారత్ టచ్ చేయ లేదు. ఒక వేళ ఈ రికార్డును టచ్ చేస్తే 1932 తర్వాత ఇదే తొలిసారి అవుతుంది. అంటే 92 ఏళ్లలో ఇది ఓటమి కంటే అత్యంత ఎక్కువ విజయాలు సాధించిన టీమిండియా రికార్డు కెక్కుతుంది.



# టెన్నిస్ టైటిల్ సాధించిన సాయికార్తీక్

**ఢిల్లీ:** ఏకంగా ఐదు టోర్నమెంట్‌లలో ఫైనల్ చేరి రన్నరప్ ట్రోఫీలతోనే సరిపెట్టుకున్న తెలంగాణ యువ టెన్నిస్ ప్లేయర్ గంటా సాయికార్తీక్‌రెడ్డి ఎట్టకేలకే ఆరో ప్రయత్నంలో విజయవంతమయ్యాడు. ఈ ఏడాది తన ఖాతాలో తొలి అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య డబుల్స్ టైటిల్‌ను జమ చేసుకున్నాడు. ఇండోనేషియా ఆధీనంలోని బాలి ద్వీపంలో జరిగిన అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య-ఎం25 టోర్నీలో భారత్‌కు చెందిన సాయి కార్తిక్‌రెడ్డి-రష్యాకు చెందిన బోగ్డాన్ బొబ్రోవ్ జోడీ డబుల్స్ విభాగంలో విజేతగా నిలిచింది. ఫైనల్లో కార్తీక్-బొగ్డాన్ ద్వయం 6-2, 6-4 తో ఫ్రాన్స్‌కు చెందిన మాత్యూ స్కాగ్లియా -అమెరికాకు చెందని జాకుబ్ వోచిక్ జంటపై గెలిచింది. దీంతో కార్తీక్-బొగ్డాన్ జోడీకి 1,550 డాలర్లు ( 1.30 లక్ష రూపాయలు) ప్రైజ్ మనీ లభించింది. ఓవరాల్‌గా సాయి కార్తీక్ కెరీర్‌లో ఇది ఈ ఏడో డబుల్స్ టైటిల్ కాగా, ఈ ఏడాది తొలి డబుల్స్ టైటిల్ కావడం విశేషం. 24 ఏళ్ల కార్తీక్ 2023లో నాలుగు డబుల్స్ టైటిల్స్‌ను, 2022లో రెండు డబుల్స్ టైటిల్స్‌ను సాధించాడు. ఈ ఏడాది కార్తీక్ మొత్తం 22 అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య టోర్నీల్లో పాల్గొన్నాడు. ఐదు టోర్నీల్లో డబుల్స్ విభాగంలో రన్నరప్‌గా నిలిచి, ఒక టోర్నమెంట్‌లో టైటిల్‌ను గెలిచాడు.

# కో-లొకేషన్ కేసులో సెబి నుంచి ఎన్‌ఎస్‌ఇకి ఊరట




**ముంబై, సెప్టెంబరు 15:** చాలా కాలం తర్వాత దేశీయ స్టాక్ ఎక్స్ఛేంజీ ఎన్‌ఎస్‌ఇకి మంచి రోజులు తిరిగి వచ్చాయని చెప్పుకోవచ్చు. ఇప్పటికే కోలొకేషన్ స్కామ్ కేసులో విచారణ ఎదుర్కొంటున్న విషయం విదితమే. వివరాల్లోకి వెళితే స్టాక్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కి పెద్ద ఉపశమనం అందించింది. చాలా కాలంగా దర్యాప్తులో ఉన్న కో-లొకేషన్ ఫెసిలిటీ కేసులో ఎన్‌ఎస్‌ఇతో పాటు దాని మాజీ ఉద్యోగుల్లో ఏడుగురిపై రెగ్యులేటరీ ఉల్లంఘనల ఆరోపణలను తగిన సాక్ష్యాధారాలు లేనందున సెబి తాజాగా కొట్టి వేసింది. రెగ్యులేటరీ తీసుకున్న తాచా చర్యలతో మాజీ ఎన్‌ఎస్ఇ ఎండిలు చిత్రా రామకృష్ణ, రవి నారాయణ్ ఉపశమనం పొందినవారిలో ఉన్నా రు. దీంతో పాటు ఆనంద్ సుబ్రమణియన్, రవీంద్ర ఆప్టే, ఉమేష్ జైన్, మహేశ్ సోపార్కర్, దేవిప్రసాద్ సింగ్‌పై ఉన్న అభియోగాలు నిరూ పితం కాకపోవడం వల్ల సెబి వారిని నిర్దోషులు గా తేల్చింది. సెబి తాజాగా తన 83 పేజీల ఆర్డర్‌లో కేసులో తగినంత మెటీరియల్, సాక్ష్యాలు లేకపోవడం వల్ల కుట్ర లేదా సెక్సస్ నిరూపించబడలేదని పేర్కొంది. 2021-2015 మధ్యకాలంలో ఎన్‌ఎస్ఇ ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్ లో ప్రిఫరెన్షియల్ యాక్సెస్ నుంచి కొంతమంది బ్రోకర్లు ప్రయోజనం పొందారనే విషయం వెలు గులోకి రావడంతో సెబి దర్యాప్తు మొదలుపెట్టిం ది. ఈ వివాదం ప్రయోజనం పొందారనే విష యం వెలుగులోకి రావడంతో సెబిదర్యాప్తు వెలు గులోకి వచ్చింది. ట్రేడింగ్ సిస్టమ్‌లోని లొసుగులను గుర్తించడం ద్వారా ఈ వ్యక్తులు కొను గోలు లేదా అమ్మకం ఆర్డర్‌లు మిగిలిన మార్కెట్‌కంటే ముందుగానే గ్రహించే వారు. 2009 ఆగస్టులో స్టాక్‌బ్రోకర్లు కొంత రుసుము చెల్లించడం ద్వారా నేరుగా ఎన్‌ఎస్ఇ సర్వర్ పక్కనే తమ సర్వర్లను ఏర్పాటు చేసుకునేందుకు కోలొకేషన్ వెసులు బాటును తీసుకొచ్చిన తర్వాత ఇది జరిగింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ తన ఐపిఓను మార్కెట్లో ఫ్లోట్ చేయాలని ప్రయత్నిస్తున్న వేళ తాజాఉపశమనం లభించిందని తెలు స్తోంది. సమాచారం ప్రకారం గత నెల ఎన్‌ఎస్ఇ తన దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఐపిఓ ప్రక్రియను పునః ప్రారంభించింది.

దీని కోసం భారత మార్కెట్ రెగ్యులేటర్ అంటే సెబీకి నో అబ్జెక్షన్ కోసం ఎక్స్ఛేంజ్ మళ్లీ దరఖాస్తు చేసింది. భారతదేశపు అతిపెద్ద స్టాక్ ఎక్స్ఛేంజ్ ఎన్‌ఎస్ఇ జూన్‌త్రైమాసికంలో లాభం 39శాతం పెరిగింది.

# పెరిగిన బొగ్గు ఉత్పత్తి..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15:** ప్రస్తుత ఆర్థిక సంవత్స రంలో దేశంలో బొగ్గు ఉత్పత్తి గణనీ యంగా పెరిగినట్లు బొగ్గు మంత్రిత్వ శాఖ విడుదల చేసిన డేటాలో వెల్లడైంది. గణాంకాల ప్రకారం 2024-25 ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ 12, 2024 నాటికి దేశం మొత్తం బొగ్గు ఉత్పత్తి తాత్కాలికంగా 411.62 మిలియన్ టన్నులకు చేరుకుంది. అంతకుముందు సంవత్సరం ఇదే కాలంలో ఉత్పత్తి 388.86 మిలిటన్ టన్నులు కాగా ఇప్పుడు 5.85 శాతం వృద్ధిని సాధించడం విశేషం. ప్రతికూలవాతావరణ పరిస్థితుల వల్ల మైనింగ్ కార్యకలాపాలకు తీవ్ర ఇబ్బందులు వచ్చినప్ప టికీ, వాటన్నింటిని అధిగమించి ఉత్పత్తి పెరిగిందని సంబంధిత వర్గాల అధికా రులు తెలిపారు. ముఖ్యంగా ఈ రంగం లో కోల్ ఇండియా లిమిటెడ్ ఈ వృద్ధికి కీలకంగాఉంది. దీనిఉత్పత్తి గతసంవత్సరం 302.53 మిలియన్ టన్నుల నుంచి 2.80 శాతం పెరిగి ప్రస్తుతం 311 మిలియన్ టన్ను లకు చేరుకుంది. మొత్తంగా బొగ్గు ఉత్పత్తి పెరగ డంతోపాటు, దానిపంపిణీ కూడా మెరుగ్గా ఉందని మంత్రిత్వ శాఖ పేర్కొంది. బొగ్గు నిల్వలు కూడా గణనీయంగాపెరిగాయి. సెప్టెంబర్ 12 నాటికి బొగ్గు కంపెనీలు నిల్వచేసిన బొగ్గు 76.49 మిలియన్ టన్ను లకు పెరిగింది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 49.07శాతం వృద్ధిని సూచిస్తుం ది. అదేవిధంగా దేశీయ బొగ్గు ఆధారిత థర్మల్ పవర్ ప్లాంట్లు 36.58 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలను నివేదించాయి.

## వాణిజ్యం

# ఆకాశానికి చేరనున్న వెండి ధర..



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15:** ప్రపంచ వ్యాప్తంగా గోల్డ్, సిల్వర్ విలువైన లోహాలుగా పరిగణిస్తారు. పైగా ద్రవ్యోల్బణం వంటి పరిస్థితుల్లో సంపద విలువను కాపాడు కునేందుకు లేదా హెడ్జ్ చేసేందుకు బంగారాన్ని దశాబ్దాలుగా ప్రపంచం వినియోగిస్తోంది. రానున్న కాలంలో గోల్డ్ ధరల కంటే వెండి మరింత దూకు డును ప్రదర్శించనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం గ్రాముకు వెండి ధర దాదాపు రూ.95 వద్ద కొనసాగు తోంది. అతి త్వరలోనే వెండి ధర కేజీకి రూ.లక్ష మార్కును చేరుకునేందుకు దూకుడుగా కొనసాగుతోంది. గడ చిన నెల కిందట వెండి అమాం తం భారతదేశంలో లక్షమార్కును దాటి కొనుగోలుదారుల ఆశలపై నీళ్లు జల్లిన విషయం విదితమే. అయితే ప్రస్తుతం కొనసాగుతున్న గోల్డ్, వెండి ర్యాలీ మళ్లీ అలాంటి పరిస్థితులను తిరిగి తీసుకురానుందని నిపుణులు చెబుతున్నారు. ఇదే క్రమంలో 22 క్యారెట్ల గ్రాము బంగారం ధర రూ.6865గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ గ్రాము ధర రూ.7489గా కొనసాగుతున్నాయి. వాస్తవానికి అనూహ్యంగా వెండి ధరలు గడచిన కొన్ని నెలలు గా భారీగా పెరుగుతున్నాయి. దీనికి దారితీస్తున్న కారణాలు గమనిస్తే, ఆధునిక ఎలక్ట్రానిక్స్, సోలార్ ప్యానెల్స్ తయారీ, నీటి శుద్ధి వ్యవస్థలలో వెండి ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. దీనికి తోడు అంతర్జా తీయంగానూ వెండికి డిమాండ్ పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. వెండికి ప్రపంచ పారిశ్రామిక డిమాండ్ 2033 నాటికి 46శాతం పెరుగుతుందని సిల్వర్ ఇన్‌స్టిట్యూట్ పేర్కొంది. అలాగే స్టాక్‌లో ఉన్న వెండి మొత్తం తక్కువగా ఉందని చెప్పారు. భూమిపై బంగారం కంటే వెండి నిక్షేపాలు అధికంగా ఉన్నందున పారిశ్రామిక డిమాండ్ పెరుగుతోంది. రాబోయే సంవత్సరాల్లో వెండి ధర గణనీయంగా పెరుగుతుందని అంటున్నారు.


Government of India IFSCA

ఒకే సింగిల్ క్లిక్‌తో వినూత్న చోదక ఆవిష్కరణ:
GIFT IFSCకి IFSCA యొక్క IT గేట్‌వే

అంతర్జాతీయ ఆర్థిక సేవల కేంద్రాల అథారిటీ (IFSCA)
దాని సంబంధిత ఏకగవాక్ష IT విధాన ఆవిష్కరణను
సగర్వంగా ప్రకటిస్తోంది.
GIFT IFSC సులభతర వ్యాపార ఉజ్వల దిశలో ముందడుగు వేస్తోంది.



ఈ చారిత్రాత్మక శుభ సందర్భ వేడుక
శ్రీ నరేంద్రమోడీ
గౌ॥ భారత ప్రధాని సమక్షంలో
16 సెప్టెంబరు 2024న మధ్యాహ్నం 3.30 గంటలకు GMDC గ్రౌండ్, అహ్మదాబాద్, గుజరాత్‌లో ఆవిష్కరింపబడుతుంది.
ఘనమైన వీరి సమక్షంలో
భూపేంద్ర పటేల్
గుజరాత్ రాష్ట్ర ముఖ్యమంత్రి

ఏగవాక్ష IT విధాన ప్రధాన ప్రయోజనాలు:
- సులభతర వ్యాపార నిర్వహణ: ఒకే వేదికపై అనుమతులు, రిజిస్ట్రేషన్‌లు మరియు ఇచ్ఛా సంకల్పానికి సరళీకృత విధానాలు.
- సామర్థ్యం పెంపుదల: డిజిటైజేషన్ ద్వారా పారదర్శక కార్యకలాపాల అమలు మరియు త్వరిత సమయ పద్ధతులు.
- ప్రపంచ స్థాయి పోటీ ప్రవృత్తి: భారత్‌ను ప్రపంచ స్థాయిలో అగ్రగణ్య ఆర్థిక ప్రగతి కేంద్రంగా మరింత పటిష్ఠ పరిచే విధంగా ఏకీకృత సమగ్రతా విధానం.
- పెట్టుబడులకు సమృద్ధి ప్రోత్సాహం: ఆర్థిక సంస్థలు, స్టార్టప్‌లు మరియు అంతర్జాతీయ కంపెనీలకు పర్యావరణాభివృద్ధి.

దర్శించండి : www.ifsca.go.vin
ప్రత్యక్ష ఈవెంట్‌ను ఇక్కడ చూడండి: DD NEWS
CBC 15228/15/0007/2425


Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.